అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సోమవారం 09-01-2023
సమగ్ర తెలుగు దినపత్రిక

కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించండి
- సీఐటీయూ ర్యాలీలో మాణిక్ సర్కార్ పిలుపు


వివరాలు 5లో

సంపుటి : 9 | సంచిక : 9 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50


మరిన్ని వివరాలు 10లో


మాట్లాడుతున్న సుభాషిణి అలీ..

బీజేపీ అరాచకాలను తిప్పికొడదాం

మోడీ విధానాలకు వ్యతిరేకంగా మహిళలంతా ఉద్యమిద్దాం
- ట్రాన్స్ జెండర్లకు ఐద్వా సభ్యత్వం...

తిరువనంతపురం: మోడీ సర్కారు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి మహిళలంతా కలికట్టుగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణి అలీ పిలుపునిచ్చారు. కేరళలోని తిరువనంతపురంలో జరుగుతున్న 13వ ఐద్వా మహాసభలో మాట్లాడారు. ఐద్వాలో ట్రాన్స్ జెండర్లకు సభ్యత్వం కల్పించేలా నిబంధనలను సవరించారు. ఈ మేరకు ఐద్వా రాజ్యాంగానికి ఆ సంఘ జాతీయ నాయకులు సుభాషిణి అలీ ప్రవేశపెట్టిన సవరణ తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది. 15 సంవత్సరాలు అంతకు మించి వయసు ఉన్న మహిళ, లేదా ట్రాన్స్ జెండర్లు ఐద్వా లక్ష్యాలను ఆమోదించి, నిర్దేశించిన రుసుం చెల్లిస్తే వారికి సభ్యత్వం ఇయ్యవచ్చని సవరణలో పేర్కొన్నారు.

అంకితభావంతో సేవలందిస్తున్న వాలింటీర్స్

ఐద్వా 13 అఖిల భారత మహాసభల్లో కేరళ ఎస్.ఎఫ్.ఐ మహిళా వాలింటీర్స్ అంకిత భావంతో సేవలందిస్తున్నారు. అందరూ ఐద్వా లోగోతో ముద్రించిన తెల్లటి టీ షర్టులు ధరించి ప్రతినిధులను అపురూపంగా చూసుకుంటున్నారు. 850 మంది ప్రతినిధులకు చిన్న ఇబ్బంది కలగకుండా క్రమశిక్షణతో సహకరిస్తున్నారు. మహాసభ విజయవంతంగా కొనసాగడంలో వీరి పాత్ర కూడా చాలా వుంది. ఎస్.ఎఫ్.ఐ గర్ల్స్ కన్వీనింగ్ కమిటీ నుంచి 25 మంది, డీ.వై.ఎఫ్.ఐ నుంచి 20 పని చేస్తున్నారు.

స్ఫూర్తిదాయకంగా .....

మహాసభలో ప్రతినిధిగా పని ...5లో

ఇంటి గోస



పీఎం ఆవాస్ యోజన సగం కూడా పూర్తికాలే..

నిర్మాణం మొదలుకాని ఇండ్లు గ్రామాల్లో 84 లక్షలు..పట్టణాల్లో 59 లక్షలు..
- 2022కల్లా అందరికీ పక్కా ఇండ్లు కట్టిస్తామన్న మోడీ సర్కార్
- ప్రతి రాష్ట్రంలోనూ పెద్దఎత్తున ప్రచారం..రాజకీయ లబ్ధి

"బీజేపీ ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీ దేశ ప్రజల్లో ఎన్నో ఆశలు కల్పించారు. అధికారం కైవసం చేసుకున్నాక చేసిన వాగ్దానాలు మరిచిపోయారు. 2022 కల్లా (8ఏండ్లలో) దేశంలో ఇండ్లులేని పేదలందరికీ పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తామని 2014 సార్వత్రిక ఎన్నికల్లో మోడీ , ఆయన నేతృత్వంలోని బీజేపీ దేశ ప్రజలకు వాగ్దానం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో 2.94 కోట్ల పక్కా గృహాలు కట్టబోతున్నామని ఘనమైన ప్రచారానికి ప్రధాని మోడీ తెరలేపారు. తమ ప్రభుత్వం అందరికీ పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వబోతోందని వెళ్లిన ప్రతి రాష్ట్రంలో చెప్పుకొచ్చారు. ఇండ్ల నిర్మాణ పథకాన్ని రాజకీయ ప్రయోజనానికి వాడుకోవటంలో ఉన్న ఆసక్తి, లక్ష్యాన్ని పూర్తిచేయటంలో లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి."

న్యూఢిల్లీ : తమది డబుల్ ఇంజన్ ప్రభుత్వమని చెప్పుకుంటున్న బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ ఆవాస్ యోజన నత్తనడకను తలపిస్తోంది. ఉదాహరణకు ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ, వారి సంకీర్ణ కూటములే అధికారంలో ఉన్నాయి. ఇక్కడ కేంద్రం తన వాటాగా 90శాతం నిధులు ఇవ్వాలి. అయినా ఆవాస్ యోజన పథకం ద్వారా ఇండ్లు లేని పేదలకు న్యాయం జరగటం లేదు. తెలంగాణలో ఈ పథకం అమల్లో లేదు. తమ రాష్ట్రంలో 18.2శాతం ఇండ్ల నిర్మాణం పూర్తయ్యిందని ఆంధ్రప్రదేశ్ తెలిపింది. గోవాలో 8శాతం, ఛత్తీస్‌గఢ్, హర్యానా, ఒడిషా, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబ్, ఉత్తరాఖండ్‌లలో ఇండ్ల నిర్మాణ పథకం జాతీయ సగటు 72శాతం కన్నా తక్కువగా ఉంది.



పేరు మార్పులో ఉన్న శ్రద్ధ..

ఇండ్ల నిర్మాణ పథకం తమ ఘనతగా మోడీ సర్కార్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంది. పథకానికి అప్పటివరకూ ఉన్న 'ఇందిరా ఆవాస్ యోజన' పేరును మార్చేశారు. పీఎం ఆవాస్ యోజన పేరుతో కొత్త పథకాన్ని తీసుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో 2.94 కోట్ల పక్కా ఇండ్లు నిర్మిస్తామని అధికారిక వెబ్‌సైట్‌లో కేంద్రం పేర్కొంది. ఈ సమాచారం ప్రకారం, జనవరి 6, 2023నాటికి 2.10 కోట్ల గృహ నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంకా 84 లక్షల ఇండ్లను నిర్మించాల్సి ఉంది. వీటి నిర్మాణంలో కనీసం పునాది కూడా పడలేదు. ఇక పట్టణ ప్రాంతాల్లో అయితే కేంద్రం ప్రకటించిన లక్ష్యంలో 51శాతం మాత్రమే పూర్తయింది. పట్టణ ప్రాంతాల్లో 1.25 కోట్ల గృహాలు కడతామని ప్రకటించగా, ఇందులో 61.19 లక్షల యూనిట్ల నిర్మాణం పూర్తయ్యింది. దీనినిబట్టి ఇంకా ఇండ్ల నిర్మాణం చేపట్టాల్సినవి 59 లక్షలున్నాయి. దీనిని బట్టి పీఎం ఆవాస్ యోజన పథకం అమలు తీరుపై మోడీ సర్కార్ ఎప్పుడో ...5లో

కేంద్ర బడ్జెట్‌లో పట్టణాలకు నిధులు కేటాయించాలి

హైదరాబాద్,వరంగల్‌కు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి : కేంద్రానికి మంత్రి కేటీఆర్ లేఖ
- తెలంగాణపై కేంద్రం వివక్ష

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

తెలంగాణలోని పట్టణాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు ఆదివారం కేంద్రానికి ఆయన లేఖ రాశారు. హైదరాబాద్‌తోసహా రాష్ట్రంలోని ఇతర పట్టణాల అభివృద్ధి కోసం కేంద్ర బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించాలని కోరారు. గతంలో అనేక సార్లు కేంద్రానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశామన్న కేటీఆర్.. మరోసారి కేంద్ర ప్రభుత్వానికి కోరుతున్నట్టు తెలిపారు. ప్రతిపాదనలు పంపిన ప్రతిసారి తెలంగాణకు నిరాశే ఎదురవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణాల అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందనీ, తమ ప్రయత్నానికి తోడ్పాటునందించేందుకు వచ్చే బడ్జెట్‌లో సరిపడిన నిధులు కేటాయించాలని కోరారు. హైదరాబాద్, వరంగల్ లాంటి పట్టణాలకు ఒక ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణపై వివక్షతోనే కేంద్ర ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు అదనంగా ఒక్క రూపాయి కూడా నిధులు రాలేదని చెప్పారు. కేంద్రం మొండి చెయ్యి చూపినా.. అన్నీ రంగాల్లో రాష్ట్రం అద్భుతమైన ప్రగతి కనబరుస్తున్నదని తెలిపారు. ముందుచూపు, దూరదృష్టితో సీఎం కేసీఆర్ తెచ్చిన పరిపాలనా సంస్కరణలతోనే పట్టణాలన్నీ సమగ్ర అభివృద్ధి చెందాయని తెలిపారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అవార్డులు, రివార్డులే నిదర్శనమని గుర్తు చేశారు. ఇప్పటికైనా తమ ప్రభుత్వ పనితీరును మోడీ సర్కార్ గుర్తించి, నిధులు కేటాయిస్తారన్న నమ్మకంతో తాను ఈ లేఖ రాస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. 47శాతం రాష్ట్ర జనాభా పట్టణాల్లో నివసిస్తున్నందున అన్ని రంగాల్లో వాటిని అభివృద్ధి




చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసమే నూతన మున్సిపల్ చట్టం, నూతన భవన నిర్మాణ అనుమతుల చట్టం, ప్రతి పట్టణం కచ్చితంగా ఖర్చు చేయాల్సిన 10శాతం గ్రీన్ బడ్జెట్, టీఎస్‌బీపాస్ వంటి విప్లవాత్మక కార్యక్రమాలను అమలుచేస్తున్నట్టు తెలిపారు.

మెట్రో ప్రాజెక్టుకు ఆర్థిక మద్దతు ఇవ్వాలి..

భవిష్యత్ అంచనాలు, అవసరాలకు అనుగుణంగా రాష్ట్రంలోని 68 పురపాలికలను 142కు పెంచుకున్నామని కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. భవిష్యత్ ...2లో

ఏపీలో ఎమర్జెన్సీని మించి...
జీవోల ద్వారా ప్రతిపక్షాల నియంత్రణ అప్రజాస్వామ్యం
- రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమం : చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఉమ్మడి ప్రకటన



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీని మించి అరాచక పాలన సాగుతున్నదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. జీవో నెంబర్ 1 ద్వారా ప్రతిపక్షాల, ప్రజా సంఘాల గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలతో కలిసి ప్రజా స్వామ్య పరిరక్షణ ఉద్యమం చేపడతామని ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని చంద్రబాబు ...5లో

భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడుకుందాం



విజ్ఞానదర్శిని కార్యక్రమంలో ప్రజాస్వామికవాదులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భావప్రకటనా స్వేచ్ఛ హక్కును కాపాడుకుందామని విజ్ఞానదర్శిని సమావేశం తీర్మానించింది. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజ్ఞానదర్శినీ కన్వీనర్ రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాస్వామికవాదులు తదితరులు పాల్గొన్నారు.రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును కాపాడుకోవడం పౌరులందరి బాధ్యత అని ...2లో

మైలాన్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం



సంగారెడ్డి జిల్లాలో ఘటన.. ముగ్గురు మృతి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పరిశ్రమలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించి ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర ఘటన సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని మైలాన్ యూనిట్-1 పరిశ్రమలో ఆదివారం జరిగింది. బొల్లారం సీఐ సురేందర్ రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ...5లో

మాస్టర్‌ప్లాన్‌పై.. మాట కూడా చెప్పలే..

ప్రజాభిప్రాయ సేకరణ గాలికి
- కామారెడ్డిలో ముదిరిన వివాదం
- రైతు ఐక్యకార్యాచరణ కమిటీ భేటీ
- 11న మున్సిపల్ కార్యాలయం ముట్టడికి తీర్మానం



నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌పై రగడ కొనసాగుతోంది. ప్రతిపాదిత మాస్టర్‌ప్లాన్ రద్దు చేసే వరకూ ఉద్యమం కొనసాగించాలని రైతు ఐక్యకార్యాచరణ కమిటీ తాజాగా నిర్ణయించింది. ఈ మేరకు ఆదివారం భేటీ అయ్యింది. ఈ నెల 11వ తేదీన కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముట్టడించాలని నిర్ణయించింది. కాగా మాస్టర్‌ప్లాన్ రూపకల్పనలో కనీస మార్గదర్శకాలు పాటించలేదని స్పష్టమయ్యింది. ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండానే మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ విషయమై బాధిత రైతులను సంప్రదించగా.. తమకు కనీస సమాచారం కూడా లేదని వాపోతున్నారు. మొత్తం 15,209 ఎకరాలతో కామారెడ్డి మాస్టర్‌ప్లాన్ ముసాయిదాను మున్సిపల్ అధికారులు విడుదల చేశారు. ఇందులో పారిశ్రామిక జోన్ కోసం ఏకంగా 1,195 ఎకరాలు, వాణిజ్య జోన్ 551 ఎకరాలు ప్రతిపాదించారు. అయితే పారిశ్రామిక జోన్ కోసం వ్యవసాయ భూములను సేకరిస్తున్నారని రైతులు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు.

కామారెడ్డి పట్టణంతో పాటు విలీన గ్రామలైన టెక్రియాల్, అడ్లూర్, రామేశ్వర్‌పల్లి, ఇల్చిపూర్, పాతరాజంపేట్, రామేశ్వర్‌పల్లి, సరంపల్లి, దేవునిపల్లి గ్రామాలను ...5లో


వణికిస్తున్న చలి



సిర్పూర్‌లో 4.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత
- ఈ ఏడాది ఇదే అత్యల్పం!
- 31 జిల్లాలో 11 డిగ్రీల లోపే రాత్రి ఉష్ణోగ్రతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రాన్ని చలి వణికిస్తున్నది. మరో మూడు రోజులు చలితీవ్రత ఎక్కువగా ఉండనున్నదనీ, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈశాన్యం నుంచి చల్లనిగాలులు రాష్ట్రంమీదుగా వీస్తున్నాయనీ, దీంతో చలి తీవ్రత పెరిగిందని పేర్కొంది. ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, ...5లో



చలో ఢిల్లీకి కదలండి

కార్మిక, కర్షక శక్తి ఏకం కావాలి
- మోడీ సర్కార్ దుర్మార్గాలను ప్రజలకు వివరించండి
- ఏప్రిల్ 5న మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ జయప్రదం చేయండి : సీఐటీయూ, రైతుసంఘం, వ్య.కార్మిక సంఘాల రాష్ట్ర సదస్సులో వక్తలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కార్మికులు, కర్షకులు ఏకం అయ్యి ప్రజాక్షేత్రంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని పలువురు నాయకులు చెప్పారు. ఏప్రిల్ 5వ తేదీ ఢిల్లీలో జరిగే మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దీనికోసం అన్ని సంఘాలు ప్రజల్ని నేరుగా కలిసి, కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలు, ...2లో



నిఖత్ అకాడమీకి స్థలం కేటాయించాలి

పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి

- బాక్సర్ నిఖత్‌కు రూ.5 లక్షల ప్రోత్సాహకం

నవతెలంగాణ-హైదరాబాద్ :

అబ్బాయిలు ఆడే ఆట అని తల్లిదండ్రులు అడ్డుచెప్పలేదు. అడ్డంకులు ఎన్ని వచ్చినా ఆమె సాధన ఆపలేదు. కఠోర శ్రమతో ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన తెలంగాణ ముద్దు బిడ్డ నిఖత్ జరీన్ దేశానికి గర్వకారణమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మహిళల ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్, ఇటీవల జాతీయ చాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకుంది. అంతర్జాతీయ స్థాయిలో పసిడి పతకం సాధించిన నిఖత్ జరీన్‌కు గతంలో రూ. 5 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని నిజాం క్లబ్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నిఖత్ జరీన్‌కు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రూ. 5 లక్షల నగదు ప్రోత్సాహకం అందజేశారు. 'నిఖత్‌జరీన్‌ను చాంపియన్‌గా తీర్చిదిద్దిన ఆమె కుటుంబ సభ్యులకు అభినందనలు. ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్ దేశానికి గర్వ కారణం. ప్రపంచ శ్రేణి సదుపాయాలతో బాక్సింగ్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు నిఖత్ జరీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్థలం కేటాయించాలి. జనవరి 26 లోగా గ్రూప్-1 అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాను. నిఖత్ జరీన్‌ను ప్రోత్సహించేందుకు ఈ నగదు బహుమానం అందించాం. రాజకీయాలకు అతీతంగా ఉండాలనే నిజాం క్లబ్‌లో సన్మానం ఏర్పాటు చేశాం. క్రీడల్లో మాదిరిగానే రాజకీయాల్లోనూ క్రీడా స్ఫూర్తి అవసరం. లక్షలాది మంది క్రీడాకారుల్లో స్ఫూర్తి రగిల్చేందుకు నిఖత్ జరీన్‌కు మరో సన్మాన కార్యక్రమం నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చొరవ తీసుకోవాలని' రేవంత్ రెడ్డి అన్నారు. సన్మాన కార్యక్రమంలో నిఖత్ జరీన్ తండ్రి జమీల్ అహ్మద్, హెచ్‌సీఏ మాజీ అధ్యక్షులు మొహమూద్ అజహరుద్దీన్ సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా 'కైరోస్' వార్షికోత్సవాలు



హైదరాబాద్: కైరోస్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవాలు ఉల్లాసంగా జరిగాయి. మేడ్చల్ జిల్లా మాజీ కలెక్టర్ ఎం.వి రెడ్డి, కైరోస్ చైర్మన్ ఎం.వెంకట్ రెడ్డి ఆదివారం వార్షికోత్సవాలను ప్రారంభించారు. పాఠశాల వార్షికోత్సవాల్లో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నాగరికతలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు, జీవనశైలిపై పిల్లలకు అవగాహన కల్పించేందుకు 'అరౌండ్ ద వరల్డ్ ఒడిస్సి' పేరిట వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఆయా దేశాల జీవన స్థితిగతులపై అధ్యయనం చేసి, ఆకట్టుకునే థియేటరికల్ ప్రదర్శన చేశారు. అమెరికా, టర్కీ, చైనా, బ్రెజిల్, ఆఫ్రికా, స్పెయిన్, కొలంబియా, క్యూబాతో పాటు మొత్తం 20 దేశాలకు సంబంధించిన ఆచార, వ్యవహారాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కైరోస్ ఎండీ ఎం.సుమంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ కష్లశ్రీ, అధ్యాపక బందం పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి కదలండి

(మొదటిపేజీ తరువాయి)

వాటి దుష్పరిణామాలను వివరించాలని సూచించారు. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తాధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలిండియా కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్, ఆలిండియా అగ్రికల్చరల్ వర్కర్స్ యూనియన్ (ఏఐఏడబ్ల్యూయూ) జాతీయ ప్రధాన కార్యదర్శి బీ వెంకట్, సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎమ్ సాయిబాబు ప్రధాన వక్తలుగా మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయాలేదని చెప్పారు. నేషనల్ క్రైం బ్యూరో రికార్డ్స్ ప్రకారం అధికారికంగా దేశంలో నాలుగులక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు వంటి వారి ఆత్మహత్యలు రికార్డుల్లోకి ఎక్కలేదనీ, అవి ఇంతకు రెట్టింపు ఉన్నాయని వివరించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీ ఇప్పుడు ఆ ప్రస్తావన కూడా తేకుండా, వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే మూడు నల్ల చట్టాలను తెచ్చే ప్రయత్నం చేశారని వివరించారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం చేసిన సుదీర్ఘ పోరాటం ఫలితంగా ఆ నల్లచట్టాల్ని వెనక్కి తీసుకోక తప్పలేదనీ, అయితే ఇప్పుడు వాటిని మరో రూపంలో అమల్లోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. సుదీర్ఘకాలం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారని గుర్తుచేశారు. కేరళలోని వామపక్ష ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజలకు దగ్గర అవుతున్నదనీ, ఆ ఎర్రజెండాను చూస్తే, బీజేపీ ప్రభుత్వం భయపడుతున్నదనీ చెప్పారు. ఢిల్లీ రైతాంగ పోరాటం స్ఫూర్తితో మహారాష్ట్రలో బీజేపీ భాగస్వామ్య ప్రభుత్వం మెడలు వంచి, అక్కడి కార్మికవర్గం విజయం సాధించిందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం సంపద సృష్టికర్తలైన కార్మికులు, కర్షకులు, వ్యవసాయకూలీలపై యుద్ధం చేస్తున్నదనీ, దేశాన్ని బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నాలను ఆమోదించబోమని హెచ్చరించారు. నిరర్థక ఆస్తులు (ఎన్పీఏ) పేరుతో కార్పొరేట్లకు రూ.10 లక్షల కోట్ల రుణాలను కేంద్రం రద్దుచేసిందన్నారు. విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టబోమని హామీ ఇచ్చిన మోడీ సర్కారు ఇప్పుడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. కార్పొరేట్ల



అనుకూల విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వం డబుల్ ఇంజిన్ పేరుతో అదానీ, అంబానీల సేవలో తరిస్తున్నదని అన్నారు. ఇప్పుడు వారి దృష్టి దేశంలోని ప్రకృతి సహజ సంపదపై పడిందనీ, అడవులను కూడా వారికి కట్టబెడుతున్నారని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్‌లో బీజేపీ ఓటమికి అక్కడి యాపిల్ రైతులు కారణమయ్యారని విశ్లేషించారు. చలో ఢిల్లీకి వెళ్తున్న మూడు సంఘాల ఐక్యత మండల, గ్రామస్థాయిల్లోకి తీసుకెళ్లాలనీ, ప్రజల్ని వాటిలో భాగస్వాముల్ని చేయాలని పిలుపునిచ్చారు. సదస్సుకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు జీ నాగయ్య, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ అధ్యక్షత వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ, చలో ఢిల్లీ కార్యాచరణను వివరిస్తూ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ సాగర్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు తీర్మానాన్ని బలపరిచారు. అనంతరం సభికులు చేతులెత్తి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ రమ, పద్మ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రజిత తదితరులు పాల్గొన్నారు.

ఇదీ కార్యాచరణ

- ఫిబ్రవరి 10వ తేదీ లోపు జిల్లా సదస్సులు
- ఫిబ్రవరి 28లోపు మండల స్థాయి సదస్సులు
- మార్చి 1 నుంచి 8వ తేదీ వరకు గ్రామస్థాయిలో పాదయాత్రలు
- మార్చి 10 నుంచి 25 వరకు ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన జీపు, బస్సు జాతాలు

భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశం అభిప్రాయపడింది. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా మాట్లాడినా ప్రవర్తించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలే తప్ప ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని కోరింది. ఎవరు ఎవరిపైనా దాడులకు పాల్పడరాదని ఆకాంక్షించింది. రాష్ట్రంలో మతాన్ని అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావాలని ఆరాటపడుతున్న మతోన్మాద రాజకీయ శక్తులు ఆడుతున్న రాజకీయ వికృత క్రీడలో భాగంగానే హేతువాదులు, నాస్తికులు, బహుజనులపై దాడులు జరుగుతున్నాయంటూ పేర్కొంది. ఆ దాడులను ఖండించింది. హేతువాదం, నాస్తికత్వం, భౌతికవాదం చార్వాకులు, లోకాయతులు, బుద్ధుడి నుంచి మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ అందించిన భారతీయ తాత్విక వారసత్వమని స్పష్టం చేసింది.

"మానవ మనుగడ పురోగమనానికి మూలం ప్రశ్నించే తత్వం. ప్రశ్న లేకపోతే మానవ ప్రగతి లేదు. ఆ ప్రశ్ననే దాడులకు గురవుతున్నది. హత్య చేయబడుతున్నది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే బాధ్యతను గుర్తు ఎరిగిన ప్రజాతంత్ర వాదులు, ప్రజా, పౌర సంస్థల ప్రతినిధులు అందరం రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడానికి ఐక్యంగా కృషి చేస్తాం. ఇందుకోసం రాజ్యాంగబద్ధంగా, చట్ట ప్రకారంగా మా కార్యాచరణ ఉంటుంది. చట్ట వ్యతిరేకంగా మాట్లాడితే చర్యలు తీసుకోవాలి. న్యాయస్థానాల తీర్పు ప్రకారం వ్యవహరించాలి. దానికి విరుద్ధంగా దాడులకు పాల్పడడం చట్ట వ్యతిరేకమే కాక రాజ్యాంగ వ్యతిరేకం..... " అని సమావేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నో ఏళ్లుగా నాస్తికత్వాన్ని ప్రచారం చేస్తున్న బైరి నరేష్‌పై, పాటలు పాడుతున్న రేంజర్ల రాజేష్‌పై మతోన్మాదం, మనువాదుల దాడులను సమావేశం ఖండించింది.

నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రాంతంలోని కోటగిరి గ్రామంలో పాఠశాలలో పనిచేస్తున్న దళిత టీచర్ మల్లికార్జున్ ను అత్యంత దారుణంగా అవమానించి, తన నమ్మకాలకు విరుద్ధంగా గుడిలోకి తీసుకెళ్లి బలవంతంగా క్షమాపణలు చెప్పించి బొట్టుపెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించి చట్టాన్ని ఉల్లంఘించి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. టీచర్ మల్లికార్జున్ పై జరిగిన దాడిని సమావేశం తీవ్రంగా ఖండించింది. ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, పీఓడబ్ల్యూ సంధ్య, సామాజిక కార్యకర్త దేవి తదితరులపై మతోన్మాదులు చేస్తున్న దాడులను సమావేశం ఖండించింది. సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా పోస్టింగ్‌లు పెడుతూ, వారి ఇండ్లపై దాడి చేయడం సరి కాదని తెలిపింది. భావప్రకటనా స్వేచ్ఛ హక్కుకు విరుద్ధంగా తానే తీర్పులు చెప్పే విధంగా వ్యవహరించి అరాచకశక్తులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేసిన మీడియాపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు అద్దంకి దయాకర్ (కాంగ్రెస్), పాండురంగాచారి (సీపీఐ), చలపతిరావు (సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ), హన్మేష్ (సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా), డాక్టర్ జిలకర శ్రీనివాస్ (ద్రావిడ బహుజన సమితి పార్టీ), కొమ్ముల శ్రీనివాస్ (డీఎంకె పార్టీ), ప్రొఫెసర్లు హరగోపాల్, కాశీం, సురేపల్లి సుజాత, కవి జయరాజ్, టి.వి.రావు (జనవిజ్ఞాన వేదిక), జీడి సారయ్య (భారత నాస్తిక సమాజం), రషీద్ (భారత నాస్తిక సమాజం), రాజకీయ పార్టీల మహిళా, విద్యార్థి, యువజ, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో పట్టణాలకు నిధులు కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఎయిర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్ మెట్రో ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిందని పేర్కొన్నారు. ఇందుకోసం రూ.6,250 కోట్ల బడ్జెట్‌తో 31 కి.మీమేర నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టుకు సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆర్థికంగా మద్దతు ఇచ్చే విషయాన్ని కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో రూ.3,050 కోట్ల వ్యయంతో 20 కి.మీ. మేర మాస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ నిర్మాణం చేపడుతున్నామనీ, అందులో 15శాతం మూలధనం పెట్టుబడిగా రూ.450 కోట్లు కేటాయించాలన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ కోసం కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ రూ.254 కోట్ల బకాయిలు ఐదేండ్లుగా పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటిని విడుదల చేయాలని కోరారు. తెలంగాణలోని పురపాలికల్లో రూ.3,777 కోట్ల బడ్జెట్‌తో చేపట్టిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, బయోమైనింగ్ ప్రాజెక్టుల నిమిత్తం 20శాతం అంటే రూ.750 కోట్లు కేంద్రం బడ్జెట్‌లో కేటాయించాలన్నారు. హైదరాబాద్ నగరంలో పారిశుధ్యం మెరుగు కోసం రూ.400కోట్లు స్వచ్ఛ్ భారత్ మిషన్ నిధులు కేటాయించాలనీ, హైదరాబాద్ ప్రభుత్వం చేపట్టిన లింకు రోడ్ల నిర్మాణంతో మంచి ఫలితాలు, ప్రధాన రోడ్లపై భారీగా ట్రాఫిక్ తగ్గిందన్నారు. రూ.2400 కోట్లతో చేపట్టే 104 లింక్ రోడ్ల నిర్మాణ బడ్జెట్‌లో మూడోవంతు రూ.800 కోట్ల కేంద్ర ప్రభుత్వం భరించాలన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందనీ, మూసీనది ఫ్రంట్ డెవలప్‌మెంట్, ఈస్ట్ వెస్ట్‌ఎక్స్ ప్రెస్‌వే కోసం రూ.11,500 కోట్లు, ఎస్ఆర్డీపీ రెండవ దశ రూ.14,000 కోట్లు, డెవలప్‌మెంట్ ఆఫ్ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, స్కైవేల నిర్మాణం కోసం రూ.9వేల కోట్లు మొత్తంగా అయ్యే రూ.34,500 కోట్లల్లో కనీసం పదిశాతం అంటే రూ.3,450 కోట్లు కేంద్రం ఈ బడ్జెట్‌లో కేటాయించాలని మంత్రి కోరారు. పట్టణాల అభివృద్ధికి ముఖ్యంగా హైదరాబాద్ మహానగర అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించిన తెలంగాణ ప్రభుత్వం, అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను శీఘ్రగతిన అమలు చేయడం కోసం పరిపాలనాపరమైన ఏర్పాట్లను చేసుకున్న విషయాన్ని కేటీఆర్ లేఖలో గుర్తుచేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రిక అయిన హరితహారంతో హైదరాబాద్ నగరానికి వరల్డ్ గ్రీన్ సిటీగా అవార్డు లభించిందన్న కేటీఆర్.. మన దేశం నుంచి హైదరాబాద్ నగరానికి మాత్రమే ఆ గుర్తింపు దక్కిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తమ ప్రభుత్వ సంకల్పంతో హైదరాబాద్ అభివృద్ధి చెందడంతోపాటు అంతర్జాతీయ గుర్తింపు సైతం లభిస్తున్నదని వివరించారు. దేశ గౌరవ, ప్రతిష్ఠలను విశ్వవేదికలపై సగర్వంగా నిలబెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ పట్టణాల అభివృద్ధికి కావాల్సిన వివిధ ప్రతిపాదనలు, విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచామనీ, కనీసం ఈ బడ్జెట్‌లోనైనా సానుకూల నిర్ణయం తీసుకోవాలని కేటీఆర్ కోరారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణ పట్టణాల అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

18 శిలువలు.. సమాధులు ధ్వంసం

- ముంబయిలో ఒక చర్చికి ఆనుకొని ఉన్న శ్మశానంలో ఘటన

ముంబయి : మహారాష్ట్రలోని ముంబయి నగరంలో సంఘ విద్రోహ శక్తులు అలజడి సృష్టించే ప్రయత్నం చేశాయి. సబర్బన్ మహిమ్‌లో గల ఒక చర్చికి ఆనుకొని ఉన్న శ్మశానంలోని సమాధులు, శిలువలను గుర్తు తెలియని ఒక వ్యక్తి ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని పోలీసులు తెలిపారు. పోలీసులు, చర్చి ఉద్యోగులు వెల్లడించిన సమాచారం ప్రకారం.. సెయింట్ మైఖేల్ చర్చిలో ఈ ఘటన జరిగింది. ఆదివారం ఉదయం చర్చి ఉద్యోగులు 18 శిలువలు పగిలిపోయినట్టు గుర్తించారు. ఉదయం సమయంలో చర్చిలోకి ప్రవేశించిన దుండగుడు శ్మశానంలోని 18 శిలువలను ధ్వంసం చేశాడని చర్చి ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఆటలు

రేసు రసవత్తరం

2023. ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ ఏడాది. అగ్ర జట్లు టైటిల్ ప్రణాళికలు మొదలు పెట్టేశాయి. కానీ 2023 మరో మెగా ఈవెంట్‌కు సైతం రంగం సిద్ధం చేసింది. అదే, ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్. ఈ ఏడాది జూన్‌లో జరుగనున్న ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు రసవత్తరంగా మారింది. రెండు ఫైనల్ బెర్తుల కోసం నాలుగు జట్లు పోటీపడుతున్నాయి. డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు ఐదు రోజుల ఆటకు సరికొత్త ఉత్కంఠను తీసుకొచ్చింది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకునే అవకాశాలు ఏ జట్టుకు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దామా!.

- రెండు బెర్తులు, నాలుగు జట్లు
- ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్



నవతెలంగాణ క్రీడావిభాగం

ఆసీస్ అడుగేసిందా?!

దక్షిణాఫ్రికాపై 2-0తో టెస్టు సిరీస్ గెలుపొందిన ఆస్ట్రేలియా.. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో దాదాపుగా అడుగుపెట్టేసింది. 10 టెస్టుల్లో విజయాలు సాధించిన కంగారూ జట్టు 75.56 గెలుపు శాతంతో అగ్రస్థానంలో నిలిచింది. 2023 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో ఆస్ట్రేలియా ఆడటం దాదాపుగా ఖాయం. కానీ ఆస్ట్రేలియా సైతం ఫైనల్ బెర్త్ చేజార్చుకునే అవకాశాలు లేకపోలేదు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్‌కు నాలుగు టెస్టులనూ కోల్పోయి, అదే సమయంలో న్యూజిలాండ్‌పై శ్రీలంక సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తే ఆస్ట్రేలియా అవకాశాలు గల్లంతు అవుతాయి.

భారత్ చేతిలో 0-4 సిరీస్ పరాజయం ఆస్ట్రేలియా పాయింట్ల/గెలుపు శాతాన్ని 59.65కు తగ్గిస్తుంది. ఇదే సమయంలో న్యూజిలాండ్ పర్యటనలో శ్రీలంక 2-0తో టెస్టు సిరీస్ నెగ్గితే లంకేయుల శాతం 61.11కు గణనీయంగా పెరుగుతుంది. అయితే, శ్రీలంక ఒక్క టెస్టులో నెగ్గి 1-0తో సిరీస్ నెగ్గినా ఆసీస్ ఫైనల్‌కు చేరుకుంటుంది. 1-0 విజయంతో శ్రీలంక శాతం 55.66కు రానుండగా.. ఆస్ట్రేలియా 0-4తో ఓడినా ఆ జట్టు శాతం శ్రీలంక కంటే మెరుగ్గా ఉంటుంది. ఇతర జట్లు, సమీకరణాలతో సంబంధం లేకుండా ఐసీసీ డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఆసీస్ చేరుకోవాలంటే.. భారత్‌పై ఆ జట్టు కనీసం ఒక్క టెస్టునైనా డ్రా చేసుకోవాలి. ఇదే సమయంలో స్లో ఓవర్‌రేట్ కారణంగా పెనాల్టీ పాయింట్లకు గురి కావద్దు. ఓ టెస్టును డ్రా చేసుకుని 0-3తో భారత్‌కు సిరీస్‌ను కోల్పోయినా.. ఆస్ట్రేలియా శాతం 61.40గా ఉండనుంది. అప్పుడు శ్రీలంక 2-0తో కివీస్‌పై క్లీన్‌స్వీప్ చేసినా ప్రయోజనం ఉండదు. భారత్, ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్లో తలపడతాయి.



భారత్ ఏం చేయాలి?!

ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకునే క్రమంలో భారత్ కఠిన సవాల్ ఎదుర్కొంటుంది. భారత్ ఇంకో నాలుగు టెస్టులు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు టెస్టుల్లో కేవలం ఒక్క టెస్టులోనే భారత్ ఓడినా.. ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. రెండు మ్యాచుల్లో ఓడితే అప్పుడు ఇతర సమీకరణాలు తెరపైకి రానున్నాయి. ఆస్ట్రేలియాపై 3-1తో సిరీస్ విజయం సాధిస్తే.. ఇతర జట్లు, సిరీస్ ఫలితాల ప్రభావం లేకుండా నేరుగా ఫైనల్‌కు చేరుకోగలదు. బంగ్లాదేశ్‌పై 2-0 టెస్టు సిరీస్ విజయంతో భారత్ పాయింట్ల/గెలుపు శాతం 58.93కి చేరుకుంది. ఐసీసీ డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ ప్రస్తుతం రెండో స్థానంలో కొనసా గుతోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాపై భారత్ సిరీస్ ఫలితం ఆధారంగా టీమ్ ఇండియా పాయింట్ల శాతం ఇలా ఉండనుంది. 4-0 విజయంతో 68.06, 3-1 విజయంతో 62.5, 2-2 డ్రాతో 56.94 శాతంగా ఉండనున్నాయి. భారత్, ఆస్ట్రేలియా సిరీస్ 2-2 డ్రాగా ముగిసి, న్యూజిలాండ్‌పై శ్రీలంక 2-0తో నెగ్గితే భారత్ ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూరం కావాల్సి ఉంటుంది.

ఇక ఆస్ట్రేలియాతో సిరీస్‌లో భారత్ 21 పాయింట్ల కంటే తక్కువ సాధిస్తే దక్షిణాఫ్రికా కంటే వెనుకంజలో పడే ప్రమాదం ఉంది. దక్షిణాఫ్రికా సొంతగడ్డపై వెస్టిండీస్‌ను 2-0తో ఓడిస్తే.. భారత్ కష్టాల్లో పడనుంది. ఆస్ట్రేలియాతో సిరీస్‌ను భారత్ 1-0తో నెగ్గినా రోహిత్‌సేన 21 కంటే ఎక్కువ పాయింట్లు సాధించగలదు. దీంతో దక్షిణాఫ్రికా కంటే ముందంజలోనే నిలుస్తుంది. ఐసీసీ డబ్ల్యూటీసీలో ప్రతి టెస్టుకు 12 పాయింట్లు ఉంటాయి. విజయం సాధిస్తే 12, టై 6, డ్రా 4 పాయింట్లు లభిస్తాయి. ఆసీస్‌తో నాలుగు టెస్టులు డ్రాగా ముగిసినా భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండబోదు.





సఫారీ రేసులోనే ఉందా?!

ఆస్ట్రేలియా చేతిలో 0-2 సిరీస్ పరాజయం దక్షిణాఫ్రికా అవకాశాలను దారుణంగా దెబ్బకొట్టింది. సిడ్నీ టెస్టు వాతావరణ పరిస్థితులు అనుకూలించక డ్రాగా ముగిసింది. లేదంటే, సిడ్నీ టెస్టులో ఓటమితో దక్షిణాఫ్రికా ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించేది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా పాయింట్ల శాతం 48.72. స్వదేశంలో ఆ జట్టు వెస్టిండీస్‌తో రెండు మ్యాచుల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. కరీబియన్లపై 2-0 విజయం సాధిస్తే దక్షిణాఫ్రికా గెలుపు శాతం 55.56కు చేరుకుంటుంది. ఇదే సమయంలో న్యూజిలాండ్‌పై శ్రీలంక ఒక్క మ్యాచ్‌లోనే నెగ్గాలి, లేదంటే శ్రీలంక సిరీస్‌ను వదులుకోవాలి. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో భారత్ పరాజయం లేదా 21 పాయింట్ల కంటే తక్కువ సాధించాలి. అప్పుడు దక్షిణాఫ్రికా ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోగలదు. సఫారీ జట్టు అవకాశాలు ఇతర సమీకరణాలపైనే పూర్తిగా ఆధారపడ్డాయి. వెస్టిండీస్‌పై క్లీన్‌స్వీప్ చేసిన ఇతర సిరీస్ ఫలితాల కోసం ఎదురుచూడాలి.

శ్రీలంక ఫైనల్‌కు వెళ్లగలదా?

ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టెస్టు సిరీస్ ఆరంభానికి ముందు ఐసీసీ డబ్లూటీసీ ఫైనల్ రేసులో శ్రీలంక లేదు. కానీ ఆసీస్, సఫారీ సిరీస్ ఫలితంతో శ్రీలంక అవకాశాలు మెరుగయ్యాయి. ప్రస్తుతం ఆ జట్టు మూడో స్థానంలో కొనసాగుతోంది. న్యూజిలాండ్‌తో సిరీస్‌ను 2-0తో క్లీన్‌స్వీప్ చేస్తే శ్రీలంక పాయింట్ల శాతం 61.11గా ఉంటుంది. ఇప్పుడు ఆ జట్టు ఇతర సమీకరణాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా, భారత్ సిరీస్‌లో ఫలితం లంకకు అనుకూలంగా రావాలి. ఆసీస్‌పై భారత్ 4-0 విజయం సాధించినా, లేదా భారత్‌పై ఆసీస్ సిరీస్ విజయం సాధించినా శ్రీలంక జట్టుకు అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ సిరీస్‌లో సైతం కరీబియన్ జట్టు విజయం సాధిస్తే శ్రీలంక అవకాశాలు మరింత మెరుగవుతాయి.

ఓవరాల్‌గా 2023 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో రెండు జట్లకు మాత్రమే నేరుగా ప్రవేశం లభించే అవకాశం కనిపిస్తోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియాలు ఇతర సమీకరణాలతో నిమిత్తం లేకుండా ఫైనల్‌కు చేరుకునే మార్గం ఉంది. దక్షిణాఫ్రికా, శ్రీలంకకు సైతం అవకాశాలు ఉన్నప్పటికీ.. పూర్తిగా వారి చేతుల్లోనే వంద శాతం చాన్స్ లేదు. అంతిమంగా ఐసీసీ 2023 డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తులను మార్చిలో జరుగనున్న బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్ సమరం తేల్చనుంది.



ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్

స్థానం	జట్టు	మ్యాచులు	గెలుపు	ఓటమి	డ్రా	గెలుపు శాతం
01	ఆస్ట్రేలియా	15	10	01	04	75.56
02	భారత్	14	08	04	02	58.93
03	శ్రీలంక	10	05	04	01	53.33
04	దక్షిణాఫ్రికా	13	06	06	01	48.72

సబ్సిడీ బియ్యం ఎత్తివేయడం తగదు

- ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి వెంకట్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సబ్సిడీ బియ్యం ఎత్తివేయడం రాజ్యాంగ హక్కును కాలరాయడమేనని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐఏడబ్ల్యూయూ) ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తెలిపారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందరికీ కూడు గుడ్డ నివాసం అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన ఉందని చెప్పారు. సబ్సిడీ బియ్యాన్ని రద్దు చేయడం అంటే ఆహార భద్రత చట్టం తోపాటు నిరుపేదలు జీవించే హక్కును హరించడమేనని చెప్పారు. డబ్ల్యూటీఓ, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు షరతులను మోడీ ప్రభుత్వం యధావిధిగా అమలు చేస్తున్నదని తెలిపారు. పేదలకు అందించే సబ్సిడీల నుంచి ప్రభుత్వాలు తప్పుకోవాలనే షరతును యధావిధిగా అమలు చేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధపడిందని వివరించారు. తెల్ల రేషన్ కార్డు ఆధారంగా బతుకుతున్న కోట్లాదిమంది నిరుపేదల కుటుంబాలను ఆత్మహత్యల వైపు పురికొల్పే ప్రమాదం ఉందన్నారు.

ఎంఆర్ఓ,ఎండీఓ కార్యాలయాల ముందు నిరసనలు

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం యధావిధిగా అమలు చేసే ఆలోచన నుండి వెనక్కి తగ్గాలనీ, సబ్సిడీ బియ్యాన్నీ, ఉచిత బియ్యాన్ని యదాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమ, మంగళ వారాల్లో ఎంఆర్ఓ, ఎండీఓ కార్యాలయాల ముందు నిరసనలు చేపట్టాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు పిలుపునిచ్చారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య అధ్యక్షత వహించారు.

ఉచిత విద్యుత్ పథకం ఎల్‌టీ 4కు మారుస్తాం

- రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉచిత విద్యుత్ పథకం ఎల్‌టీ 4కు మారుస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ముద్రించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వృత్తిదారుల సమస్యలను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య మంత్రికి వివరించారు. ఉచిత విద్యుత్ పథకం ఎల్‌టీ 2లో ఉండటం వల్ల యూడీసీ చార్జీలు, సర్ చార్జీలు, యూజర్ చార్జీల భారం పడుతున్నదని తెలిపారు. మరో పక్క బిల్లులు చెల్లించాలంటూ సంబంధిత అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వివరించారు. రజకుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చినటువంటి జీవోలను తెలంగాణ ప్రభుత్వానికి మార్పులు చేయాలని కోరారు. మంత్రి స్పందిస్తూ.. ఉమ్మడి రాష్ట్రంలో రజకుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన జీవోలను తెలంగాణకు మారుస్తామని తెలిపారు. విద్యుత్ బిల్లులు రజకులు చెల్లించాల్సిన అవసరం లేదని విద్యుత్తు అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కొండపాక ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య , సిద్దిపేట స్థానిక కౌన్సిలర్ భూంపల్లి శ్రీహరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం బాలకృష్ణ, రాష్ట్ర సహాయ కార్య దర్శులు సి మల్లేష్, జ్యోతి, ఉపేందర్ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం రాములు పెండ్యాల సంజీవ, సిహెచ్ నాగేష్, ఎస్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట పైకి ఆటోలకు అనుమతించాలి

తక్షణం అడ్డా స్థలాలు కేటాయించాలి

- ఆర్టీసీని పరిరక్షించాలి :పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్
- వాహనాలతో భారీ ర్యాలీ, బహిరంగ సభ



నవతెలంగాణ- యాదగిరి గుట్ట/ జనగామ/కాజీపేట/వరంగల్

యాదగిరిగుట్ట పైకి అటోలకు అనుమతించాలని, గుట్టపైకి వచ్చే వేలాది మంది భక్తులకు రవాణా సౌకర్యం కోసం కారు, అటోలకు అడ్డా స్థలాలు కేటాయించాలని పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలపై చేపట్టిన కార్మిక సంఘర్ష యాత్ర 8వ రోజైన ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణం చేరుకున్నది. ఈ సందర్భంగా వడాయిగూడెం చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ దగ్గర బహిరంగ సభ నిర్వహించారు. అక్కడినుంచి భువనగిరి పట్టణానికి చేరుకున్న యాత్రకు పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుంచి రైతు బజార్ వరకు వాహనాలతో ర్యాలీ నిర్వహించి కార్ల అడ్డా వద్ద సభ నిర్వహించారు. అక్కడినుంచి సాయంత్రం జనగామ జిల్లాకు యాత్ర చేరుకుంది. జనగామ పట్టణంలోని కళ్ళెం రోడ్డు కమాన్ నుంచి వందలాది వాహనాలతో ర్యాలీగా వెళ్లి మంగళ హారతులు ఇచ్చి యాత్రకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడే సభ నిర్వహించారు. అక్కడి నుంచి హన్మకొండ జిల్లా కాజీపేట రైల్వే స్టేషన్‌కు యాత్ర చేరుకోగా.. ట్రాన్స్‌పోర్టు కార్మికులు ఘనంగా స్వాగతం పలికారు. కాజీపేట మండలం మడికొండ, రాంపూర్‌తో పాటు హనుమకొండ డిపో రవాణా రంగ కార్మికుల సంఘర్షయాత్ర చేరుకోగా సీఐటీయూ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వరగల్ జిల్లా కేంద్రానికి చేరుకోగా పోచమ్మ మైదాన్, కాశీబుగ్గ వద్ద నాయకులు స్వాగతం పలికి వరంగల్-1, వరంగల్-2 డిపోలకు ర్యాలీ నిర్వహించి, సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పట్టణాల్లో జరిగిన సభల్లో ఎస్. వీరయ్య శ్రీకాంత్ మాట్లాడుతూ.. 50ఏండ్లకు పైగా అటోలను యాదాద్రి గుట్టపైకి అనుమతించిన దేవస్థానం అధికారులు ఇప్పుడెందుకు అటోలను అనుమతించడం లేదో బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అందుబాటులో కార్మికులు కోరిన చోట అటో, కారులకు అడ్డా స్థలాలు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో స్వయం శక్తితో బతుకుతున్న 20 లక్షల మంది రవాణా కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, కార్మికులను ఆదుకోవడం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం చేసే నూతన మోటారు వాహన చట్టం-2019ని సవరించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల, పట్టణ కేంద్రంలో ప్రజలకు అందుబాటులో అడ్డా స్థలాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 2021 జూన్ 30న జీవో 25 ద్వారా కనీస వేతనాన్ని రు.18,019 గాను, హైస్కిల్డ్ వర్కర్‌కు రూ.39,837గా నిర్ణయించారన్నారు. కానీ ప్రయివేటు యాజమాన్యాల ఒత్తిడి మూలంగా ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని గెజిట్‌లో పెట్టి కనీస వేతనాన్ని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ యాక్ట్ 1950 ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1:2 రేషియోలో మూలధన పెట్టుబడి ఆర్టీసీలకు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రవాణారంగ కార్మికులందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్.రావు మాట్లాడుతూ.. ఆర్‌టీసీ సంస్థను పరిరక్షించాలని, కార్మిక సంఘాలపై పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన రెండు పీఆర్సీలు, సీసీఎస్, పీఎఫ్ బకాయిలు తక్షణమే చెల్లించి ఆర్టీసీ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులు రాత్రి 8 గంటల లోపు దిగే డ్యూటీలను వేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఈ యాత్రలో ఏఐఆర్టీడబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

చాతుర్వర్ణ వ్యవస్థే బీజేపీ లక్ష్యం

- మనుస్మృతి అమలుకోసం ఎత్తుగడలు
- ప్రజల మధ్య విద్వేషాలతో రాజకీయ లబ్ధి
- సమస్యలన్నింటినీ పక్కదోవ పట్టిస్తున్న వైనం
- ప్రజలకు చైతన్యం కల్పించాల్సిన ఆవశ్యకత కమ్యూనిస్టుపై ఉంది : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో చాతుర్వర్ణ వ్యవస్థను తీసుకొచ్చి దేశాన్ని పురోగమనం వైపు నడిపే లక్ష్యంతో బీజేపీ ముందుకెళు తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. దేశంలోని సమస్యలను గాలికొదిలేసి ప్రజల మధ్య విద్వేషాలను, మత ఘర్షణలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి పొందుతున్నదన్నారు. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలనే ఎత్తుగడతో ముందుకు సాగుతున్న తీరును వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లో నవతెలంగాణ ఆఫీసులో ఆయన మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల్లో పాగా వేసేందుకు బీజేపీ శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నదని చెప్పారు. దీన్ని ప్రజాస్వామిక వాదులందరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ మేలు జరిగే సమసమాజం రావాలని కమ్యూనిస్టులు పోరాడుతుంటే..బీజేపీ మాత్రం ప్రజలను కుల, మత విభేదాలతో చీల్చి దేశాన్ని తిరోగమనం వైపు నడిపే చాతుర్వర్ణ వ్యవస్థను అమలు చేయడం కోసం పనిచేస్తున్న తీరును వివరించారు. గతంలోనే భారత రాజ్యాంగం చెత్త అని గోల్వాల్కర్ అనగా, మనుస్మృతి ఉండగా రాజ్యాంగం గురించి చర్చే అవసరం లేదని జనసంఘ్ చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఇప్పుడు వారే రాజ్యాంగంపై కపట ప్రేమను చూపుతున్నారన్నారు. రోజువారీగా ప్రజలు చేసే ప్రతిపనిలోనూ, రాజకీయాల్లోనూ విద్వేషాలతో తన భావజాలాన్ని ఎక్కిస్తున్న తీరును నిలదీశారు. చివరకు చిన్నపిల్లల మెదళ్లలోనూ విషభావజాలాన్ని ఎక్కిస్తున్న తీరుపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగంపై నేరుగా కాకుండా ఒక్కో వ్యవస్థను నిర్వీర్యం చేసుకుంటూ మోడీ సర్కారు ముందుకెళ్తున్నదని విమర్శించారు. పార్లమెంట్‌లో అసమర్థ పాలన అంటేనే తట్టుకోలేని పరిస్థితిలో బీజేపీ ఉందన్నారు. రాష్ట్రాల హక్కులను మోడీ సర్కారు హరిస్తున్నదని చెప్పారు. దేశంలో లౌకిక విలువలు, ఆర్థిక స్వావలంబన, సామాజిక న్యాయం, ఫెడరల్ వ్యవస్థలపై దాడి తీవ్రమైందనీ, వాటిని కాపా డుకోవా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు. కట్టడి చేయకపోతే దేశంలో ప్రశ్నించే గళాలను మరింత అణచివేసే అవకాశముంటుందని హెచ్చరిం చారు. ప్రజ లకు చైతన్యం కల్పించాల్సిన బాధ్యత అందరి కంటే ఎక్కువ గా కమ్యూనిస్టులపైనే ఉందని నొక్కి చెప్పారు. దేశాన్ని రక్షించుకునేందుకు బీజేపీని పాతరేయాలన్నారు. దేశంలో ప్రత్యామ్నాయ విధా నాలు అమలు చేయాల్సిన అవసం ముందనీ, ఆ దిశగా కేరళ ప్రభుత్వం ముందుకు సాగుతున్న దని తెలిపారు. బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతరాములు, నవ తెలంగాణ సీజీఎం పి.ప్రభాకర్, ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్, బుక్‌హౌజ్ ఎడిటర్ కె.ఆనందాచారి, పాల్గొన్నారు.

జనవరి 10న సీఐటీయూ జెండావిష్కరణలు

- 18-22 వరకు 17వ జాతీయ మహాసభలు : సీఐటీయూ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ యూనియన్ 17వ జాతీయ మహాసభలు ఈ నెల 18-22 వరకు బెంగుళూరులో జరుగనున్నాయనీ, వాటి పురస్కరించుకుని ఈ నెల పదోతేదీన అరుణపతాకాలు ఎగురవేయనున్నట్టు సీఐటీయూ అఖిల భారత ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ప్రకటించారు. ఆ మహాసభలను జయప్రదం చేయాలని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఐటీయూ అనుబంధ సంఘాలన్నీ పదోతేదీన జెండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. "దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించుకుందాం. కార్మిక-కర్షక మైత్రి కొనసాగిస్తాం. మోడీ సర్కారు ఎనిమిదేండ్లుగా అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాటాలను ముమ్మరం చేస్తాం. దేశాన్ని కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను, కార్మికులను చీల్చుతున్న ఆర్ఎస్ఎస్, హిందూ మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతాం.దేశంలో శాంతిని నెలకొల్పేందుకు కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ముందుకు సాగుతాం" అని ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

సామాజిక సేవలోనూ వైశ్యులు ముందుంటారు

- టూరిజం చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆర్యవైశ్యులు వ్యాపారాలు చేయడంలోనే కాకుండా సామాజిక సేవల్లో కూడా ముందుంటారని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలోని ఘట్టయ్య సెంటర్ జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, ఐవీఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వాసవి క్లబ్ ఏడో జిల్లా క్యాబినెట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల నుంచి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు పాల్గొని శ్రీనివాసగుప్తను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాసగుప్త మాట్లాడుతూ.. అన్ని కులాల, మతాల వారితో సత్సంబంధాలు కలిగి ఉండే అవకాశం కేవలం ఆర్యవైశ్యులకు మాత్రమే ఉందని తెలిపారు. రైస్ మిల్లు, కిరాణం, వస్త్ర తదితర వ్యాపారులలో కొనసాగుతూ గుడి, బడి, అన్నదానం తదితర సామాజిక సేవ ల్లోనూ ముందుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కోటి రూపాయలు ఇచ్చి అయినా కోమట్లతో సోపతి చేయమని అంటారని గుర్తు చేశారు. ఐవీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతూ సివిల్ చదువుతున్న 23 మందికి ఒక లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగిందని వివరించారు. కరోనా కష్టకాలంలో కూడా బయటకు వచ్చి పేదలకు సహాయం చేస్తూ ఆహారాన్ని అందించినట్టు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనింపచేస్తున్న సీఎం కేసీఆర్ అన్ని కులాల వారికి అందించిన విధంగానే ఆర్యవైశ్య పేదలకు కూడా అన్ని పథకాలు అమలు చేస్తూ ఆదుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్ సరఫరాతో అన్ని రకాల వ్యాపారస్తులు ప్రశాంతంగా తమ వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. 75 ఏండ్ల చరిత్రలో ఆర్యవైశ్యులకు జరగని న్యాయం ఈ ఎనిమిదేండ్లలో జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ నాయకులు యాద నాగేశ్వరరావు, పాలకుర్తి గాయత్రి, దోసపాటి వెంకటేశ్వరరావు, ద్వారా మల్లికార్జునరావు, ఐబీఎఫ్ నాయకులు, ఆర్యవైశ్య ఆయా కమిటీల కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేగంగానే ....

సిగ్నల్ రంగు మారకుండానే
గేర్ తొక్కి గాలిలో తేలిపోతున్నారు
ఒక్క సెకండ్ లేటు కూడా
బయోమెట్రిక్ మెషిన్ భరించదు మరి

వర్షం విరుచుకు పడుతుంది
శవాలు కొట్టుకొస్తుంటాయి
గుర్తు పట్టేంత సమయం లేక
సామూహిక దహనం చేయడమే

ED ఇంటి ముందు వాలక ముందే
కండువాలు మారతాయి
వూసరవెల్లి ని మించిన రాజకీయాలు
క్యాంప్ పెట్టాయంటే
ప్రభుత్వానికి మూడినట్లే

వేగం కొత్త వేదం
అతి నెమ్మది ప్రయోజనం శూన్యం
నీతి నియమాలు పూడ్చి వేసి
గెలుపు మాత్రమే
గోల్ పెట్టుకున్న విచిత్ర వైనం

మంచితో వెలగాలంటే
జీవిత కాలం నూనె పోస్తూనే
గుంపులో ఒక రాయి వేశావంటే
పత్రికలు టీవీలు వైరల్ చేస్తాయి

భయంకర దృశ్యాలు
సురభి నాటక పరదాల మల్లె
కనికట్టులా మారుతునే ఉంటాయ్
కొత్త బీభత్సం వేగంగా వచ్చి
పాతది చిన్నది అయిపోతుంది

వేగంగానే పతనం అవుతున్నాం
ఎదుగుతున్నా మనే ఇండెక్స్ లు చూపి
ప్రభుత్వం పతనాన్ని కప్పి పెట్టేసి
నలుగురికి కూడు పెట్టామని
కార్పొరేటు గర్వంగా కాలరెగరేసి......

- దాసరి మోహన్, 9885309080

ఇది ట్వంటీ ట్వంటీ త్రీ

ఉత్కంఠమైన కాలం
కరిగిపోతుంది
కాల గర్భంలో కలిసిపోతుంది
కుంచించుకు పోతున్న
మెదళ్ల మొదళ్ల మధ్య
అగ్గి రాజేస్తూ..
సమయం సచ్చీలంగానే
బాధల బంతిని
వేగంగా గిరాటు కొట్టింది
ఇది ట్వంటీ ట్వంటీ త్రీ

కురస ఆట మోజులా
ఒలికి పోతున్న క్షణాలను
ఉబుకుతున్న ఉద్వేగంతో
ఎంతో తీక్షణంగానే తిలకించాము
మనం హిరోలమో జీరోలమో
తెల్చేసే కాలం
కొత్త క్యాలెండర్ మీద కొలువైంది
ఇది ట్వంటీ ట్వంటీ త్రీ

ఎన్ని పథకాలను డైరీలో లిఖించుకోలే
ఎన్ని ప్రారబ్ధాలను పేజీల్లో తిప్పేసుకోలే
మళ్లీ మళ్లీ తిరోగమనంలోకి వద్దు
అన్నింటా వేగం దౌడు తీస్తోంది

బాధలోనూ బ్రతుకులోనూ..
కాలమెప్పుడూ కొత్తగా
ఓ బూచోడిని సృష్టిస్తుంది
భయంలో బ్రతకటానికో
బ్రతుకే భయం కావటానికో
ఇది ట్వంటీ ట్వంటీ త్రీ

చీకటి వాకిట్లోని దయ్యం పిల్లోడు
కాపు గాసుకొని కాలాన్ని గీస్తుంటే..!
విధ్వంసమవుతున్న
మానవీయ విలువల మధ్య
నువ్వొక ఇరవైగా నేనొక ఇరవైగా
కృంగిపోయాం..కూలిపోయాం
ఇప్పుడిది ట్వంటీ ట్వంటీ త్రీ
వన్... టూ... త్రీ.... స్టార్ట్
ఉయ్ షెల్ ఓవర్ కమ్...

అలా నిస్తేజంగా నిశ్శబ్ధంగా
నిట్టూర్పు విడుస్తూ కూర్చోకు
కాలం నీ ముందు మోకరిల్లదు
లే..నడువ్..పరుగులుతీయ్
యూ విల్ విన్..యూ విల్ విన్
ఇది ట్వంటీ ట్వంటీ త్రీ..!

- డా.కటుకోర్ఘ్వుల రమేష్
9949083327

అగ్నిశిఖల సంకేతం ..

అలిశెట్టిది
ఆకలిదప్పుల సహజీవన నేపథ్యమే ..
ఐతేనేం
అగ్నిశిఖల సంకేతమై
చీకటికోణాల రహస్య ఛేదకుడయ్యిండు ..

సమాజ నగ్న దేహానికి
పదునైన కవితాఖండికలతో
విలువల వలువలను చుట్టి
మానవీయతకు మరోరూపమయ్యిండు ...

కాలం కన్నెరకు గురై
మట్టిపొరల కింద సజీవంగా పాతరేయబడ్డా..
అవనికి ఆయువునందించే
కవితాంకురమై కసిగా మొలిచిండు ..

కనురెప్పలమాటున
కన్నీళ్ళను దాస్తూ ..
నవ్వుల పువ్వుల రారాజై
గాఢాంధకార
జవనాశ్వంపై ఊరేగి
నక్షత్ర సామ్రాజ్యాన నడుం వాల్చిండు..


అతడు..
లావాల విరజిమ్మే తన
అంతరంగ భావావేశాన్ని ..
క్లుప్తంగా గాఢంగా వ్యక్తీకరించి
తెలుగు సాహిత్యప్రస్థానానికి
దారిదీపమై నిల్చిండు ..

- బాదేపల్లి వెంకటయ్యగౌడ్
9948508939

నానీలు...

1) అన్నిసార్లూ మౌనం పని చెయ్యదు
అవసరమైన శబ్దం శతఘ్నిలా పేలాలి.

2) అమూల్యమైన పుస్తకాలు ఇంటినిండా
అతడి కంటే ధనవంతుడెవరు?



3) గోడ మీద మొక్క మొలిచింది
ప్రాణశక్తి ని ఎవరాపగలరు!

4) ఒకప్పుడు మనిషే మనిషికి తోడు
నేడు డబ్బే ఒక ముదిరిన జబ్బు

5) కలలో విజయం కుందేటి కొమ్ము
దాటేదెన్నడు అపజయాల కంచె

- ఎన్. లహరి, 9885535506

ఏ రకమైన అనువాదం మంచిది?

మూలవిధేయ అనువాదం, స్వేచ్ఛానువాదం, అనుసృజన అనే మూడు రకాల అనువాదాలను పేర్కొంటున్నాం మనం ఈ రోజుల్లో. వీటిలోని చివరిది నిజానికి అనువాదం కిందికి రాదని చెప్పవచ్చు, ఒకరకంగా. అను అనే ఉపసర్గకు అనుసరించి లేదా తరువాత అనీ, అనుసృజనకు recreating something అనీ అర్థాలు కనిపిస్తాయి నిఘంటువుల్లో. అంటే మూలంలో ఉన్న దాన్ని అనుసరించి ప్రతిసృష్టి చేయడం అన్నమాట. ప్రతిసృష్టి అనువాదమెలా అవుతుంది? కానీ అనుసృజన అనే మాటను లిటరల్‌గా తీసుకోకుండా, అందులో 'సృజన' అన్న పదమున్నదనే విషయాన్ని పూర్తిగా మరచిపోయి, దాన్ని అనువాదాలలోని ఒక రకం కింద జమ కడుతున్నారు.

ప్రారంభంలో చెప్పిన మూడు రకాలలోని మొదటిదాంట్లో అనువాదకుడు అతి తక్కువ స్వేచ్ఛను, రెండవదానిలో కొంచెం స్వేచ్ఛను, మూడవదాంట్లో చాలా ఎక్కువ స్వేచ్ఛను తీసుకుంటాడు. ఈ స్వేచ్ఛ తీసుకోవడమన్నది భాష పరంగానా, లేక భావం పరంగానా? ప్రత్యేకంగా చెప్పకపోతే భావం పరంగా అనే అనుకోవాలి. భాష పరంగా అనుకుంటే అప్పుడు మూల విధేయ అనువాదం (faithful translation)కు, యథాతథ అనువాదం (verbatim, or literal translation)కు మధ్య ఉన్న భేదాన్ని గుర్తించడానికి మనం నిరాకరిస్తున్నామన్న మాట. రెండూ ఒకటే అని కొన్నిచోట్ల కొందరు చెప్పినప్పటికీ యథాతథ = as it is, మూలవిధేయ = faithful. యథాతథ faithfulness ను సూచించడం లేదు. కాబట్టి, ప్రత్యేకంగా వివరించనప్పుడు ఈ రెండు వేరువేరు. అయితే మూలవిధేయ అనువాదం నాణ్యమైనది, యథాతథ అనువాదం దానికి పూర్తిగా వ్యతిరేకమైనది. గొప్ప అనువాదకులలో చాలా మందికి ఈ అభిప్రాయమే ఉంది. మూలవిధేయ అనువాదాన్ని ముక్కకు ముక్క అనువాదంగా పొరబడటం తప్పు అభిప్రాయానికి కారణమౌతున్నది. ఇక్కడ మరో ముఖ్య విషయం చెప్పాలి: Literal translation వేరు, literary translation వేరు. మొదటిది మక్కీకి మక్కీ అనువాదం, రెండవది సాహిత్యానువాదం.

పాబ్లో నెరూడా స్పానిష్ భాషలో రాసిన ఒక కవితకు ఆంగ్లానువాదం Sonata with Some Pine Trees. ఇందులోని మొదటి మూడు పంక్తులను వివిధ రకాలుగా తెలుగులోకి అనువదించి, మూడు రకాల మధ్య ఉన్న భేదాన్ని ఔత్సాహిక అనువాదకులు గుర్తించేలా చేయాలనే ఉద్దేశంతో ఆ పని చేస్తున్నాను. పరిశీలించండి. ఎవరైనా ఇంతకన్న బాగా అనువదించి వివరించగలరేమో.

English version :

In the half-sun of long days
let us draw our tired
bones together

యథాతథ/ముక్కకి ముక్క / *verbatim/literal* అనువాదం :

పొడవైన రోజుల సగం సూర్యునిలో
మన అలసిన ఎముకలను
కలిపి ఒక్క దగ్గరికి లాక్కుందాం

స్వేచ్ఛానువాదం :

తీగసాగిన పగళ్ల లేలేత ఎండలో
నిస్సత్తువ నిండిన మన అవయవాలను
ఒక్కచోట చేర్చుదాం


అనుసృజన :

కొన్నిసార్లు రోజులు భారంగా గడుస్తాయి
ఆకాశం మబ్బుపట్టి దుఃఖం చీకటి రూపమెత్తుతుంది
అప్పుడు నీరసించిన మన శరీరాన్ని కూడగట్టుకుందాం

మూలవిధేయ అనువాదం:

దీర్ఘమైన పగళ్ల పాక్షిక సూర్యరశ్మిలో
మన అలసిన అవయవాలను
ముడుచుకుందాం

వీటిలో కొందరికి 4 వ దానికన్న 2 వది నచ్చడం మరీ ఆశ్చర్యం కలిగించకపోవచ్చు. కానీ విచిత్రమేమిటంటే, కొందరికి 3 వది అన్నిటికన్నా ఎక్కువగా నచ్చుతుంది. అనువాదం సరిగ్గా జరిగిందా లేదా చెప్పాలంటే దాన్ని మూలంతో tally చేసి చూడటం తప్పనిసరి. తర్జుమా అయింతర్వాత ఏర్పడిన text బాగుండటం వేరు, అనువాదం 'సరిగ్గా' (proper గా కాదు, correct గా) జరగడం వేరు. తర్జుమా చేసేటపుడు అనువాదకుడు తన సృజనాత్మకశక్తిని ప్రదర్శించేందుకు ఎప్పుడూ ప్రయత్నించకూడదు. మూలకవి/ రచయిత ఏం చెప్పాడో దాన్నే చెప్పాలి.



కొందరు అనువాదకులు మూలంలోని పదాలకు సాధ్యమైనంత తరచుగా, సాధ్యమైనంత దూరంగా పోతేనే మంచి అనువాదం ఏర్పడుతుందని అనుకుంటారు. ఉదాహరణకు మూలంలో pond అని ఉంటే అనువాదంలో నది అనీ, highway అని ఉంటే పిల్లబాట అనీ అనువదిస్తారు. మాటలను ఉన్నదున్నట్టుగా తర్జుమా చేస్తే అది ముక్కకు ముక్క అనువాదం అవుతుందేమోనని వాళ్ల భయం.

English version లోని days కు అర్థం రోజులు కాదు. ఇక్కడ days అంటే రాత్రులకు వ్యతిరేకమైనవి అన్నమాట. Day ను దినం అని అనువదిస్తే రాత్రికి వ్యతిరేకమైనది అని కాకుండా రోజు (24 గంటల కాలం) అనే అయోమయం తలెత్తవచ్చు. కాబట్టి, పగలు అనక తప్పదు. కానీ పగలు అంటే సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు వ్యాపించిన కాలవ్యవధి కాదు. అయినా దినంకన్న పగలు బాగా సరిపోతుంది. ఇక అదే పంక్తిలోని half-sun అంటే సగం సూర్యుడు కాదు. Sun కు ఉన్న ఎండ అనే మరో అర్థం తీసుకోవాలి. అదేవిధంగా bones అంటే ఇక్కడ ఎముకలు కాదు, అవయవాలు లేదా కాళ్ళు చేతులు. నిజానికి ఈ మాటకు essence, core, heart అనే అర్థాలు కూడా ఉన్నాయి.



ఎలనాగ

యథాతథ అనువాదంలో ఈ మూడు మాటలకు (days, sun, bones కు) మక్కీకి మక్కీ తర్జుమా జరగడం కారణంగా మూలంలోని భావం నుంచి పూర్తిగా పక్కకు పోయింది. ఇది మూలవిధేయ అనువాదం కాదు, యథాతథ అనువాదం అని గమనించాలి. స్వేచ్ఛానువాదంలో తీగసాగిన, లేలేత ఎండ, నిస్సత్తువ నిండిన... ఇవి స్వేచ్ఛ తీసుకోవడం వలన ఏర్పడిన మాటలు. అనుసృజనలోని మొదటి పంక్తి English version లో లేనే లేదు. రెండవ పంక్తి కూడా English లోని మొదటి పంక్తికి దూరంగా పోయి చేసిన తర్జుమా. ఆంగ్లంలోని మొదటి పంక్తిని తెలుగులో రెండు పంక్తులుగా రూపొందించడం జరిగింది. దీనికి కారణం అతిగా స్వేచ్ఛ తీసుకుని అనువదించడం. ఒక unit of thought మూలంలో ఎన్ని పంక్తుల్లో ఉంటే అనువాదంలో కూడా అన్నే పంక్తుల్లో ఉండాలని అనడం లేదు. కానీ ఇక్కడ జరిగిన సంగతిని చెప్తున్నాను. చివరిదైన మూలవిధేయ అనువాదంలో భావాన్ని ఉన్నదున్నట్టుగా దించడం కోసం చేసిన ప్రయత్నం కనిపిస్తుంది. దాంతో పాటు భాష కూడా సమాంతరంగా ఉండేలా ప్రయత్నించిన మాట వాస్తవమే. కానీ దానికోసం భావాన్ని ఉన్నదున్నట్టుగా దిగుమతి చేయడంలో నిర్లక్ష్యం జరగలేదు. ఒక రకమైన balancing act (సమతుల్యతా చర్య) చేయబడింది ఇక్కడ.



కొందరు అనువాదకులు మూలంలోని పదాలకు సాధ్యమైనంత తరచుగా, సాధ్యమైనంత దూరంగా పోతేనే మంచి అనువాదం ఏర్పడుతుందని అనుకుంటారు. ఉదాహరణకు మూలంలో pond అని ఉంటే అనువాదంలో నది అనీ, highway అని ఉంటే పిల్లబాట అనీ అనువదిస్తారు. మాటలను ఉన్నదున్నట్టుగా తర్జుమా చేస్తే అది ముక్కకు ముక్క అనువాదం అవుతుందేమోనని వాళ్ల భయం. కానీ అది అనవసరమైన భయం. సరైన సమానార్థక పదాన్ని పట్టుకోలేకపోవడం కూడా అటువంటి పరిస్థితికి కారణం కావచ్చు. పదాలే ముఖ్యం కాదు కదా అని ప్రశ్నిస్తే, పదాలు భావం నుండి పూర్తిగా స్వతంత్రమైనవా అని మారుప్రశ్న వేయాల్సి వస్తుంది. మాటల ద్వారానే మనం భావాన్ని వ్యక్తీకరిస్తాం. ప్రతి మాటకు కాకపోయినా కొన్ని కీలకమైన మాటలకు మాత్రం కచ్చితమైన అనువాదం జరగాలి.

ఇంత విపులంగా వివరించినా కొంత మంది మూలవిధేయ అనువాదాన్ని కాకుండా ఇతర రెండు రకాలను ఇష్టపడవచ్చు. దానివలన ఇబ్బంది ఏం లేదు. ఎవరికి నచ్చినదాన్ని వాళ్లు పాటించాలి. ఐతే, ఈ వ్యాసం సరైన అవగాహనను కలిగించే ఉద్దేశంతో రాయబడింది.

సుట్ట

కొట్టేడ పైడితల్లి సుట్టతాగీది
పైడితల్లి పెనిమిటి అచ్చియ్యా సుట్ట తాగోడు
ఈదిఈదంతా సుట్టతాగీది

సలికాలమొత్తె సుట్టే మా వూరిల బడిన
సలిపులిని పొలిమేరలకు తగిలీసె దివిటీ

శంబాన కొండయ్య సుట్ట తాగోడు
కొండయ్య సిరప నర్సమ్మా గుప్పుగుప్పుమని
సుట్టని ఎగబీల్సీది

సుట్టనేపోతె పనెలగ యెత్తిరిల్లీది అని
అనీది

పైడితల్లి అచ్చియ్య కొండయ్య నర్సమ్మ
మా తూరుపు కొమ్మకి పూసిన మట్టిపువ్వులు

మా సెవులిరకనో మా యేలిమజ్జలనో
మా పంచీల మడతలోనో సుట్ట సక్కగ
నిమారుగా అమిరీది

తాతలముత్తాతల కాంచి సుట్టతో మాది
మాగనమైన నేస్తరికం

సెరువుకి దొడ్డికిపొయెటేల సుట్టే మా మందు
ఎగువికి మేకలని తోలుకుపొయేటేల సుట్టే
మా జట్టు

నలుగురు కూడిన మజ్జలో సుట్టపొగొదిలితె
ఆ దరిజా ఆ దరపమూ యేరయా

సుట్ట పేనితె మా బాసిని అప్పయ్యే పేనాలి
సుట్ట తాగితే మా ఇసరాపు తాతే తాగాలి
అని మావూరిల నానుడి

కమ్మకత్తంచులాటి మంచి నిగనిగల మజ్జానం
కొండనిడిసి ఎండలబడి నెత్తిన కట్టెల మోకుతో
వొత్తున్న అప్పయ్య మూతిలో ముచ్చటగా
ఇమిడిన సుట్ట దారి దారంతా ఈవలి దీర్సిన ఆకుముంత

బారికిఅప్పన్న జులపాలజుత్తుని యెనక సిగగట్టి
బుగ్గలు నొట్టలుపడేల గుప్పుగుప్పుమని సుట్టని
పీర్సిపీర్సి వొగిల్తె సుట్టే మా గట్టుకి అందంచందం
అని వొప్పుకునితీరాల

సేపాని తమ్మయ్య అడ్డపొగేత్తే ఏ అడ్డసుడోడైన
మా ముందు దిగదుడుపే అనాల

ఇల్లెరక్క వొల్లెరక్క పొద్దల్ల అలిసిసొలిసి
పొద్దోయికి నీడకి జేరిన ఎద్దులబండిలా
కునుకోల అప్పలసోమి

సోమి నులకమంచం వుయ్యాలల సేరబడి
గొయ్యిల గొయ్యిల ఆకసాన్ని యెటకరిత్తూ
పంచి మడతల్లో దాగిన సుట్ట మొడుంని తీసి
యెలిగిచ్చుకుని సెలియో సెల్లకో పాడితె
దిక్కులు గుండెలదిరి తుపుక్కుతుపుక్కుమని
వూసికునీవి

ఇగనప్పుడు
ఈదిఈదంతా నవ్వుల పూల దండలల్లీది

సుట్టనేపోతే మాతరం మావోల వొంటికి
ఊష్టమొచ్చీది

సుట్ట కాల్సకపోతె మావోల పేనాలు సుట్టికునీవి

గంపడుపని వొక్కతూపులో అవగొట్టె మావోలికి
సుట్ట ఆదరువుగాపోతె దినందీరీది గాదు

సుట్టనేపోతే మా బతుకు సప్పబారీది

సుట్టకాడికొచ్చీసరికి సుట్టరికాలే తెగీవి

సుట్ట మా ఓదారుపు సుట్ట మా సెయ్యి సేరుపు
ఏ దేశిమేగిన ఎవ్వలేమనిన సుట్ట మావోల
కొండగురుతు

సుట్టని పీర్సీ పీర్సీ పేనాలైన ఇడుత్తాం గాని
సుట్ట తాగిన మావోలిని చీ.. పో.. అంతే వొల్లకోం

సూరీడు మా సుట్ట సివరే కూకోవాలి
సందురూడు మా సుట్టనీడల ఎదగాలి

- బాలసుధాకర్, 9676493680

సాహితీ వార్తలు

'మద్దూరి' స్మారక కవితా పురస్కార గ్రహీతలు

మహాకవి మద్దూరి నగేష్ బాబు స్మారక కవిత పురస్కారం 2020 -2022 అవార్డు గ్రహీతల వివరాలను ప్రకటించారు. ప్రధాన పురస్కారం పి.శ్రీనివాస్ గౌడ్ (ధైర్యవచనం), ఐదు ప్రోత్సాహక బహుమతులకు తిప్పుడు పొట్లం - డా.గూటం స్వామి, ధిక్కార ఖడ్గం - అవని శ్రీ, నెత్తుటి పాదాలు - సరికొండ నరసింహ రాజ్, ఒంటి రొమ్ము తల్లి - అమూల్య చంద్, మా నాయిన పాట - సుంకర గోపాల్ ఎంపికయ్యారు. జనవరి 10 మంగళవారం సాయంత్రం 5గంటలకు ఠాగూర్ గ్రంథాలయం విజయవాడలో అందించనున్నారు. వివరాలకు 9676609234 నంబరు నందు సంప్రదించవచ్చు.

నిజాం వేంకటేశానికి అలిశెట్టి పురస్కారం

2023 ఏడాదికి గాను తెలంగాణ రచయితల వేదిక (తెరవే) ఆధ్వర్యంలో నిర్వహించిన అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్ర స్థాయి సాహిత్య పురస్కారాన్ని ప్రకటించింది. ఇందుకు దివంగత సాహితీవేత్త నిజాం వేంకటేశం పేరు ఎంపికైనట్లు కమిటీ నిర్ణయించింది. ఈ నెల 12న బుధవారం అలిశెట్టి జయంతి-వర్ధంతి సందర్భంగా కరీంనగర్ ఫిల్మ్ భవన్‌లో సాయంత్రం నిర్వహించే సభలో పురస్కార ప్రదానోత్సవం చేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

కందికొండ రామస్వామి స్మారక పురస్కారానికి కవితా సంపుటాలకు ఆహ్వానం

కందికొండ రామస్వామి స్మారక పురస్కారానికి కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నారు. బహుమతి పొందిన కవితా సంపుటికి నెల పొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక తరపున 10వేల రూపాయలు అందించనున్నారు. ఆసక్తి కలిగిన వారు 2022 లో ముద్రితమైన కవితా సంపుటాలను మూడేసి ప్రతులను జనవరి 31 లోగా పి.అబ్దుల్ వహీద్ ఖాన్, ఇంటి నంబర్ 15- 120/4 /1, రహత్ నాగర్ కాలనీ, నాగర్ కర్నూల్ - 509209, తెలంగాణ రాష్ట్రం చిరునామాకు పంపవచ్చు. పురస్కారం, జ్ఞాపిక ప్రదానం జరుగును. వివరాలకు 9441946909, 9492765358 నంబర్ల నందు సంప్రదించవచ్చు.

గురురాజరావు కవితా పురస్కారానికి కవితా సంపుటాలకు ఆహ్వానం

4వ బాపురం గురురాజరావు కవితా పురస్కారానికి 2022లో ముద్రితమైన వచన కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నారు. గెలుపొందిన సంపుటానికి రూ.7500/- బహుమతినందించనున్నారు. ఆసక్తి కలిగిన వారు మూడు ప్రతులను ఫిబ్రవరి 20 లోగా కె.వి. మేఘనాథ్ రెడ్డి, ఇం.నెం. 11/20/01, ఎన్జీఓస్ కాలనీ, పుత్తూరు, తిరుపతి - 517583 చిరునామాకు పంపవచ్చు. వివరాలకు 6300318230 నంబరు నందు సంప్రదించవచ్చు.

పాలమూరు సాహితి అవార్డుకు కవితా సంపుటాల ఆహ్వానం

తెలుగు సాహిత్యంలో ఉత్తమ వచన కవిత్వాన్ని ఆవిష్కరిస్తున్న కవులకు అందిస్తున్న పాలమూరు సాహితీ అవార్డులకు కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నారు. ఇందుకు 2022లో ముద్రితమైన వచన కవితా సంపుటాలను మూడేసి ప్రతులను డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, ఇ.నం. 8-5-38, టీచర్స్ కాలని, మహబూబ్ నగర్ - 509001, తెలంగాణ రాష్ట్రం చిరునామాకు జనవరి 31 లోగా పంపవచ్చు. ఉత్తమ వచన కవితా సంపుటికి రూ.5,116/- బహుమతిగా అందజేస్తారు. వివరాలకు 9032844017 నంబరు నందు సంప్రదించవచ్చు.

'అక్షరాల తోవ' కథల పోటీ విజేతలు

అక్షరాల తోవ 5వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కథల పోటీ విజేతలను ప్రకటించింది. ఉప్పలపు శేషనాథ్ (తోడు), కె.వి.సుమలత (నాన్‌సేఫ్టీ టచ్), విద్యాసాగర్ (తాతయ్యను చూడాలి) ముగ్గురు సమాన బహుమతులు అందుకోనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. వివరాలకు 9866645218, 9010972169, 9848277968 నంబర్ల నందు సంప్రదించవచ్చు.

'ధైర్యవచనా'నికి మద్దూరి పురస్కారం

కథలు, కవితలు రాస్తూ, సాహితీ విమర్శలు చేస్తూ, అనువాదాలు చేస్తూ నిత్యం సాహితీ సృజనలో మునిగి ఉండే గొప్ప మానవతావాది పి. శ్రీనివాస్ గౌడ్. ఆయనలో ఉద్యమకారుడూ ఉన్నాడు. ప్రపంచ సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ తెలుగు సాహిత్యాన్ని పరిపుష్టం చేస్తున్న వారిలో శ్రీనివాస్ గౌడ్ ఒకరు. బహుముఖంగా తన ప్రస్తావన కొనసాగిస్తున్న శ్రీనివాస్ గౌడ్ నుంచి వెలువడిన కవిత్వం ధైర్య వచనం.



2012 నుంచి 2020 వరకు రాసిన కవిత్వాన్ని ధైర్య వచనంలో చూస్తాము. సున్నితమైన భావ వ్యక్తీకరణతోనే పదు నైన భావజాలాన్ని పాఠకులకు చేరవేయడంలో కృతకృత్యుల య్యారని చెప్పవచ్చు. పుస్తకంలో 57 కవితలు ఉన్నాయి. ప్రతి కవిత దేనికదే ప్రత్యేకతను సంతరించుకుని వైవిధ్యతను చాటే పుస్తకంగా తప్పక నిలుస్తుంది. ఎక్కడా కఠినమైన పదాలు వాడకుండా, చెప్పాల్సిన అంశం నుంచి పక్కకు తొలగకుండా తన భావాలను వ్యక్తీక రించారు. సాధారణ పాఠకులు సైతం సునాయాసంగా చదువు కుంటూ వెళ్ళిపోవచ్చు. ఇక పుస్తకంలోని కవితలను పరిశీలిస్తే...

కవి ఎప్పుడూ బడుగూ బలహీన వర్గాల పక్షమే వహిం చినట్లు స్పష్టంగా అర్థమౌతుంది. అందుకే ఇలా కవిత్వ మయ్యారు. **"పుడకా పుడకా చేర్చి గూడల్లే పులుగల్లే... / మాటా మాటా కూడదీసుకొని/ గుండె శకలాలు ఒక్కొక్కటి చేరదీసుకొని.. / నాలో నేనే అనుకుంటా / నిర్మించూ... నిర్మించని..."**

వ్యవస్థలోని లోటుపాట్లపట్ల స్పష్టమైన అవగాహన ఉన్న కవి ఆయన. మనిషి మీద సంపూర్ణ నమ్మకం కూడా ఉంది. చాలాసార్లు వ్యవస్థ బలహీనపడి నప్పుడు మనుషులే దయా దీపాలుగా ఉద్భవిస్తారు. వారే దేశానికి ఆశాలతలంటారు కవి. కరోనా వచ్చి దేశం అల్లకల్లోలమై ప్రజలు పిట్టల్లా రాలుతున్న కాలం అది. పాలకులు చేష్టలుడిగి కలుగుల్లో దాక్కున్న కాలం కూడా అదే. అంతా స్తంభించిపోయింది. ఎటు చూసినా శూన్యం ఆవరించి ఉంది. ఆ సమయంలో ఎటూ దిక్కు తోచని వలస కార్మికులను వేగంగా చేర వేసే రవాణా వ్యవస్థ లేదు. ప్రాణాలు విడిస్తే సొంత గడ్డపైనే విడవాలనే ఒకేఒక ఆశతో వేలాది కిలోమీటర్లను నడుస్తూ సొంతూరి బాటపట్టారు వాళ్ళు. అటువంటి సమయంలో వారికి అండగా నిలబడి చేతనైన సాయం చేసిన నిజమైన మనుషులకోసం అందమైన కవితను సృష్టించారు.



"తలుపులు కిటికీలు హృదయాలు మూసుకొని / నగరాలు రోడ్డు మీదకు వదిలేస్తే.. / రెక్కలు కొట్టుకుంటూ / వలసపాట పాడుకుం టున్న ఐక్కుకూలిపక్షులకు/ దారిచూపే బాట లవుతారు బావుటాలవుతారు" శ్రామిక మధ్య తరగతి వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ వారి జీవితాల్లోని ఆవేదనను కవితాత్మకం చేస్తారు.

సహజతను ఎక్కడా కోల్పోకుండా అతి జాగ్రత్తగా సామాన్య మైన అక్షరాలలో ఒదిగిపోతారు. అవన్నీ ఉన్నతమైన భావాలను ప్రకటిస్తాయి. మనిషిని అంటుతీగలా అల్లుకొని నిలువెత్తు చెట్టులా నిలబెట్టేది సాహిత్యం మాత్రమేనని నమ్ముతారు శ్రీనివాస్‌గౌడ్.

"నమ్మకం సడలిపోయి/ మనిషి పదావు పడి కూలిపోయినప్పుడు/ నెర్రెలిచ్చిన కళ్ళలో/ ఒక ఓదార్పు చినుకు కోసం/ గుండెనంతా ఒక ఎదురుచూపు చేసి/ దారినిండా పరచి అలమటిస్తున్నప్పుడు/ అప్పుడు../ అప్పుడు../ అదొక రూపం వెతుక్కుంటుంది/ ఒక మనిషి రూపం తొడుక్కుం టుంది" అంటారు ధైర్యవచనం అనే టైటిల్ కవితలో. మనుషుల మధ్య అంతరాలన్నీ ఎక్కడో ఓ చోట అంతమవ్వాలని కోరుకుంటారు.



- నస్రీన్ ఖాన్
9652432981

"పాయలు పాయలుగా చెల్లాచెదురై/ చిందర వందరగా పారుతున్న/ చిరుపాయలన్నీ కలవాలి/ మట్టి చేతుల కలలు గెలవాలంటే / ఎక్కడెక్కడి పాయలన్నీ కలవాల్సిందే.." అంటూ తనలోని ఐక్యతా రాగాన్ని ప్రకటిస్తారు.

ఇలా మట్టి తత్వాన్ని అలవర్చుకుని, మనిషి తనాన్ని కలగనే ఈ కవి రాసిన ధైర్యవచనం సంపుటికి అంతే మట్టి వాసనను శ్వాసించిన మహాకవి మద్దూరి నగేష్ బాబు స్మారక కవితా పురస్కారం 2020 - 2022 కు గాను లభించింది. ఈ నెల 10వ తేదీన విజయవాడలోని ఠాగూర్ గ్రంథాలయంలో సాయంత్రం 5గంటలకు పురస్కారాన్ని అందుకోబోతున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్‌కు అభినందనలు. అలాగే ఇదే వేదికపై మరో ఐదు స్ఫూర్తి పురస్కార బహుమతులు అందు కోబోతున్న 'నెత్తుటి పాదాలు' - సరికొండ నరసింహరాజు, 'తిప్పుడు పొట్లం' - డా.గూటం స్వామి, 'ధిక్కార ఖడ్గం' -అవనిశ్రీ, 'ఒంటి రొమ్ము తల్లి' - అమూల్య చందు, 'మా నాయిన పాట' - సుంకర గోపాల్ కు శుభాకాంక్షలు.

(మహాకవి మద్దూరి నగేష్ బాబు స్మారక కవితా పురస్కారం అందుకుంటున్న సందర్భంగా..)



బీహార్ మధుబని చిత్రకళ

బీహార్ రాష్ట్రంలోని మైథిలి అనే ఒక కుగ్రామంలో ఉద్భవించింది 'మధుబని ఆర్ట్'. భారతీయ సంప్రదాయ కళారూపాలలో మధుబని ఆర్ట్ ఒకటి. ఈ కళ మైథిలి గ్రామం నుంచి పుట్టటం వల్ల దీనిని మైథిలి ఆర్ట్ అని కూడా పిలుస్తారు. ఈ పెయింటింగును 'మిథిలా పెయింటింగ్స్' అంటారు. గ్రామాల్లోని మహిళలు తమ మనసులోని ఆలోచనలను ఊహాలను గోడలపై చిత్రాలుగా గీస్తారు. పండుగలు, శుభకార్యాలు వంటి ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక ఇతివృత్తాలను ఎంచుకొని తమ కలలకు ప్రతీకలుగా చిత్రిస్తారు. మధుబని అంటే 'తేనె అడవి' అని అర్థం. మధుబని అనే పట్టణం బీహార్ రాష్ట్రంలోని దర్భంగా డివిజన్ పరిధిలో ఉంటుంది. ఈ కళలో సూర్యుడు, చంద్రుడు, తాబేళ్ళు, తామర పువ్వులు వంటి వాటిని చిహ్నాలుగా ఉపయోగిస్తారు. వీటికి వేసే రంగులు కూడా ప్రకృతి నుంచి సేకరించినవే వేస్తారు. మొక్కల నుంచి తీసుకున్న రంగులను గోడల మీద చిత్రాలకు వాడేవారు. మధుబని ఆర్ట్‌లో నెమలి బొమ్మ ఎలా అందాలు సంతరించుకుంటూందో చూద్దాం.

ఈ ఆర్ట్ మాత్రం మా అమ్మా వాళ్ళకు రాదు. కాబట్టి ఎవ్వరూ నేర్పలేదు. నేను పెద్దయ్యాకే ప్రయత్నించి చూశాను. నేను బీహార్‌లోని పాట్నా వెళ్ళాను గానీ అక్కడ క్రాఫ్ట్ షాపుకు వెళ్ళలేదు. నేను ఏ రాష్ట్రం వెళ్ళినా అక్కడి సంప్రదాయ జానపద చేతి కళాకారుల బొమ్మల్ని తెచ్చుకుంటాను. నాకదొక హాబీ. కానీ ఇక్కడెందుకు తెచ్చుకోలేదో గుర్తులేదు.

వీటిని గోడల మీద వేస్తారనుకున్నాం కదా! పూర్తి గోడను చీమంత ఖాళీ లేకుండా రేఖలతో రంగులతో నింపడం చాలా బాగుంటుంది. చిన్న చిన్న ఖాళీలలో రకరకాల రంగులు నింపడం వల్ల ఇందులో ఒక వింత అందం గోచరిస్తుంది. పూర్వకాలపు గోడల స్థానంలో కాన్వాసుగా పేపర్, వస్త్రం వచ్చి చేరాయి. కానీ ఇప్పుడు కూడా ఒక గోడకు మొత్తం ఇలా మధుబనితో చిత్రించుకుంటే చాలా అందంగా ఉంటుంది. ఇప్పుడు ఒక రూములోని మూడు గోడలు లేత రంగుల్లో మునిగి మరొక గోడ ముదురు రంగులో ముస్తాబవడం ఫ్యాషన్‌గా ఉంది. అందులో ముదురు రంగు వేసుకునే గోడకు ఈ మధుబనిని ప్రయత్నిస్తే చాలా బాగుంటుంది. సీతారామ కళ్యాణం ఘట్టాన్ని చిత్రించుకోవచ్చు. నేనిలా వేసుకున్నా మీరు మామూలు పెండ్లి ఘట్టాన్ని చిత్రించుకోవచ్చు. చాలా మంది హస్త కళాకారులు పెండ్లి ఘట్టాలను అద్భుతమైన 3డి బొమ్మలతో చిత్రిస్తున్నారు. పెండ్లి కూతురు, పెండ్లి కొడుకు, అతిథులు, పురోహితుడు, కుటుంబ సభ్యులు, పెండ్లి మండపం, అక్కడికి కావాల్సిన సామాన్లు ఎన్నో వెయ్య వలసి ఉంటుంది. అయితే సమయం తీసుకున్నా తయారయ్యాక దాని అందం ముందు మన శ్రమ బలాదూరవుతుంది. కొద్దిగా ప్రాక్టీసు అయ్యాక దీనిని ప్రయత్నించవచ్చు. పెద్ద కాన్వాసులో అందం ద్విగుణీకృతమవుతుంది.

నాట్య మయూరిని గీద్దాం



మొదటగా ఒక కార్డు బోర్డును తీసుకొని ఒక నెమలి బొమ్మను పెన్సిల్‌తో గీసుకోవాలి. మామూలుగా రేఖా చిత్రం గీసినట్టుగా కేవలం ఆకారం వెయ్యటం కాదు. నెమలి శరీరాన్ని మొత్తం గీతలతో, వంపులతో, సున్నాలతో నింపేలా గీయాలి. అంటే అడుగున ఉన్న తెల్ల పేపర్ ఎక్కువగా కనిపించకుండా ఉండాలి. ఒక విధంగా చెప్పాలంటే చేతి మీద వేసుకునే గోరింటాకు డిజైన్‌లాగా నింపాలి. ఇలా పూర్తిగా నింపిన తర్వాత రంగులు వేయటం మొదలు పెట్టాలి. ఒకవేళ పెయింటింగ్ బ్రష్‌తో కుదరకపోతే మొదటగా స్కెచ్‌పెన్నులతో ప్రయత్నించవచ్చు. దీనికి చుట్టూ బార్డర్ కూడా నిండుగా ఉండాలి. ఎక్కడా ఎక్కువ ఖాళీ కనిపించ కూడదు. నాక్కూడా ఇలా ఖాళీ కనిపించకుండా పేపర్ నింపేయడమంటే చాలా ఇష్టం. అందుకే నాకీ పెయింటింగ్ స్టైల్ నచ్చింది.

పెండ్లి సందడి




భారతీయ ఇతిహాసాలయిన రామాణ, భాగవతాల్లోని కొన్ని ఘట్టాలను ఈ పెయింటింగ్‌లో ఎంచుకుని వేస్తారు.

అందమైన పెయింటింగ్

మధుబనిలో తామర పూలు వేస్తారని చెప్పాను కదా. మన దేశ జాతీయ పుష్పం కమలాన్ని తయారు చేద్దాం. ఇది చాలా సింపుల్, పిల్లలు కూడా వేయవచ్చు. ఒక కార్డుబోర్డు మీద మొదటగా పెన్సిల్‌తో గీసుకోవాలి అనుకున్నాం కదా! రెండు తామర పువ్వులు, ఆకులు వేసుకుని మిగతా డిజైనంతా నింపితే సరిపోతుంది. గుండ్రటి నున్నటి తామర ఆకులు, ఎర్రగా విచ్చిన తామర పూలను వేసుకోవాలి. ఇంకా వాటి మధ్యలో ఆకులు, కొమ్మలున్న మొక్కల్ని వేసుకోవాలి. ఈ తామర పువ్వులో ఎక్కువగా నింపకుండా ఖాళీ వదిలాను. కొద్ది డిజైనును మాత్రమే వాడాను. రంగులు కూడా ఎక్కువ వేయలేదు. పెయింటింగ్‌ను సులభం చేయాలని మాత్రమే ఇలా చేశాను. ఇలా తయారయిన కార్డుబోర్డును ఫ్రేమ్ చేయించుకోవచ్చు. లేదా పేపర్ మీద గీస్తే గోడకు వేలాడదీసుకోవచ్చు.


బుద్ధుని ప్రతిమ



జాపదులు తమ వేళ్ళతోనూ, చెట్ల కొమ్మలతోనూ అగ్గి పుల్లలతోనూ వేసేవారు. ఈ కాలంలో ఈ పెయింటింగ్‌లను నిబ్ పెన్నులు, బ్రష్‌ల సాయంతో వేస్తున్నారు. నేనింత సంప్రదాయంగా కాకున్నా కొన్ని రకాల పెన్నులు, మార్కర్‌ల సాయంతో చిత్రించాను. ఈ మధ్య పెన్నుల్లో జెల్ పెన్నులు, ఫ్లోరోసెంట్ పెన్నులు, మెరుపుల పెన్నులు అంటూ ఎన్నో రకాల పెన్నులు దొరుకుతున్నాయి. ఇందులో భర్ని, కన్నీ, తాంత్రిక, గోడ్నా, కోహ్బర్ వంటి ప్రధానమైన శైలులున్నాయి. మిథిలాకళ ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచింది. మధుబనిలో బుద్ధుడి బొమ్మని ప్రయత్నిద్దాం. కండ్లు మూసుకుని ఉన్న బుద్ధుడి బొమ్మను వేద్దాం. కాకపోతే తపోదీక్షలో ఉన్న బుద్ధుడు కాదు. చాలా మామూలుగా ఉన్న బుద్ధ ప్రతిమ. ఇది కూడా సులభంగా వేయచ్చు. బుద్ధుని వెనక ఒక చెట్టును వేసుకోవాలి. నేను సారనాథ్ వెళ్ళినపుడు బుద్ధుడికి జ్ఞానోదయం కలిగించిన చెట్టు అంటూ చూపించారు. బౌద్ధమత పుణ్యక్షేత్రాలలో ప్రధానమైన నాలుగింటిలో ఇదొకటి.

రాధాకృష్ణులను చిత్రిద్దాం

ఏ సంప్రదాయ కళలోనైనా రాధాకృష్ణుల చిత్రాలు లేకుండా ఉండవు. ఇప్పుడు రాధాకృష్ణులను చిత్రిద్దాం. మధురానగరిలో, యమునా తీరాన బృందావనంలో రాధాకృష్ణుల్ని చిత్రించాలని ఎవరికి ఉండదు. నేను కూడా చెట్ల మధ్య నర్తించే రాధాకృష్ణుల్ని వేశాను. దీనిలో చెట్లకు ఆకులకు ఎక్కువ డిజైన్లు వేసి రాధాకృష్ణుల్ని మామూలుగా ఉంచాను. వారి దుస్తులకు మనోహరమైన రంగుల్ని అద్దాను. కండ్లకు ఇంపుగా నిండు రంగులను వాడితే ఎక్కువ అందం వస్తుంది. కృష్ణుని జన్మస్థలమని మధురను చూసినపుడు ఎంతో అద్భుతంగా అనిపించింది. కండ్లు చెదిరే వస్త్రాలంకరణలో రాధాకృష్ణులు దర్శనమిచ్చారు. రాధాకృష్ణుల చిత్రాలను రెండు మూడు చిత్రించాను. కృష్ణుడ్ని మాత్రం ఎన్నో చిత్రాలలో తయారుచేశాను.



- డాక్టర్ కందేపి రాణీప్రసాద్

హడావుడిగా తినేస్తున్నారా..?



చాలామంది ఏదో అర్జంటు పని ఉందన్నట్టు చాలా వేగంగా, తక్కువ సమయంలోనే భోజనం చేస్తుంటారు. దీనికి నిజంగానే తగినంత సమయం లేకపోవడం ఓ కారణమైతే వేగంగా తినే అలవాటు కూడా ఇలా చేయడానికి మరో కారణం అయి ఉండచ్చు. అయితే ఇలా చేయడం మన ఆరోగ్యానికి మంచిది కాదని చెబుతున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల మనం తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవకపోవడమే కాకుండా ఇతర సమస్యలకు సైతం కారణమవుతుందని వివరిస్తున్నారు. కాబట్టి ఆహారాన్ని పూర్తిగా నమిలి తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటి? అలా చేయకపోతే.. మనం ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందో చూద్దాం...

- మనం ఎంత తక్కువ సమయంలో ఆహారాన్ని తినడం పూర్తి చేస్తే అంత ఎక్కువగా బరువు పెరిగే అవకాశాలుంటాయి. అందుకే బరువు తగ్గాలనుకొనేవారికి నిపుణులు ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినమని సూచిస్తుంటారు. వేగంగా, నమలకుండా తినేయడం వల్ల సరిపడినంత ఆహారం తిన్నామన్న భావన కలగదు. దీంతో మనకు తెలియకుండానే ఎక్కువ తినేస్తాం. ఫలితంగా శరీర బరువు కూడా పెరిగిపోతుంది. అదే నిదానంగా.. ఆహారాన్ని బాగా నమిలి మింగడం ద్వారా అదనంగా ఆహారాన్ని తీసుకునే వీలుండదు. ఫలితంగా బరువు పెరిగే అవకాశం కూడా తక్కువే.
- ఆహారాన్ని బాగా నమిలి మింగడం వల్ల అది పూర్తిగా జీర్ణమై దానిలోని పోషకాలన్నీ శరీరానికి సక్రమంగా అందుతాయి. మన లాలాజలంలో ఆహారాన్ని జీర్ణం చేసే ఎంజైములు ఉంటాయి. అవి ఆహారంతో కలవడం వల్ల అది తక్కువ సమయంలోనే జీర్ణమైపోతుంది. అలాగే జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు ఎదురవకుండా ఉంటాయి. చాలా వేగంగా ఆహారాన్ని తీసుకొనేటప్పుడు దాన్ని సరిగ్గా నమిలే వీలుండదు. దీంతో అది జీర్ణమవడానికి చాలా ఎక్కువ సమయం పడుతుంది. కొన్ని సందర్భాల్లో ఆహారం పూర్తిగా జీర్ణం కాకపోవచ్చు కూడా. దీని కారణంగా శరీరానికి పోషకాలు సరిగ్గా అందవు. అలాగే ఇలాంటి సరిగ్గా నమలని ఆహారం కారణంగా జీర్ణాశయంలో హానికారక బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల కడుపుబ్బరంగా అనిపించడం, నొప్పి రావడం, మలబద్ధకం సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఆహారాన్ని బాగా నమిలి మింగడం మంచిది.
- మనం ఆహారాన్ని ఎంత ఎక్కువగా నమిలితే మన దంతాలకు అంత ఎక్కువగా మేలు జరుగుతుందంటున్నారు నిపుణులు. నమలడం వల్ల దవడలకు మంచి వ్యాయామం దొరుకుతుంది. ఆహారాన్ని నమిలేటప్పుడు వెలువడే లాలాజలం దంతాలకు హాని చేసే బ్యాక్టీరియాను నాశనం చేసి దంతక్షయాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా నమలడం వల్ల ఆహారం రుచిని ఆస్వాదించడానికి సైతం వీలు కలుగుతుంది.
- మనం తీసుకొనే ఆహారాన్ని బట్టి ఎంతసేపు నమలాలనే విషయం ఆధారపడి ఉంటుంది. పండ్లు, కూరగాయలు వంటి వాటిని ఐదు నుంచి పదిసార్లు నమిలితే సరిపోతుంది. అదే చికెన్, మటన్ వంటి వాటినైతే.. మరికాస్త ఎక్కువ సమయం నమలాల్సి ఉంటుంది. అలాగే ఆహారాన్ని నమిలే విధానం కూడా ముఖ్యమే. నెమ్మదిగా ఆహారం పూర్తిగా ద్రవరూపంలోకి మారేంత వరకూ నమలాలి. దాన్ని పూర్తిగా మింగిన తర్వాతే ఆ తర్వాత ముద్ద తినడం ప్రారంభించాలి.

మాస్టర్‌ప్లాన్‌పై.. మాట కూడా చెప్పలే..

(మొదటిపేజీ తరువాయి)

కలుపుకుని మున్సిపల్ అధికారులు కామారెడ్డి మాస్టర్‌ప్లాన్ ప్రతిపాదించారు. అయితే మాస్టర్‌ప్లాన్ రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం 2015లో ఇచ్చిన మార్గదర్శకాలకు, టౌన్ ప్లానింగ్ యాక్ట్-1920కు తిలోదకాలిస్తూ ఈ మాస్టర్‌ప్లాన్ రూపొందించినట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భాగస్వామ్య పక్షాలన్నింటినీ సంప్రదించి మాస్టర్‌ప్లాన్ రూపొందించాల్సి ఉన్నప్పటికీ.. కేవలం ఓ ప్రయివేటు కన్సల్టెంట్‌కు ఇచ్చి 'రియల్' భూమ్ లక్ష్యంగా ప్లాన్ రూపొందించినట్టు రైతులు విమర్శిస్తున్నారు. సాధారణంగా మాస్టర్ ప్లాన్ రీజినల్ డెవలప్‌మెంట్, జోనల్ డెవలప్‌మెంట్ ప్రణాళికలో ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటి? ఏమేమీ అభివృద్ధి చేయనుంది? ఏ ప్రాంతంలో ఏమీ నిర్మించనుంది? అనే ప్రతి విషయాన్ని ప్రజలకు స్పష్టంగా వివరించాల్సి ఉన్నప్పటికీ.. కామారెడ్డిలో అవేమీ జరగలేదు. పైగా ప్రజల అభ్యంతరాలను స్వీకరించలేదు. ఇదే ప్రస్తుతం పెద్ద ఉద్యమంగా మారింది. వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న రైతులకు.. వ్యవసాయ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్లాన్ రూపొందించడంపై అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. పైగా మాస్టర్‌ప్లాన్ ముసాయిదాను సైతం బాధిత(విలీన) గ్రామాల్లో ఎక్కడా ప్రదర్శించలేదు. కాగా, మ్యాప్‌తో పాటు ప్రజలకు అర్థం అయ్యే విధంగా ప్రణాళికలను స్థానిక భాషల్లో రాస్తూ బ్యానర్లు ఏర్పాటు చేయాలి. కానీ అది కూడా జరగలేదు. ముసాయిదా రూపొందించే సమయంలోనే అభ్యంతరాలను స్వీకరించి దానికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలి. అలాగే ముసాయిదా విడుదలయిన తర్వాత కూడా తుది ఆమోదానికి ముందు మళ్లీ అభ్యంతరాలు స్వీకరించాలి. ఆ అభ్యంతరాలపై బాధితులతో సంప్రదించాలి. అయితే కామారెడ్డి మాస్టర్‌ప్లాన్ ముసాయిదా మాత్రమేనని, మార్పులు చేర్పులు చేస్తామని జిల్లా కలెక్టర్‌తో పాటు అధికార పార్టీ నాయకులు అంటున్నారు. పైగా కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఇటీవల మీడియాతో మాట్లాడుతూ.. మాస్టర్‌ప్లాన్‌లో కన్సల్టెంట్ తప్పిదం చేసిందని ఆరోపించారు. అయితే తాము నెల రోజులుగా ఆందోళన చేస్తే ఈ విషయం ఎందుకు చెప్పలేదని రైతుల ప్రశ్నిస్తున్నారు. తమ దృష్టి మరల్చేందుకు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

11న మున్సిపల్ కార్యాలయం ముట్టడి..

మాస్టర్‌ప్లాన్ రద్దు చేసే వరకు ఉద్యమం ఆపబోమని రైతు కార్యాచరణ కమిటీ స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం భేటీ అయి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించింది. నేడు (సోమవారం) కౌన్సిలర్లకు వినతిపత్రాలు సమర్పించాలని, 11వ తేదీన మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టాలని నిర్ణయించింది.

నేడు హైకోర్టులో విచారణ?

కామారెడ్డి మాస్టర్‌ప్లాన్ వ్యతిరేకిస్తూ రామేశ్వర్‌పల్లిలోని సుమారు 40 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ సోమవారం(నేడు) విచారణకు వచ్చే అవకాశముంది. సహజ న్యాయానికి వ్యతిరేకంగా కనీసం తమ అభిప్రాయాలు, అభ్యంతరాలను స్వీకరించకుండా పిటిషనర్లకు సంబంధించిన 131, 129, 127 తదితర సర్వే నెంబర్లలోని వ్యవసాయ భూమిని ప్రతిపాదించినట్టు ఆరోపించారు.

ప్రభుత్వ భూముల్లో గ్రీన్, ఇండస్ట్రీ జోన్‌లు ఏర్పాటు చేయాలి - వెంకట్‌గౌడ్, కామారెడ్డి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

కామారెడ్డిలో ప్రభుత్వ భూములు వందల ఎకరాల్లో ఉన్నాయి. అలాగే అసైన్డ్ భూములు వందల ఎకరాలు అన్యాక్రాంతమవుతున్నాయి. ఇప్పటికే చాలా చోట్ల తారుమారు చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ నాయకులు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. అలాంటి భూముల్లో గ్రీన్, ఇండస్ట్రీజోన్లు ఏర్పాటు చేయాలి. వ్యవసాయ భూములను రైతుల వద్ద నుంచి తీసుకోవడం సరికాదు. కామారెడ్డి పట్టణానికి అనుకొని ఉన్న ఆల్కహాల్ ఫ్యాక్టరీ భూములు ఈ విధంగానే అన్యాక్రాంతమయ్యాయి. ఒకప్పుడు రైతుల నుంచి సర్కారు సేకరించి ఇప్పుడు ప్రయివేటు వ్యక్తులకు విక్రయిస్తోంది. సుమారు 80 ఎకరాల వరకు ఉంది. ఈ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. అలాగే మాస్టర్‌ప్లాన్‌లో ప్రతిపాదించిన రింగ్‌రోడ్డు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా ఏర్పాటు చేశారు. దీన్ని మార్చాలి.

రద్దు చేయాల్సిందే : తిరుపతిరెడ్డి మాసిరెడ్డి (అడ్లూర్ ఎల్లారెడ్డి)

కొత్త మాస్టర్‌ప్లాన్‌లో అడ్లూర్‌ఎల్లారెడ్డిలో ఇండస్ట్రియల్ జోన్‌లో ప్రతిపాదించారు. దీనివల్ల మా వ్యవసాయ భూములు కోల్పోవాల్సి వస్తుంది. మేం వ్యవసాయం చేసుకుని జీవించేవాళ్లం. మా భూములు కోల్పేతే మా బతుకుదెరువు ఎలా?

కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌లో ప్రతిపాదించిన వివరాలు

జోన్	ఎకరాలు
రెసిడెన్షియల్ జోన్-	6728
వాణిజ్య జోన్	551
పరిశ్రమల జోన్	1195
వాణిజ్య, పరిశ్రమల జోన్(మిక్స్‌డ్)	659
పబ్లిక్ సెమీ పబ్లిక్ జోన్	
ప్రభుత్వ కార్యాలయాలు	627
ఎడ్యూకేషన్ రీసెర్చ్	158
మెడికల్, హెల్త్	2.14
సామాజిక, సంస్కృతిక, మతపరమైన జోన్	23.8
శ్మశానవాటికలు	41
బఫర్ జోన్	250
రిక్రియేషనల్ (పార్క్‌లు, మైదానాలు)	41.34
రోడ్డు వెడల్పులు, ప్రస్తుత రోడ్లు	1428
మాస్టర్‌ప్లాన్‌లో కొత్త రోడ్లు	296
రైల్వే స్టేషన్ 85.57	
బస్ డిపో	55.37
ట్రక్ టెర్మినల్	43.51
చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు	770
అభివృద్ధికి అననుకూలమైన భూమి	1109
మొత్తం	15,209 ఎకరాలు

వణికిస్తున్న చలి

(మొదటిపేజీ తరువాయి)

మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. కొమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు)లో అత్యల్పంగా 4.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని తెలంగాణ రాష్ట్ర డెవలప్‌మెంట్, ప్రణాళికా సంస్థ(టీఎస్‌డీపీఎస్) తన నివేదికలో పేర్కొంది. ఈ ఏడాది ఇదే అత్యల్పం. రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 8.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. రాష్ట్రంలో 33 జిల్లాలకుగానూ 31 జిల్లాల్లో పలుప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 11 డిగ్రీల లోపే నమోదయ్యాయి. దీనినిబట్టే రాష్ట్రంలో చలితీవ్రత ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఉదయం 10 దాటినా చల్లని గాలులు వీస్తుండటంతో ఇంటి తలుపులు తీయలేని పరిస్థితి నెలకొంది. అనివార్యంగా ఉదయం పూట అవసరాలు, ఉద్యోగాల నిమిత్తం బయటకు వెళ్లే వారు చలితో వణికిపోతున్నారు. వృద్ధులు, చిన్నారులు, అస్తమా వ్యాధిగ్రస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సిర్పూర్(యు) (కొమ్రంభీమ్ ఆసిఫాబాద్)	- 4.7 డిగ్రీలు
కెరమెరి(కొమ్రంభీమ్ ఆసిఫాబాద్)	- 5.7 డిగ్రీలు
తిర్యాణి (కొమ్రంభీమ్ ఆసిఫాబాద్)	- 6.2 డిగ్రీలు
కవ్వాల పులుల అభయారణ్యం (మంచిర్యాల)	- 6.7 డిగ్రీలు
వాంకిడి(కొమ్రంభీమ్ ఆసిఫాబాద్)	- 7.1 డిగ్రీలు
బేల(ఆదిలాబాద్)	- 7.2 డిగ్రీలు
ర్యాలి(మంచిర్యాల)	- 7.2 డిగ్రీలు
శివంపేట(మెదక్)	- 7.2 డిగ్రీలు
బజార్‌హత్నూర్(ఆదిలాబాద్)	- 7.3 డిగ్రీలు
జన్నారం(మంచిర్యాల)	- 7.4 డిగ్రీలు

ఇంటి గోస

(మొదటిపేజీ తరువాయి)

చేతులెత్తేసిందని అర్థమవుతోంది.

పేదల ఆశలపై నీళ్లు

8ఏండ్లలో లక్ష్యాన్ని చేరుకోవటంలో కేంద్రం దారుణంగా విఫలమైందని గణాంకాలే చెబుతున్నాయి. దాంతో ఆవాస్ యోజన (గ్రామీణ) పథకం లక్ష్యాన్ని మార్చి 2024కు పొడగించారు. అలాగే ఆవాస్ యోజన (పట్టణ) పథకం లక్ష్యాన్ని డిసెంబర్ 2024కు పొడగిస్తూ గతంలో కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఎంతోమంది పేదల ఆశలపై కేంద్రం నీళ్లు చల్లింది. నిజానికి క్షేత్రస్థాయిలో ఉన్న డిమాండ్‌కు కేంద్రం ప్రకటించిన లక్ష్యానికి పొంతనలేదు. అయినప్పటికీ ఆ లక్ష్యాన్ని సైతం చేరుకోవటంలో కేంద్రం దారుణంగా విఫలమైంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఆవాస్ యోజన (గ్రామీణ)కు నిధులు మంజూరు చేస్తున్నారు.

రోజు కూలీ రూ.90

గ్రామీణ ప్రాంతాల్లో ఒక ఇంటి నిర్మాణానికి కేటాయించిన మొత్తం రూ.లక్షా 20 వేలు. కొండ ప్రాంతాల్లో ఇది రూ.లక్షా 30వేలు. ఇంటి నిర్మాణంలో పాలుపంచుకున్న కూలీలకు రోజు కూలీగా రూ.90 ఇవ్వాలని నిబంధనలు రూపొందించారు. ఒక యూనిట్‌కు అయ్యే ఖర్చును కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం భరించాల్సి ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో 90శాతం కేంద్రం, 10శాతం రాష్ట్రం తమ వాటాగా నిధులు విడుదల చేయాలి. ఇక ఆవాస్ యోజన (పట్టణ) పథకాన్ని గృహ నిర్మాణం, పట్టణ సంబంధాల శాఖ కింద అమలుజేస్తున్నారు. దీంట్లో మళ్లీ నాలుగు కేటగిరీలున్నాయి. 2011 సామాజిక, ఆర్థిక, కుల గణాంకాల్లో వెలువడ్డ వివరాల్ని పరిగణలోకి తీసుకొని ఆవాస్ యోజన పథకాన్ని కేంద్రం తెరపైకి తీసుకొచ్చింది.

2011-22 మధ్యకాలంలో దేశ జనాభా ఎంతో పెరిగింది. ఇండ్లు లేని పేదల సంఖ్య భారీగా ఉంది. మట్టి గోడలతో, రేకులతో ఏండ్లుగా కష్టాలు పడుతున్న పేద కుటుంబాలు ప్రభుత్వం తమకు ఏదైనా సాయం చేయకపోతుందా? అని ఎదురుచూస్తున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న డిమాండ్‌కు ప్రభుత్వం కడతామని ప్రకటించిన 2.94 కోట్ల ఇండ్లు ఏమాత్రమూ సరిపోదని, ప్రకటించిన వాటినీ సమయానికి పూర్తిచేయకపోవటం దారుణమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికితోడు అవినీతి, ఆశ్రిత పక్షపాతం ఆవాస్ యోజన పథకాన్ని దారుణంగా ప్రభావితం చేస్తోందన్న ఆరోపణలున్నాయి.

హిమాచల్ క్యాబినెట్ విస్తరణ

సిమ్లా : హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. మాజీ ముఖ్యమంత్రి వీరభద్ర సింగ్ కుమారుడు విక్రమాదిత్య సింగ్‌తో సహా మొత్తం ఏడుగురు ఎమ్మెల్యేలు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం రాజ్‌భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ కొత్తగా చేరిన మంత్రులతో ప్రమాణం చేయించారు. సోలన్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ధనిరామ్ షాండిల్ తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రా నుంచి చందర్ కుమార్, సిర్మౌర్ నుండి హర్షవర్ధన్ చౌహాన్, కిన్నౌర్‌నుండి జగత్‌సింగ్ నేగి, సిమ్లా నుంచి విక్రమాదిత్య సింగ్, అనిరుధ్ సింగ్, రోహిత్ ఠాకూర్ ఉన్నారు.

అలాగే సుందర్ సింగ్ ఠాకూర్, మోహన్‌లాల్ బ్రాక్తా, రామ్ కుమార్ చౌదరి, ఆశిష్ బుటైల్, కిషోరి లాల్, సంజయ్ అవస్తీలను ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శులుగా ప్రమాణ స్వీకారం చేశారు. శీతాకాల సమావేశాల సమయంలో ఢిల్లీకి వెళ్లిన సుఖు మూడు రోజులుగా పార్టీ సీనియర్ నేతలతో చర్చలు జరుపుతున్నారు. 68 మంది సభ్యులున్న సభలో కాంగ్రెస్‌కు మొత్తం 40 మంది శాసనసభ్యులు ఉన్నారు.

కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించండి

అగర్తలా : త్రిపుర రక్షణ కోసం రాజకీయ పోరాటానికి కార్మికులంతా సిద్ధం కావాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, ప్రజాస్వామ్య వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిజెపిని గద్దెదింపాలని అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యాన అగర్తలాలోని స్వామి వివేకానంద గ్రౌండ్‌లో ఆదివారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం తక్షణ అవసరమని అన్నారు. తప్పుడు వాగ్దానాలు, భారీగా డబ్బు కుమ్మరించడం, భద్రతా బలగాల మోహరింపు తదితరాలతో ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని చెప్పారు. బీజేపీ కుయుక్తులను తిప్పికొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అంతకుముందు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జితిన్ చౌదరి, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ మంత్రి మాణిక్ దేవ్, శంకర్ ప్రసాద్ దత్తా, పాంచాలి భట్టాచార్య తదితరులు ప్రసంగించారు.

బీజేపీ అరాచకాలను తిప్పికొడదాం

(మొదటిపేజీ తరువాయి)

చేయడం చాలా సంతోషంగా వుంది. మహిళా సమానత్వం కోసం పని చేస్తున్న వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులకు సేవలు అందించడం గర్వంగా అనిపిస్తుంది. బృ ందాకరత్, మాలినీ భట్టాచార్య, మరియం ధావలే వంటి గొప్ప నాయకులను కలవడం స్ఫూర్తి దాయకంగా వుంది.

- ప్రియాంక, తిరువనంతపురం ఎస్.ఎఫ్.ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్

ఏపీలో ఎమర్జెన్సీని మించి...

(మొదటిపేజీ తరువాయి)

నివాసంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. రెండున్నర గంటలకు పైగా వివిధ అంశాలపై చర్చించారు. తాజా గా ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 1 ద్వారా కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడాన్ని పవన్ తప్పుపట్టారు. ఈ ఘటనను పవన్‌కళ్యాణ్ ఖండించారు. అనంతరం ఇరువురు నేతలు ఉమ్మడిగా విలేకర్లతో మాట్లాడారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ కుప్పంలో ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరు, రాష్ట్రంలో వైసీపీ అరాచకాలపై చర్చించేందుకే చంద్రబాబు నాయుడిని కలిసినట్టు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తున్నదన్నారు. ప్రతిపక్షాల హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కుప్పంలో తన పర్యటనను అడ్డుకున్న వైసీపీ ప్రభుత్వం...అంతకుముందు వైజాగ్‌లో పవన్ కల్యాణ్‌ను అడ్డుకున్నారని అన్నారు. గుంటూరు జిల్లా ఆత్మకూరు, వైజాగ్, తిరుపతి పర్యటనలకు వెళ్లిన సమయంలో తనను గతంలో ఎలా అడ్డుకున్న విషయాన్ని తెలిపారు. రాజధాని ప్రాంతంలో రైతులకు సంఘీభావం తెలిపేందుకు వెళితే వైసీపీ కార్యకర్తలు దాడులు చేస్తే...వాటిని కూడా డీజీపీ నాడు సమర్థించారని అన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌పై ప్రశ్నిస్తే...పార్టీ కార్యాలయంపైనే దాడి చేశారని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

ఏపీలో బీఆర్ఎస్ ఎంట్రీపై...

ఏపీలో బీఆర్ఎస్ ప్రవేశంపై స్పందిస్తూ, తెలంగాణ వాదం వదిలేసి వస్తున్నారు కనుక తప్పులేదన్నారు. ఏ పార్టీలోకి అయినా చేరికలు సహజమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

మైలాన్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమలోని వేర్ హౌస్‌లో ఏపీలోని శ్రీకాకుళంకు చెందిన లోకేశ్వర్‌రావు(38) అసిస్టెంట్ మేనేజర్‌గా, పశ్చిమ బెంగాల్‌కి చెందిన పరితోష్ మెహతా(40), బీహార్‌కి చెందిన రంజిత్ కుమార్(27) కార్మికులుగా పనులు చేస్తున్నారు. అయితే ఆదివారం టెట్రా మిథైల్ డిసిలోక్సిన్ అనే రా మెటీరియల్ భద్రపరుస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. తీవ్ర గాయాల పాలైన వారిని వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. సమాచారం అందుకున్న అగ్నిమాపకసిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

కంటి వెలుగుపై రేపు మంత్రి తలసాని సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ నెల 10వ తేదీన సమావేశం కానున్నారు. 10న ఉదయం 11 గంటలకు జీహెచ్ఎంసీ కార్యాలయంలో జరిగే సమావేశంలో 18వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న కంటి వెలుగు-2 కార్యక్రమం నిర్వహణ, ఏర్పాట్లపై చర్చించనున్నారు. ఈ నెల 18 నుంచి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే శిబిరాలలో జరిపే ఉచిత కంటి పరీక్షలు, ఉచితంగా కండ్లద్దాల పంపిణీ గురించి విస్తృత ప్రచారం నిర్వహించడం, విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. కంటి వెలుగు-2 కార్యక్రమం నిర్వహణ కోసం హైదరాబాద్ జిల్లాలో 91 వార్డులలో 115 క్యాంప్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందుకుగాను 83 మంది వైద్యులకు, 115 మంది కంటి వైద్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రతి టీంలో కూడా ఒక డాక్టర్, ఒక కంటి వైద్యుడు, ఒక ఫార్మసిస్ట్, ఆశా వర్కర్‌లతో కలిపి 10 మంది ఉంటారు.

పేదల పాలిట పెన్నిధి సీఎంఆర్ఎఫ్

- కార్పొరేటర్ పవన్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజల పాలిట పెన్నిధి అని 12వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడి పల్లి గ్రామానికి చెందిన రాధ అనారోగ్యంతో బాధపడుతున్నాడనే విషయాన్ని మంత్రి సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకవెళ్లటంతో సీఎం సహాయ నిధి పథకం నుంచి రూ.13 వేలు మంజూరుచేశారు. మంత్రి ఆదేశం మేరకు కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా జంగయ్య కుమారుడు శ్రీకాంత్‌కు అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గాయాల శ్రీరాములు, నాయకులు వెంకటేష్, శివ, అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని పాదయాత్ర



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మునుగోడు నియోజకవర్గ ఆర్టీసీ కార్మికుల సమైక్య ఆధ్వర్యంలో మౌన పాదయాత్ర చేపట్టారు. యాత్ర ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్‌కు చేరుకున్న సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య, మండల కార్యదర్శి హరి సింగ్ నాయక్, వెంకన్న, కేతరాజు నరసింహ, బీటీసీ నాయకులు ప్రసాద్, శ్రీనివాస్ భాస్కర్, యాదగిరి, చందనలు పాదయాత్ర బృందానికి స్వాగతం పలుకుతూ పూలదండలతో వారిని సత్కరించారు. అనంతరం పాదయాత్రకు బృందం నాయకులు రాజిరెడ్డి, బీజేఎం రెడ్డి, యాదయ్య మండల కేంద్రంలోని ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఉపఎన్నికల్లో ఆర్టీసీ కార్మికులకు కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించి పే-స్కేల్‌లను అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ చొరవ తీసుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి

- నేడు ప్రగతి భవన్ ముట్టడి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



నవతెలంగాణ-బోడుప్పల్

అభ్యర్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్మెన్ శ్రీనివాస్ రావును బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే తన పదవి నుంచి తొలగించి, బోర్డును ప్రక్షాళన చేయాలని డిమాండ్ ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఉప్పల్ డిపో ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అన్వర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి పుట్ట లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ ఇటీవలి కాలంలో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో అనేక అవకతవకలు జరిగాయని అభ్యర్థులు అనేక రకాలుగా మానసిక వేదనకు గురౌతున్నారని అన్నారు. ప్రశ్నాపత్రంలో తప్పిదాలు వచ్చాయని తద్వారా లక్షలాది మంది అభ్యర్థుల జీవితాల్లో గందరగోళ పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈవెంట్స్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పెంచడం జరిగింది. పాత పద్ధతిలోనే కొనసాగించి, రన్నింగ్ లో అర్హత పొందిన అభ్యర్థులందరికీ మెయిన్స్ పరీక్షలకు అవకాశం కల్పించాలని కోరారు. ఇదే అంశంపై సోమవారం ప్రగతిభవన్ ముట్టడికి అన్ని విద్యార్థి యువజన సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ ముట్టడిలో అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 1600/800 పరుగు పందెంలో ఉతీర్ణత సాధించిన ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులందరికి మెయిన్స్ పరీక్ష అవకాశం కల్పించాలన్నారు. ప్రిలిమ్స్ ప్రాథమిక మల్టీపుల్ పరీక్షలో తప్పుగా వచ్చిన 7 ప్రశ్నలకు మార్కులు కలపాలని హైకోర్ట్ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయని పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మెన్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నబాబు, ఉపాధ్యక్షులు శివ, కార్యదర్శి రాష్ట్ర సమితి నాయకులు హరీష్ ,జిల్లా నాయకులు శ్రీహరి, దుర్గాప్రసాద్, జెక్క సాయి, నవీన్, అభిరెడ్డి, సునీల్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి

- మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి సూచించారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ పాఠశాల అవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిమ ఆస్పత్రి వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స కోసం ఎటువంటి చర్యలు తీసుకుంటే బావుంటుందో ముందే తెలుసుకునే వీలు ఉంటుందన్నారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో హృదయ సమస్యలతో ఎక్కువ మంది బాధపడుతున్నారని మనం తీసుకున్న ఆహారం, దిన చర్యలు మన గుండెపై ఎక్కువ ప్రభావం చూపిస్తున్నాయని అందుకోసం వివిధ రకాల వైద్య పరీక్షలు ఇక్కడ ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సుమారు రూ. 3వేలతో అయ్యే ఖర్చును ఈ వైద్య శిబిరంలో ఉచితంగా అందిస్తున్న ప్రతిమ హాస్పిటల్ యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంగారు బాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ చిగిరింత నరసింహారెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, బాలు నాయక్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుబాన్ యాదవ్, మహిళా అధ్యక్షులు అమృత నాయుడు, నాయకులు గట్టు బాలక్రిష్ణ, ఆవుల కృష్ణ, డాక్టర్ శ్వేత, డాక్టర్ కుతుబుద్దీన్, ఫరూక్ మార్కెటింగ్ మేనేజర్ విక్రమ్ గౌడ్, రాజ్ కుమార్ యాదవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్య యాదవ్



నవతెలంగాణ-ఘట్‌కేసర్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని 18వ వార్డు కరీంగుడా రోడ్డు ఇరుప్రక్కల పేరుకుపోయిన చెత్తను పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక పక్క పారిశుధ్య కార్మికులు రోడ్డుపై చెత్త లేకుండా శుభ్రం చేస్తూ ఉంటే మరోపక్క కొంత మంది గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో నుంచి చెత్త తెచ్చి రోడ్ల పైన ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నారన్నారు. దీంతో చెత్త పై ఈగలు పేరుకుపోయి, కుక్కలు, పందులు రోడ్లపై ఉన్న చెత్తను చిందరవందర చేస్తూ రోడ్లు కాలనీలను చెత్తమయంగా మారుతున్నాయన్నారు. ప్రభుత్వం ఒక పక్క ఆరోగ్యం పట్ల కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పిన కొంత మంది ప్రజలు దానికి విరుద్ధంగా సమాజానికి కీడు చేసే విధంగా మారుతున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుతాడి రవీందర్, శానిటేషన్ సూపర్‌వైజర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

11న ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-సరూర్‌నగర్

భోగి, సంక్రాంతి సంబురాల్లో భాగంగా కొత్తపేటలోని పీవీటీ మార్కెట్‌లో ఈనెల 11వ తేదీన ముగ్గుల పోటీలు నిర్వహించనునట్లు మర్చంట్ కమిటీ అధ్యక్షులు కైరం కొండ ధనుంజయ తెలిపారు. ఆదివారం పీవీటీ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో పాల్గొని గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. శ్రీకృషి మహిళా సంఘం రేణుక రెడ్డి, జ్యోతి, శశికళ, సీత, మంజుల సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో పాల్గొనాలనుకునే వారు 9291758351, 984838 9182 నెంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీవీటీ మార్కెట్ మర్చంట్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి భువనగిరి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి తడక కృష్ణ, కోశాధికారి చెరుకు బిక్షపతి, డైరెక్టర్స్ ప్రసాద్ కుమార్ ,సురేష్, రెడ్డయ్య, పోచయ్య, రాజేంద్రప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో రంగవల్లుల జాతర

- తెలుగు బుక్ రికార్డులో పీర్జాదిగూడ మెగా ముగ్గుల పోటీకి చోటు
- మేయర్, పాలకవర్గ సభ్యులకు సర్టిఫికెట్ ప్రదానం



నవతెలంగాణ-బోడుప్పల్

రంగవల్లుల పోటీల్లో వేలాది మహిళలు పాల్గొని తమకు ఇష్టమైన ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన రంగవల్లుల పోటీల వాతావరణం వారం రోజుల ముందుగానే సంక్రాంతి సంబరాలను తీసుకువచ్చిందా అన్నట్లుగా తలపించింది. వేల సంఖ్యలో మహిళలు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలు, తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పీర్జాదిగూడలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ముగ్గులుగా పరిచారు. మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని వారం రోజుల నుంచి పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ఏవీ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించిన స్థలంలో మెగా ముగ్గుల పోటీకి ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం 9 గంటల నుంచే వేల సంఖ్యలో తరలివచ్చిన మహిళలు ఏక కాలంలో ఒకే వేదికపై సుమారు 2,500 పైచిలకు ముగ్గులు వేయడంతో తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మెగా ముగ్గుల పోటీ-2023కి చోటు లభించింది. మేయర్ జక్క వెంకట్ రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ సంగిశెట్టి సత్యనారాయణ సర్టిఫికెట్, ట్రోఫీ, మెడల్‌ను ప్రదానం చేశారు. అంతకుముందు మేయర్ జక్క వెంకట్ రెడ్డి తన సహచర కార్పొరేటర్లతో కలిసి మెగా ముగ్గుల పోటీని ప్రారంభించి ఆడపడుచులు వేసిన ముగ్గులను స్వయంగా పరిశీలించారు. ముగ్గుల పోటీల వద్దకు వచ్చిన చిన్నారులు గాలి పటాలను ఎగురవేస్తూ సందడి చేశారు.

మహిళలను ఏకం చేయడానికే: మేయర్

నేడు ఇంత గొప్పగా జరుపుకుంటున్న ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహిళలను ఏకం చేయడానికేనని మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆడ బిడ్డలందరూ ఒక వేడుకలా సంక్రాంతి సంబురాలను ముందుస్తుగా జరుపుకోవాలనే సంకల్పంతో కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా ముగ్గుల పోటీని నిర్వహించామని చెప్పారు. కార్పొరేషన్ పరిధిలో అమలు జరుగుతున్న కార్యక్రమాలతో పీర్జాదిగూడకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు. మహిళలు అనేక సందేశాత్మక ముగ్గులు వేసి కార్పొరేషన్ కీర్తిని పెంచారన్నారు. ప్లాస్టిక్ ఫ్రీ ఈవెంట్ లాగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ పర్యవేక్షకులకు అందిస్తామని తెలిపారు. త్వరలోనే పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో వంద పైచిలుకు స్ట్రీట్ వెండింగ్ జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు మేయర్ ప్రకటించారు. రైతు బజార్‌ను కూడా త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. మున్ముందు కూడా ఇదే స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని, ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందించారు. వారం రోజుల నుంచి అహర్నిశలు శ్రమించిన మున్సిపల్ కమిషనర్ డా.పి.రామకృష్ణ రావుతో పాటు జడ్జిలుగా వ్యవహరించిన ఉపాధ్యాయులకు, మున్సిపల్ అధికారలకు, శానిటేషన్ సిబ్బందికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రముక గాయకులు, రచయిత మానుకోట ప్రసాద్, కవి కొదారి శ్రీను ఆధ్వర్యంలో కళాకారులు ఆట, పాటలతో ఉర్రూతలూగించారు. తెలంగాణ ఉద్యమ పాటలతో పాటు సంక్రాంతి పండుగ పాటలు, సమాజంలో మహిళల పాత్రపై పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్, కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి, బొడిగే స్వాతి కృష్ణగౌడ్, మాడుగుల చంద్రాకళ చంద్రారెడ్డి, లేతాకుల మాధవి రఘుపతిరెడ్డి, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి, అమర్ సింగ్, కమిషనర్ డా.పి.రామకృష్ణ రావు, ఏసీపీ నరేష్ రెడ్డి, మేడిపల్లి సీఐ గోవర్ధనగిరి, ట్రాఫిక్ సీఐ మక్బూల్ జానీ తదితరులు పాల్గొన్నారు.



సేవా గుణాన్ని కలిగి ఉండాలి

- ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్



నవతెలంగాణ-సరూర్‌నగర్

ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండి సంపాదించిన సంపాదనలో కొంత భాగం సమాజసేవకు వినియోగించాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ సూచించారు. ఆదివారం ఆర్కేపురంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కనెక్ట్ సుప్రీం అధ్యక్షుడు మంచుకొండ సురేంద్ర గుప్తా ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులకు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, తెలంగాణ స్టేట్ టూరిజం శాఖ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కనెక్ట్ సుప్రీం చేస్తున్న సేవలు ఎంతో గొప్పవి అని కొనియాడారు. రాబోయే రోజుల్లో పేద ప్రజలను ఆదుకోవడంలో సేవలు మరింత విస్తృత పరచాలని అన్నారు. కార్యక్రమంలో ఇమ్మడి రమేష్, కర్నాటి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజయ్య గుప్తా పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే అవసరం



నవతెలంగాణ-ఘట్‌కేసర్

ఆత్మ రకణ కోసం విద్యార్థినీ విద్యార్థులకు కరాటే ఎంతో అవసరమని కరాటే మాస్టర్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ గోవింద్ నాయక్ అన్నారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో షోటోకన్ కరాటే డోజో నందు పిల్లలకు క్యూ లెవెల్ కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ఈ బెల్ట్ టెస్ట్‌లో మొత్తం 100 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో నాగరాజు, సాయి కిరణ్, అక్షయ్ కుమార్, అజిత్ అవనీస్ బ్లాక్ బెల్ట్ అందుకున్నారు. ఈసందర్భంగా గుగులోత్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ కరాటే ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని సూచించారు. కరాటే ఆత్మ రక్షణతో పాటు పిల్లలకి చదువులో ఏకాగ్రతను, ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుందన్నారు. సమాజంలో జరిగే అరాచకాల నుంచి తమకు తాము రక్షించుకోవడానికి కరాటే యుద్ధ విద్యను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరాటేను పాఠ్యాంశంలో చేర్పించవలసిన బాధ్యత ఎంతైనా ఉన్నదన్నారు.

దోమల నివారణకు తగిన చర్యలు

- మున్సిపల్ చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి



నవతెలంగాణ-ఘట్‌కేసర్

మున్సిపల్‌లో దోమల నివారణ చర్యలకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజీగూడా మిరలం కుంట, బాందం కుంటలలో దోమల నివారణ చర్యలో భాగంగా ఆయిల్ బాల్స్ వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తడిపొడి హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ బండిలోనే వేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ రెడ్యా నాయక, శానిటరీ వర్క్ ఇన్‌స్పెక్టర్ శివా రెడ్డి, నాయకులు పోచారం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, జితేందర్ నాయక్, సూపర్‌వైజర్ గాంధారి అశోక్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి'



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపులు శాసించే స్థాయికి ఎదగాలని మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మణికొండ వేంకటేశ్వరరావు, తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం ఎం.కన్వెన్షన్ హాల్‌లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపులు సంఘటితంగా ఉంటూ తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. మున్నూరు కాపు కులస్తులకు నిరంతరం అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తీన్మార్ మల్లన్న తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు శాసించే స్థాయికి ఎదగాలన్నారు. అందుకోసం తనవంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి రూ.2 లక్షలు విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో కొట్ల శంకర్, ఎడ్ల రవికుమార్, గాదే సత్యనారాయణ, కొండూరు వినోద్, గుజ్జ రమేష్, సంకూరి మురళి, అధ్యక్షుడు మామిడి వెంకటేష్, ఉదయగిరి సుధాకర్, మట్టి బాలరాజు, లక్కకుల సంజీవ, తునికి కోటయ్య, పోతంశెట్టి భరత్, బల్లేపు చంద్రశేఖర్, పాశం సత్తయ్య, ఎం.ఎల్లయ్య పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-నాగోల్

నాగోల్ డివిజన్‌లోని ఫతుల్లాగూడలో మంజూరైన బస్తీ దవాఖాన నిర్మాణ స్థలాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఉప్పల్ ఏఆర్ఓ గౌతమ్‌తో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫతుల్లాగూడలో సర్వేనెంబర్ 58లో బస్తీ దవాఖాన నిర్మాణాన్ని ప్రారంభించగా.. ఆ స్థలం తమదని కొంతమంది ప్రయివేట్ వ్యక్తులు కోర్టుకు వెళ్లారని వారితో మాట్లాడటం జరిగిందని తెలిపారు. ఫతుల్లా గూడా బస్తీలో నిరుపేద కుటుంబాలు అధికంగా ఉన్నాయని, ప్రజా అవసరాల కోసం కేసు విరమించుకొని స్థలాన్ని ఇవ్వాలని కోరడంతో వారు దానికి సమ్మతించి 300 గజాల స్థలం ఇవ్వడానికి ముందుకు వచ్చారని చెప్పారు. దీంతో రెవెన్యూ అధికారులతో కలిసి బస్తీ దవాఖాన కోసం హద్దులు నిర్ణయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నట్లయితే వివిధ ఆరోగ్య చికిత్సల కోసం పరీక్షలు చేసుకోవడానికి దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ బస్తీ లోనే చేసుకోవచ్చని ఎమ్మెల్యే వివరించారు. బస్తీ దవాఖాన నిర్మాణంలో అధికారులకు తగిన సహాయ సహకారాలను అందిస్తూ పూర్తిచేసుకుని త్వరలో ప్రారంభించుకుందామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, సుర్వి రాజ్ గౌడ్, కవిత, తూర్పాటి కృష్ణ, రాఘవాచారి, మరియమ్మ, విజయ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు





నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ నందీహిల్స్ కాలనీ ఫేజ్-1 కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో దాదాపు 100 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతి హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందించారు. రోజు వంటింటికి, ఆఫీస్, ఉద్యోగానికే పరిమితం కాకుండా కొంత మానసిక ఉల్లాసం ఉండేందుకు ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, నాగేష్ యాదవ్, దుర్గయ్య, జగన్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



నాగారం మున్సిపాల్టీ 15వ వార్డులో కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ఎంతగానో అలరించాయి. కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం మొదటి బహుమతికి రూ. 5000, రెండో బహుమతికి రూ. 3000 మూడో బహుమతికి రూ.1500 చొప్పున విజేత లకు కౌన్సిలర్ అందజేశారు. పోటీలో పాల్గొన్న మహిళల కుతన వంతు సహాయంగా జాయ్ అలుక్స్ జ్యూవెలరీ వారు ముగ్గురికి షీల్డ్, వాటర్ బాటిళ్లను అందజేశారు. మాజీ ఎంపీపీ స్వప్న, కో ఆప్షన్ మెంబర్ షఫీ, సెబాస్టియన్, కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సెక్రెటరీ శ్రావణ్, కాలనీ అసోసియేషన్ మెంబర్‌లు కాలనీవాసులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బేగంపేట్



విశ్వకర్మ భవన్‌లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు గోపాలపురం ప్రకాష్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాము ముగ్గుల పోటీలు నిర్వహించామని.. స్వచ్ఛంద కార్యక్రమాలతో పాటు ఇటువంటి పోటీలు నిర్వహించడంలో విశ్వకర్మ సంఘం ఎప్పుడు ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి శ్రీవాణి రెండో బహుమతి సాయి ప్రియ, మూడో బహుమతి జోష్ణలు గెలుచుకోగా వారికి బహుమతులను అందజేశారు. ప్రధాన కార్యదర్శి భాస్కరాచారి, ఉపాధ్యక్షులు కటకం చక్రపాణి, కోశాధికారి బోనాల శ్రీనివాసచారి, సాంఘిక సంక్షేమ శాఖ చైర్మెన్ వీరాచారి, అనేకమంది విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగం కార్మికులకు

సంఘటితరంగం ఉద్యోగులు గొంతుక కావాలి

- ఏఐబీఈఏ 6వ 'మహిళా సదస్సు'లో ఎఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జీత్ కౌర్

నవతెలంగాణ-అంబర్‌పేట



అసంఘటిత రంగంలో ఉన్న మహిళా కార్మికుల సమస్యలకు సంఘటిత రంగంలో ఉన్న మహిళా ఉద్యోగులు, కార్మికుల శక్తి ఒక గొంతుకగా ఉండాలని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ అన్నారు. దేశంలో ఉన్న మహిళా ఉద్యోగులు, కార్మికులలో 93 శాతం మందికి నేటికీ భద్రతలేదని, ఎలాంటి కార్మిక చట్టాలు అమలు కావడంలేదని, ప్రసూతి లబ్ది, కనీస వేతనాలు, సామాజిక భద్రత కూడా లేవని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి కార్మికులందరి తరపున సంఘటిత రంగంలోని మహిళా ఉద్యోగులు, కార్మికులు పోరాడాలన్నారు. ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ) 6వ 'మహిళా సదస్సు' ఆదివారం హైదరాబాద్ మున్నూరుకాపు సంఘం ఆడిటోరియంలో జరిగింది. అమర్ జీత్ కౌర్ సదస్సును ప్రారంభించగా, ముఖ్య అతిథిగా ఏఐబీఇఏ మహిళా విభాగం కన్వీనర్ లలిత జోషి పాల్గొన్నారు. ఏఐబీఇఏ ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటాచలం ప్రధానోపన్యాసం చేశారు. అత్యుత్తమ ప్రతిభావంతురాలు కెతావత్ మౌనిక గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సదస్సుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఎపీటీఎస్ మహిళా విభాగం చైర్ పర్సన్ సిహెచ్.మీనాక్షి అధ్యక్షత వహించగా ఏఐబీఇఏ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు, ఎపీటీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రవీంద్రనాథ్, సంయుక్త ప్రధాన కార్యదర్శి పి.వి.కృష్ణారావు ఎపీటీఎస్ కన్వీనర్ జి.పద్మ పాల్గొన్నారు. అమర్ జీత్‌కౌర్ ప్రారంభోపన్యాసం చేస్తూ దేశంలో ఉన్న మొత్తం కార్మికులు, ఉద్యోగులలో మహిళలు కేవలం 25 శాతం మాత్రమేనని, వారిలో ప్రభుత్వ శాఖలు, సంస్థలు, బ్యాంకులలో అన్ని రకాల సదుపాయాలు కలిగిన వారు కేవలం 7 శాతం మాత్రమేనని వివరించారు. మహిళా శక్తి చాలా గొప్పదని, దానిని కేవలం యూనియన్ పరిమితం కాకుండా దేశంలోని ప్రజలందరి హక్కులు, ప్రయోజనాల కోసం ఉపయోగించాలన్నారు. మారుతున్న పరిస్థితులు, విధానాలకు అనుగుణంగా మహిళా ఉద్యోగులు, కార్మికులు సమస్యలపై సమగ్ర ఆలోచనతో ముందుకు వెళ్లాలన్నారు. చట్టసభల్లో మూడవ వంతు రిజర్వేషన్ కోసం సీపీఐ అగ్ర నాయకురాలు గీతా ముఖర్జీ తన తుది శ్వాస వరకు పోరాడారని, మహిళా ఉద్యమానికి ఆమె ఒక చుక్కానిగా నిలిచారని అమర్ జీత్ కౌర్ కొనియాడారు. ప్రస్తుతం దేశంలో సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బ్యాంకింగ్ రంగాన్ని బలహీనపరచడం ద్వారా ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. మోడీ ప్రభుత్వ తిరోగమన చర్యలను సంఘటితంగా ఎదుర్కొనేందుకు ఎఐటీయూసీ, ఏఐబీఇఏ నిరంతరం తమ పోరాటాన్ని కొనసాగిస్తాయని, అందుకు మహిళా శక్తి కూడా కలిసిరావాలన్నారు. మహిళా ఉద్యోగులు, కార్మికుల పట్ల లింగ వివక్షత, సమాజంలో మహిళలపై లైంగికదాడులు, హింసకు వ్యతిరేకంగా కూడా ఉద్యమించాలని ఆమె అన్నారు. సిహెచ్. వెంకటాచలం ప్రసంగిస్తూ పురుషాధిక్య సమాజంలో మహిళా ఉద్యోగులు విధులకు సరిగా రారని, వారిని నియమించవద్దనే పరిస్థితి నుంచి ప్రస్తుతం బ్యాంకులలో మహిళా ఉద్యోగులే సమర్ధవంతంగా పనిచేస్తున్నారే పరిస్థితికి చేరుకోవడం గర్వకారణమన్నారు. బ్యాంకింగ్ రంగంలో జరుగుతున్న పరిణామాలు, ప్రభుత్వ వైఖరిపై ఉద్యోగులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు పెంచాలని తదితర డిమాండ్లను తమ తదుపరి వేతన ఒప్పంద చర్చల్లో పొందుపర్చనున్నట్లు ఆయన వెల్లడించారు. లలితా జోషి మాట్లాడుతూ దేశంలో ప్రయివేటు రంగంలో అనేక బ్యాంకులు ఉండగా మోడీ ప్రభుత్వం జాతీయ బ్యాంకులను ప్రయివేటీకరించేందుకు ఎందుకు ఆలోచిస్తున్నదో అర్థం కావడం లేదన్నారు. మహిళలకు గౌరవం మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని, తల్లికి, చెల్లికి, అమ్మమ్మకు ఎలాంటి గౌరవమర్యాదలు ఇవ్వాలనే విషయాలను మన కుటుంబ సభ్యులకు తెలియజేయడం ద్వారా సమాజంలో కూడా మార్పును సాధించగలమన్నారు.

ఊరెళ్లొచ్చే సరికి.. ఇంట్లో చోరీ

- 4 తులాల బంగారు ఆభరణాలు అపహరణ

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఊరెళ్లి వచ్చేసరికి తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ మధుకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... దమ్మాయిగూడ పరిధిలోని ఆర్వీ ఎనోవ్ దివాకర్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఈ నెల 2న అతను ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలో శుభకార్యం ఉందని కుటుంబసభ్యులతో కలిసి వెళ్ళాడు. ఆదివారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు పగుల గొట్టి ఉన్నాయి. బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు కనిపించలేదు. అలాగే బట్టలను చిందరవందరగా ఉన్నాయి. వెంటనే వారు జవహర్ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్‌టీం సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సుమారు నాలుగున్నర తులాల బంగారం దొంగలించినట్టు పోలీసులు తెలిపారు.

సీఎం కేసీఆర్ పాలన అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట



ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా ఉందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మంత్రి వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో 46 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచు పెండ్లికి లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని లబ్దిపొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు హేమలత, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్‌లు నామన శేషుకుమారి, అత్తిలి అరుణ, ఆకుల రూప, సికింద్రాబాద్ తహసిల్దార్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం ద్వారానే సమాజంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాం

- టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే మనం నేడు సమాజంలో స్వేచ్ఛగా జీవిస్తున్నామని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గత 48 వారాల నుంచి జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 48వ వారం ఆదివారం కీసర చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనం ఈరోజు దేశంలో సమానత్వం, స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నామంటే అది డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానేనని అన్నారు. దేశంలో కులాలు, మతాలు అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వంతో బతికేలాగా, ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ద్వారా ఉద్యోగాలు, పదవులు లభించేలా కషి చేశారని, వారి రాజ్యాంగం ద్వారానే భారతదేశం నేడు లౌకిక రాజ్యంగా వర్ధిల్లుతుందని తెలిపారు. నేటి యువత కూడా వారి ఆశయాలను కొనసాగించి దేశాన్ని అగ్రస్థానంలో నిలపడం కోసం తమ వంతు కషి చేయాలని పేర్కొన్నారు. యువత రాజకీయాలకు దూరంగా ఉండవద్దని, వారు రాజకీయాల్లోకి వచ్చి నేటి కుల, మత, ధన రాజకీయాలను పారద్రోలాలని పిలుపునిచ్చారు. అందుకు తన వంతుగా యువతకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తానని, ఇది రాజకీయాలకు అతీతంగా ఉంటుందని తెలిపారు.కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి దాయర శ్రీనివాస్, జర్నలిస్ట్ కర్రె గణేష్, గోధుమ కుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జుపల్లి రవీందర్, రామిడి విన య్ రెడ్డి , బక్కని నర్సింగ్ రావు, కీసర మండలంలోని అంబోద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఆరోగ్య శిబిరాలు ప్రజలకు మేలు

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఉచిత ఆరోగ్య శిబిరాలు పేదల ఆరోగ్యానికి మేలు చేస్తాయని కార్పొరేటర్ శారదా మనోదర్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వేచ్ఛ వేదిక సొసైటీ డైరెక్టర్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో సంతోష్ నగర్ 9వ డివిజన్‌లో మెగా ఉచిత ఆరోగ్య రక్త పరీక్ష శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, పేదలకు ఎప్పటికి అండగా ఉంటామని తెలియజేశారు, ఇప్పటికి తమ డివిజన్ పరిధిలో ఉచిత ఆరోగ్య శిబిరాలను నాలుగోవ దఫా నిర్వహించారని అభినందనలు తెలియజేశారు, స్వేచ్ఛ వేదిక సోషల్ డైరెక్టర్ రాజు యాదవ్ చేస్తున్న సేవ, సామాజిక కార్యక్రమాలను కొనియాడారు. ఈ ఆరోగ్య శిబిరంలో వంద మందికి పైగా రక్తపరీక్షలు చేయించుకున్నవారికి రిపోర్టులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ వేదిక సొసైటీ కోఆర్డినేటర్‌లు చరణ్, ఇస్మాయిల్, రాకేష్, రాజు, శరణ్, ముత్తు ల్యాబ్ టెక్నీషియన్‌లు సుజిత్, వెంకటేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

- ఇస్మాయిల్ ఖాన్ గూడా మాజీ సర్పంచ్ గొంగళ్ల స్వామి

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

భూకబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఇస్మాయిల్‌ఖాన్ గూడా మాజీ సర్పంచ్ గొంగళ్ల స్వామి డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ కీసర మండలం రాంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 206 లో ఒక ఎకరా ఎనిమిది గుంటల భూమిని 1990లో తన భార్య గొంగళ్ల మణెమ్మ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. అట్టి భూమిలోప్లాట్లుగా విభజించి కొన్ని ప్లాట్లను విక్రయించడం జరిగిందన్నారు. ఇక మిగిలిన ప్లాట్లు తన స్వాధీనంలో ఉన్నాయని తెలిపారు. అయితే ఈ మధ్య తన సర్వే నెంబర్ 206 తూర్పు సైడ్ ఉన్న పట్టాదారులు సర్వేనెంబర్ 205లో ఒక ఎకరా 20 గుంటలు రోడ్డు కలుపుకొని ఉన్న గొంగళ్ల సాయిలు వారి తమ్ముళ్లు, వారి కుమారులు వచ్చి తన భూమిలోని ఒక బోర్డులో పేర్లు రాసుకుని ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ విషయంపై తాను ప్రశ్నించగా వారి సర్వే నంబర్ 205 ఇక్కడ వరకు ఉన్నట్టు.. తన 206లో టీ పన్ను సర్వే చేయించుకోవాలని తనతో అన్నారన్నారు. తాను, తన భార్య మణెమ్మ సర్వే కోసం దరఖాస్తు పెట్టుకోగా కీసర తాసిల్దార్ నుంచి మండల సర్వే య ర్ ను పంపించారని పేర్కొన్నారు. గత ఏడాది 9వ నెలలో 14 తారీఖున , ఈనెల 6న కీసర మండల సర్వేయర్ సర్వే నెంబరు 206 లో టీ పన్ను కొలతలు చేస్తుండగా సర్వేనెంబర్ 205కు సంబంధించిన పట్టాదారులు గొంగళ్ల సాయిలు తండ్రి సత్యనారాయణ, వారి తమ్ముళ్లు, వారి కుమారులు వచ్చి మండల సర్వేయర్ ను తమను బూతులు తిడుతూ సర్వే పూర్తి చేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఇది చట్ట విరుద్ధమని, తగిన శిక్ష తప్పదని హెచ్చరించారు. సర్వే నెంబర్ 206,203 లో వారే భూకబ్జా దారులుగా చేస్తున్నారని తాను దీనిని నిరూపిస్తానని తెలియజేశారు.

సర్వేనెంబర్ 205కు 2004 , 2014లో వారు టీ పన్ను పెట్టుకున్నప్పుడు తాను వారికి సహకరించడం జరిగిందన్నారు. సర్వే నెంబర్ 206లో రిజిస్ట్రేషన్ ప్లాట్ వద్ద సర్వే నంబర్ 205 పట్టాదారులు గొంగళ్ల సాయిలు వారి తమ్ముళ్లు వారి కుమారులు అలజడి సష్టిస్తూ తమను కబ్జాదారులుగా పత్రికలో రాయించడం సరైనది కాదన్నారు. దానిలో నిజం లేదన్నారు. తప్పుడు ప్రకటన వారు రాతపూర్వకంగా ఒప్పుకుంటే క్షమిస్తానన్నారు. లేనిచో పరువు నష్టం కింద న్యాయస్థానానికి వెళ్తానన్నారు.

ఘనంగా జైన కుటుంబం దీక్షా మహోత్సవ శోభాయాత్ర

నవతెలంగాణ-బేగంపేట్



ఓ జైన కుటుంబంలోని నలుగురు సాధువులుగా మారి సన్యాసత్వం పుచ్చుకోబోతున్నారు. ఈ మేరకు దీక్షా మహోత్సవం తీసుకోబోతున్న సందర్భంగా ఆదివారం ఆ కుటుంబ సభ్యులకు బంధువులు, స్నేహితులు, జైనులు కలిసి ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు. రాణిగంజ్‌లో హార్డ్వేర్ వ్యాపారం నిర్వహించే డీవీకాలనీకి చెందిన 45 ఏండ్ల ప్రితేష్ సంఘ్వీ, 42 ఏండ్ల ఆయన భార్య రిపాల్ సంఘ్వీ, వారి 18 ఏండ్ల కుమారుడు తత్వ సంఘ్వీ, 10 ఏండ్ల కుమార్తె పార్వి సంఘ్వీ లు మార్చి 9 వ తేదీన అహ్మదాబాద్‌లో సన్యాసం స్వీకరించబోతున్నారు. ఈ సందర్భంగా ఆయన సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఆదివారం జనరల్ జార్‌లోని జైన మందిర్ నుంచి రాణిగంజ్, మినిష్టర్స్, డీవీకాలనీ , పీజీరోడ్ మీదుగా హర్యానా భవన్ వరకు శోభా యాత్ర నిర్వహించారు. గుర్రపు బగ్గీలు , ఒంటెలు , రథాలపై చిన్నారులు కూర్చుని బ్యాండు మేళాలతో సందడిగా ఊరేగింపు కొనసాగించారు. సంఘ్వీ కుటుంబ సభ్యులు రథాలపై కూర్చుని తమ బట్టలు , డబ్బు కొన్ని వస్తువులు దారి వెంట చల్లుతూ ముందు సాగారు. అనం తరం హర్యానా భవన్‌లో వారికి వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో జైనులు, కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, బీజేపీ నాయకులు చీర శ్రీకాంత్ తది తరులు ఈ శోభా యాత్రలో పాల్గొన్నారు. అలాగే జైనుల మత గురువులు పాల్గొని దీక్ష తీసుకునే వారిని ఆశీర్వదించారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ కాలనీలో గల శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి దేవాలయంలో శ్రీ రామానుజ సేవా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ధనుంజయ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్ పనాల దేవేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్, స్థానిక నాయకులు శేఖర్ గౌడ్, నవీన్ గౌడ్, జంపాల్‌రెడ్డి, నరేందర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

ఘనంగా గురు గోవింద్ సింగ్ జయంతి

నవతెలంగాణ-కంటోన్మెంట్



గురు గోవింద్ సింగ్ 356వ ప్రకాష్ ఉత్సవాన్ని సిక్కులు ఆదివారం క్లాసిక్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. శ్రీ గురు గోబింద్ సింగ్‌జీ ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో గురుద్వారా సాహెబ్ అధ్యక్షతన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని



నిర్వహించారు వేలాదిమంది సిక్కులు పాల్గొని కీర్తనలు ఆలపించారు. ప్రబంధక్ కమిటీ అధ్యక్షుడు ఎస్ బల్దేవ్ సింగ్ బగ్గా, ప్రధాన కార్యదర్శి ఎస్ జగ్మోహన్ సింగ్‌లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉత్సవానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేకంగా ఆహ్వానించిన రాగి జాతాలు, ప్రచారకులు విచ్చేసి గుర్బానీ కీర్తనలు (పవిత్ర స్తోత్రాలు) పాటించారు. ప్రఖ్యాత రాగి జాతాలు, కమల్జీత్ సింగ్ (హర్మందిర్ సాహిబ్ (గోల్డెన్ టెంపుల్, అమత్‌సర్), ఢిల్లీకి చెందిన భాయ్ జగ్జీత్ సింగ్ బబిహా, భాయ్ జగదేవ్ సింగ్ , భాయ్ చరణ్‌జీత్ సింగ్ ఇతర ప్రసిద్ధ రాగి జాతాలు షాబాద్ కీర్తనలు (పవిత్ర శ్లోకాలు ఉచ్చరించారు. భక్తులకు భోజనాలు అల్పాహారాలు అందించారు. కార్యక్రమంలో సిక్కు మహిళలు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన సబ్ జూనియర్ ఫిస్ట్ బాల్ పోటీలు

- విజేతలుగా బాలుర విభాగంలో సూర్యాపేట జట్టు, బాలికల విభాగంలో రంగారెడ్డి జట్టు



నవతెలంగాణ-కంటోన్మెంట్

గత రెండు రోజులుగా తెలంగాణ ఫిస్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓల్డ్ ఎయిర్ పోర్ట్ శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధిని సంస్కృత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న పదో సబ్ జూనియర్ ఫిస్ట్ బాల్ పోటీలు ఆదివారంతో ముగిసాయి. ఫైనల్ పోటీల్లో బాలుర విభాగంలో సూర్యపేట జట్టు విజేతగా నిలిచింది. సంగారెడ్డి మొదటి రన్నరప్, వికారాబాద్ రెండో రన్నరప్ గా నిలిచింది. ఇక బాలికల విభాగంలో రంగారెడ్డి విజేతగా నిలిచింది. మొదటి రన్నరప్ గా మేడ్చల్, రెండవ రన్నరప్ గా నిజామాబాదు జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా విజేత, రన్నరప్ జట్లకీ తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ చైర్మెన్ జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానోత్సవం చేశారు. రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివద్ధి సంస్థ చైర్మెన్ శ్రీధర్ రెడ్డి, అంతర్జాతీయ వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మణ్ రెడ్డిలు హాజరై బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు, లాక్సిల్ స్టూడియో, హైదరాబాద్, తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్, హెచ్‌ఆర్ గ్రూపులు, ఎంఎస్‌బిఆర్ ట్రస్ట్ చైర్మెన్ వంశీ రావు, తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ సలహాదారు పెస్ట్ కంట్రోల్‌కు సంబంధించిన డైరెక్టర్ విక్రమ్ సిన్హా, ఎస్వీవివి కళాశాల టీటీడీ ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ సురేందర్, బీజేపీ మోర్చా సభ్యులు రఘు చరణ్, ఎస్వీవీఎస్ టీటీడీ హెడ్ మాస్టర్ గేడం కిషన్, హెూప్ విజయ్ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్ కొము పాల్గొన్నారు.



అమ్మకానికి పోచారం, గాజులరామారం స్వగృహ టవర్స్

- నేడు ప్రీ బిడ్ మీటింగ్
- పోచారంలో 9 అంతస్తుల 4 టవర్లు, గాజుల రామారంలో 14 అంతస్తుల 5 టవర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని పోచారం, గాజులరామారం టౌన్‌షిప్‌ల పరిధిలో పూర్తిగా నిర్మాణం కాని రాజీవ్ స్వగృహ టవర్లను విక్రయించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వీటిని విక్రయించే బాధ్యతలను హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ)కి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. వీటికి సంబంధించి ఇప్పటికే హెచ్‌ఎండీఏ నోటిఫికేషన్ ప్రకటించింది. ఇందులో భాగంగా సోమవారం 9వ తేదీన హెచ్‌ఎండీఏ, రాజీవ్ స్వగహ కార్పొరేషన్ ఉన్నతాధికారులు ప్రీ బిడ్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు హిమాయత్‌నగర్ ఉర్దూగల్లీలో ఉన్న రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కార్యాలయం మీటింగ్ హాల్లో ఈ ప్రీ బిడ్ సమావేశం జరుగుతుందని అధికారులు తెలిపారు.

పోచారంలో 9 అంతస్తుల నాలుగు టవర్లు ఉండగా, వాటిల్లో ఒక్కొక్క టవర్‌లో కనీసం 72 నుంచి 198 ఫ్లాట్‌లను నిర్మించుకునే సదుపాయం ఉంది. అదేవిధంగా గాజుల రామారంలో 14 అంతస్తుల ఐదు టవర్లు ఉండగా వాటిల్లో ఒక్కొక్క టవర్‌లో 112 ఫ్లాట్‌లను నిర్మించుకునే సదుపాయం ఉంది.

అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్‌ఆర్)కు సమీపంలో ఉన్న పోచారం, గాజులరామారం స్వగృహ టవర్లను కొనుగోలు చేయడానికి ఆసక్తిగల బిల్డర్లు, డెవలపర్లు, సొసైటీలు, వ్యక్తులు జనవరి 30వ నాటికి రూ.10 లక్షలు ధరావత్తును డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ధరావత్తు చెల్లించిన దరఖాస్తుదారుల ఎంపిక పారదర్శకంగా లాటరీ విధానం ద్వారా జరుగుతుంది. ఈ మేరకు టవర్లను కేటాయిస్తారు. ఆసక్తిగల వ్యక్తులు, సంస్థలు, బిల్డర్లు, డెవలపర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపార వర్గాలు సోమవారం జరిగే ప్రీ బిడ్ సమావేశానికి హాజరై ఇతర వివరాలను అడిగి తెలుసుకోవచ్చునని అధికారులు తెలిపారు.

IN THE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE: MED CHAL-MALKAJGIR DISTRICT: AT: MALKAJGIRI
O.S. No. 834 OF 2022

Between:
Smt. Amerchinta Parimala Bai ...Plaintiff
And
The Thasildar, Malkajgiri Mandal. & another ...Defendants
To
All concerned

The Plaintiff above named has filed the above suit for Declaration to declare that the Plaintiff is the legal heir of deceased Late Sri Amerchinta Raghunandana Rao, and for that reason, you are hereby called upon to be present in person or through your counsel duly instructed on the 25th day of January, 2023 at 10-30 am. before the said Court, failing which the above Suit will be decided against you.

//BY ORDER OF THE COURT//
V.MANOJ KUMAR, Advocate,
Office at No.2-4-36/E. Plot No.12, Road No.9,New Nagole Colony, Hyderabad-35. 99480 98503 8639336710

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
S.O.P.NO.4 OF 2023

BETWEEN:
YADA SRINIVAS And others .. PETITIONERS
A N D
STATE BANK OF INDIA And another .. RESPONDENTS
To
R-2 ALL CONCERNED

NOTICE

The Petitioners had filed the above OP under Section 372 of the Indian Succession Act to grant Succession Certificate in respect of Deposit shown in the Schedule attached in favour of Petitioners. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above OP and the matter is posted to 25.01.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- Y.BHASKER, K.VISHAL REDDY
Advocates, Arora Colony, Banjara Hills, Hyderabad.

BEFORE THE ADMINISTRATOR GENERAL-STATE SUCCESSION COURT. (FOR STATE OF TELANGANA) (Testamentary & Intestate Jurisdiction) AT HIGH COURT, HYDERABAD. (DISTRICT JUDGE CADRE)
CA.NO. 65 OF 2022

Between :
M.Manjula W/o. Late M.Madhu Sudhan Chary,And others ......Petitioners
AND
All Concerned, ...Respondents

NOTICE

The above named Petitioner /Petitioners have filed the above C.A. for grant of Succession Certificate / Letter of Administration U/s. 29 of the Administrator General Act, 1963 for Transfer standing in the name of the deceased Sri. Late M. Madhu Sudhan Chary, S/o. Late Sri M. Seetarama Chary has purchased the property from Sri T.Pratap Reddy S/o. SriT.Ramchandra Reddy, bearing Plot No. 135 area, 200 Sq.Yards, or 167.23 Sq. Meters in Sy No.243 situated at Mangalpally village, under the Gram panchayat of Mangalpally village, Ibrahimp atnam Mandal, R.R.District. Telangana, by virtue of Sale Deed, vide Doct No.324 of 2003 dated 31-01-2003, to be effected by the 1st and 2nd Respondents. The Said C.A. stands posted on 03-02-2023 at 11.00 A.M. if anybody have got any objection for grant of the above relief in favour of the said Petitioner/Petitioners they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the Rules,

By Order of the Administrator General Court
Sri K.V. Siva Prasad, Smt.J. Parvathi Devi,
Advocate for the Petitioners
R/o. Plot No. 189/739,SBI Colony, New Bakaram,Gandhi Nagar, Hyderabad - 80,Cell: 9866212285

ప్రజా సమస్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



నవతెలంగాణ-బంజారాహిల్స్

హాథ్ జోడోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ ఆదేశానుసారంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో పార్టీ యువ నాయకులు అనిల్ యాదవ్‌తోపాటు ఖైరతాబాద్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడిన ఆయన ప్రజా సమస్యల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ బార్ కౌన్సిల్ 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ బార్‌కౌన్సిల్ 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన చైర్మెన్ ఎ.నరసింహారెడ్డి ఆవిష్కరించారు. సౌత్ ఇండియా అడ్వకేట్ జాక్ ప్రెసిడెంట్ ఎస్.నాగేందర్ మైనార్టీ అడ్వకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాహెద అలి ఖాన్, సౌత్ ఇండియా అడ్వకేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ భూపాల్‌రాజ్, తెలంగాణ సామాజిక చైతన్య రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి, అడ్వకేట్ స్వప్న, మమ్మద్ సలహా ఖాన్ తదితరులు పాల్గొన్నారు



మందు బాబులకు అడ్డాగా

రహమత్‌నగర్ గ్రంథాలయం ఆవరణ



- మందుబాబుల ఆగడాలతో మూతపడిన పబ్లిక్ టాయిలెట్
- గ్రంథాలయ గోడలపై మందుబాబులు మూత్రవిసర్జన
- దుర్గంధం భరించలేక ఎక్కువసేపు కూర్చోలేకపోతున్న పాఠకులు
- ఇబ్బంది పడుతున్న గ్రంథాలయ సిబ్బంది

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం, రహమత్‌నగర్ డివిజన్, రహమత్‌నగర్ చౌరస్తాలో సుమారు 30 సంవత్సరాలుగా ప్రభుత్వ గ్రంథాలయం నడుస్తున్నది. అయితే లైబ్రరీకి ప్రహరీగోడ లేదు. లైబ్రరీ ఆవరణలోనే తోపుడుబండ్ల వ్యాపారస్తులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. తోపుడు బండ్లపై కూరగాయల వ్యాపారం చేసేవారు, వారి పెంపుడు మేకలను లైబ్రరీ ఆవరణలోనే పెంచుకుంటున్నారు. లైబ్రరీ గోడకు ఆనుకొని పక్కనే మద్యం దుకాణానికి ఎక్సైజ్ అధికారులు అనుమతి ఇచ్చి, అక్కడ మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. మందుబాబులు మద్యం దుకాణం ముందు రోడ్డుపై వాహనాలు ఆపటం, లైబ్రరీ ఆవరణంలో వాహనాలు పెట్టుకొని మద్యం సేవించడం చేస్తున్నారు. కూత వేటు దూరంలో పోలీస్ అవుట్ పోస్టు ఉన్నా మందుబాబులపై ఎలాంటి చర్యలు తీసుకోవటంలేదని లైబ్రరీకి వచ్చే పాఠకులు, లైబ్రరీ నిర్వాహకులు అనేకసార్లు స్థానిక కార్పొరేటర్‌కు, జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అయినా మందుబాబులు ఎవరికీ భయపడకుండా నిత్యం లైబ్రరీ ఆవరణలో కొట్లాటలు పెట్టుకుంటూ, స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, స్థానికంగా కూరగాయలు, పూలు అమ్ముకునే మహిళలు తాగుబోతులు ఎప్పుడు ఏం చేస్తారో అని భయపడుతూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. యూసుఫ్ గూడా చెక్ పోస్ట్ నుండి రహమత్‌నగర్ పోలీస్ ఔట్ పోస్టు వరకు రోడ్డు వెడల్పు పనులు గత 30 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వము చేయుటంలేదు. అనేక పర్యాయాలు రోడ్డు వెడల్పు చేస్తున్నట్లు రోడ్డుకు ఇరువైపులా ఉన్న బిల్డింగులపై ఎర్ర రంగుతో మార్క్ చేయటం, ఆ తరువాత ప్రభుత్వాలు మారగానే బిల్డింగ్ యజమానులతో రాజకీయ నాయకులు కుమ్మక్కై, రోడ్డు వెడల్పు పనులను పట్టించుకోవటంలేదని స్థానికులు నాయకులపై ఆవేదన వెలిబుచ్చుతున్నారు. రహమత్‌నగర్ చౌరస్తాలో రోడ్డుకు ఇరువైపులా బస్టాండ్ లేక ప్రయాణికులు వేలమంది ప్రతిరోజూ ఎండలోనే నిల్చొని బస్సుల కోసం వేచి చూస్తున్నారు. బస్టాండ్ దగ్గరలో ఎలాంటి మూత్రశాలలు లేవు. ఒకే ఒక్క మూత్రశాల లైబ్రరీ ఆవరణలో ఉన్నది. ఆ మూత్రశాలలో తాగుబోతులు మద్యం సేవించి మూత్రవిసర్జన చేసి, కనీసం రెండు రూపాయలు కూడా ఇవ్వకుండా, మూత్రశాల నిర్వహిస్తున్న వికలాంగులపై దాడి చేసిన సంఘటనలు అనేకసార్లు జరిగాయి. చివరకు పబ్లిక్ టాయిలెట్ నిర్వహిస్తున్న వికలాంగుడు దానికి తాళం వేసి వెళ్లిపోవడం జరిగింది. 2019-2020లో ఇదే బిల్డింగ్‌లో లైబ్రరీకి ఆనుకొని మద్యం దుకాణం నిర్వహించారు. అయితే ఆ సంవత్సరం స్థానికులు అనేక పర్యాయాలు మద్యం దుకాణం అక్కడ నుండి తొలగించాలని నిరసనలు తెలపటం, నాయకులపై ఎక్సైజ్ పోలీస్ అధికారులపై ఒత్తిడి తీసుకొనివచ్చి, ఆ ప్రాంతంలో మద్యం దుకాణం లేకుండా చేశారు. 2021-2022 లైబ్రరీ దగ్గర్లో మద్యం దుకాణానికి అనుమతి ఇవ్వలేదు. అయితే తిరిగి 2021-2022లో మరల అదే బిల్డింగ్‌లో మద్యం దుకాణానికి అనుమతి ఇచ్చారు. వెంటనే లైబ్రరీకి ఆనుకొని ఉన్న మద్యం దుకాణాన్ని అక్కడి నుండి తొలగించాలని, అదేవిధంగా లైబ్రరీ ఆవరణలో మందుబాబులు వాహనాలు నిలపకుండా, మద్యం సేవించ కుండా, లైబ్రరీ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని, లైబ్రరీ ఆవరణలో ఉన్న పబ్లిక్ మూత్రశాలలను తిరిగి తెరిపించి,



మూత్రశాల నిర్వాహకులకు స్థానిక పోలీసులు రక్షణ కల్పించాలని, మూత్రశాల నిర్వాహకులపై తాగుబోతులు ఎవరైనా దౌర్జన్యం చేసినా, మూత్రానికి వెళ్లి డబ్బులు ఇవ్వకపోయినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా యూసఫ్‌గూడ చెక్‌పోస్ట్ నుండి రహమత్‌నగర్ పోలీస్ ఔట్‌పోస్టు వరకు, రోడ్డు వెడల్పు పనులు వెంటనే చేయించాలని, రహమత్‌నగర్ చౌరస్తాలో రోడ్డుకు ఇరువైపులా బస్టాండ్లు ఏర్పాటు చేయాలని స్థానికులు, మహిళలు, స్కూలు విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



రహమత్ నగర్ చౌరస్తాలో గల గ్రంథాలయం పక్కన ఉన్న మద్యం షాపును వెంటనే తొలగించాలి, దాని వలన మద్యం బాబులు వాహనాలు రోడ్డుపై ఆపి, లైబ్రరీ ఆవరణలో వాహనాలు పెట్టుకొని మద్యం సేవించడం వలన, లైబ్రరీలో పాఠకులకు ఎంతో ఇబ్బందికరంగా ఉంటుంది. లైబ్రరీ సిబ్బంది కూడా అక్కడ డ్యూటీలు నిర్వహించలేకపోతున్నారు. అందువల్ల వెంటనే మద్యం దుకాణం అక్కడి నుండి తొలగించి, రోడ్డు వెడల్పు చేపట్టి బీ రహమత్‌నగర్ చౌరస్తాలో బస్టాండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాను. వెంటనే చర్యలు తీసుకొని ఎడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక మహిళలతో కలిసి మద్యం దుకాణం ముందు భారీ నిరసన తెలుపుతామని ఎక్సైజ్ పోలీసులను, నాయకులను హెచ్చరించారు.

రాపర్తి అశోక్
జూబ్లీహిల్స్ నియోజకవర్గం సీఐటీయూ కన్వీనర్



రహమత్‌నగర్ చౌరస్తాలో గల గ్రంథాలయానికి అనుకొని ఉన్న మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించాలి. నిత్యం అక్కడ మద్యం సేవించి కొట్టుకొనటం, బూతులు తిట్టుకొనటం, లైబ్రరీ గోడలపై మూత్రవిసర్జన చేయడం జరుగుతున్నది. మద్యం ఎక్కువై లైబ్రరీ ఆవరణలోనే మందుబాబులు పడిపోతున్నారు. అక్కడ ఉన్న పబ్లిక్ టాయిలెట్ నిర్వాహకులపై తాగుబోతులు దాడి చేసిన సంఘటనలు ఎన్నో జరిగినవి. అయినా స్థానికంగా ఉన్న పోలీసులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకొనుటలేదు. వెంటనే మద్యం దుకాణాన్ని అక్కడి నుండి తొలగించాలని, లేనియెడల స్థానిక మహిళలతో కలిసి ధర్నా చేపట్టి నిరసన తెలుపుతామని, ఎక్సైజ్ పోలీసులను, నాయకులను హెచ్చరించారు.

సాయి శేషగిరిరావు
ప్రజాసంఘాల నాయకుడు

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వెంటనే కేటాయించాలి

- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి ఎండి.అబ్బాస్



నవతెలంగాణ-ధూల్‌పేట్

బహదూర్‌పురా నియోజకవర్గంలోని ఇండ్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వెంటనే కేటాయించాలని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ కార్యదర్శి ఎండీ.అబ్బాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో జంగంమెట్లోని సీపీఐ(ఎం) కార్యాలయం నుండి బహదూర్‌పురాలోని ఫరూక్‌నగర్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహదూర్‌పురా, ఫరూక్‌నగర్ ప్రాంతాల్లో వేల కుటుంబాలు నేటికీ స్వంత ఇండ్లు లేనివారున్నార న్నారు. తెలంగాణ రాష్ట్రం రాగానే నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తానని హామి ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అసలైన నిరాశ్రయులను మరచిపోయారని విమర్శించారు. తమ కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తున్నారని తెలిపారు.

ఇప్పటికైనా అసలైన అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు వెంటనే ివ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభులు ఎం.మీనా, అవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ పాత నగరంలో 70శాతం మంది చిన్న చిన్న గదులు అద్దె తీసుకుని గడిపేవారున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు, గృహకార్మికుల వంటి రోజువారి కూలీతో చాలీచాలని సంపాదనతో బతుకున్నారని తెలిపారు. ఇలాంటి పేద బస్తీలు ఎన్నికల సమయంలో తప్ప ఇంకెప్పుడు పాలకు, పార్టీలకు గుర్తుకు రావని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు అందక తరతరాలుగా పేదరికం అనుభవిస్తున్నారని తెలిపారు. తెలంగాణ వస్తే డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తానన్న ప్రభుత్వం అసలైన అర్హులకు నేటికీ ఇండ్లు ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎల్.కోటయ్య, అబ్దుల్ లతీఫ్, ఎస్.కిషన్, బాబర్ ఖాన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ- బంజారాహిల్స్

ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఓల్డ్ సీఐబి క్వార్టర్స్ జైన్ మందిర్ వద్ద నమినాథ్ జైన్ శ్వేతాంబర్ మూర్తి పూజక్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఉచిత ఈవినింగ్ క్లినిక్‌ను పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్లతో కలిసి కార్పొరేటర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఒక సంస్థకైనా, సంఘానికైనా, వ్యక్తికైనా సామాజిక సేవా కార్యక్రమాలతోనే ప్రజాదరణ లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత సమాజంలోని పేదల కోసం ఖర్చు చేసినప్పుడే పేదలకు మేలు జరుగుతుందన్నారు. జైన్ సమాజ్ సేవలు అభినందనీయమని ఆయన కొనియాడుతు పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు కిమ్స్ హాస్పిటల్, జైన్ సమాజ్ ముందుకు రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జైన్ ట్రస్ట్ సభ్యులు, స్థానిక కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు ఆర్థోపెడిక్ సదస్సుతో ఉపయోగం

ముగిసిన హూమ్-2023 ఆర్థోపెడిక్ సదస్సు
హోమ్ చైర్మెన్ డాక్టర్ జీ రమేష్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వైద్య విద్యార్థులకు ఆర్థోపెడిక్ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందని హోమ్ చైర్మెన్ డాక్టర్ జి.రమేష్ అన్నారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రి ఆర్థోపెడిక్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం కోఠిలోని ఉస్మానియా మెడికల్ కళాశాలలోని న్యూ అకాడమిక్ బ్లాక్ ఆడిటోరియంలో నిర్వహించిన హోమ్-2023 హైదరాబాద్ ఆర్థోపెడిక్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా 21వ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఆర్థోపెడిక్ విభాగం లో అత్యాధునిక వైద్య పరిజ్ఞానం వైద్య విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఇటువంటి సదస్సు ఉపయోగపడుతుందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఆర్థోపెడిక్ వైద్య విద్యార్థులు 350 మంది ఈ సదస్సులో మూడు రోజులపాటు క్లినికల్ ఎగ్జామినేషన్. ఇన్వెస్టిగేషన్, మేనేజ్‌మెంట్ రిహాబిలిటేషన్ వాటిపై అవగాహన కల్పించామన్నారు. అనంతరం వైద్య విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో హోమ్ ట్రస్ట్ వైస్ చైర్మెన్ డాక్టర్ వై.తిమ్మారెడ్డి, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ సుధీర్, డాక్టర్ శివరాంనాయక్, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, పీజీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినికి సన్మానం



నవతెలంగాణ-బంజారాహిల్స్

జాతీయస్థాయిలో జరగనున్న హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన అరోరా కాలేజీ విద్యార్థినిని నితిన్ కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. శనివారం కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రదేశ్ చంద్ర పట్నాయక్, వైస్ ప్రిన్సిపల్ సుష్మ హెచ్‌ఓడి అంజలిలు ఆమెను సన్మానించారు. తమ కాలేజీ లో ఎంబీఏ మొదటి సంవత్సరంలో విద్యను అభ్యసిస్తున్న నితీష జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకార ణంగా ఉందని అన్నారు. విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి క్రీడలు సైతం ఎంతగానో దోహదపడతాయని అన్నారు. తాను ఎనిమిదవ తరగతిలో ఉండగా పీఈటీ టీచర్ ప్రోత్సాహంతో హ్యాండ్ బాల్‌లో శిక్షణ తీసుకున్నారని నితీష చెప్పారు. ఇప్పటికే జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలలో పలు పథకాల అందుకున్న తనకు జాతీయస్థాయి జరిగే పోటీలలో అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయస్థా యిలో రాష్ట్రానికి గుర్తింపు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

ఘనంగా ముగిసిన లా కళాశాలల క్రికెట్ టోర్నమెంట్

- విజేతగా నిలిచిన మహాత్మాగాంధీ లా కళాశాల
- విద్యతోపాటుగా క్రీడలు అవసరం ఎంతైనా ఉంది : జడ్జి శ్రీదేవి

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న అంతర్ లా కళాశాలల క్రికెట్ టోర్నమెంట్‌లో మహాత్మాగాంధీ లా కళాశాల విజేతగా నిలిచింది. పెండెకంటి లా కళాశాల రన్నరప్‌గా నిలిచింది. బూనోస్ ఎయిర్స్-2 (లెట్స్ ప్రే అండ్ ప్లే ఫర్ ఎ గ్రీన్) గా పిలుస్తున్న ఈ టోర్నమెంట్‌ను కేవీ రంగారెడ్డి లా కళాశాల చివరి సంవత్సరం విద్యార్థి అభిలాష్ రాజ్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ముగింపు, బహుమతుల ప్రదానోత్స వానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, హైకోర్టు న్యాయవాది మండపాటి బాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. వరుసగా రెండో ఏడాది విజయవంతంగా టోర్నమెంటు ను నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు. లా విద్యార్థులు సబ్జెక్ట్‌పై మక్కువగా చదివితే రానున్న రోజుల్లో న్యాయ వ్యవస్థకు ఎంతో న్యాయం చేకూర్చిన వారు అవుతారు అన్నారు.

ఆర్గనైజర్ అభిలాష్‌రాజ్ మాట్లాడుతూ గతేడాది నుంచి ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగరంలోని 11 లా కళాశాలల నుంచి జట్లు టోర్నమెంట్‌లో పాల్గొన్నాయని వివరించారు. మ్యాన్ ఆఫ్ ది ఫైనల్‌గా మహాత్మాగాంధీ లా కళాశాలకు చెందిన సన్నీ,మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా పెండకంటిలా కళాశాలకు చెందిన సునీల్ లకు బహుమతులను ప్రదానం చేశారు.

ఆర్టీసీ జేఏసీ చైర్మెన్ రాజిరెడ్డిని పదవి నుంచి తొలగిస్తున్నాం

తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్



నవతెలంగాణ-అడిక్‌మెట్

ఆర్టీసీ జేఏసీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న జేఏసీ చైర్మెన్ రాజిరెడ్డిని పదవి నుంచి తొలగించడం జరిగిందని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమత్ ముదిరాజ్ తెలిపారు. ఆదివారం తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు టీజేఎంయుఎన్ఎంయు, బీడబ్ల్యూయు, కె.పి,ఎస్‌డబ్ల్యూయు సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీజేఎంయు అధ్యక్షులు హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ జేఏసీ చైర్మెన్ రాజిరెడ్డి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ జేఏసీని నిర్వీరంచేస్తున్నారని తెలిపారు. జేఏసీ నిర్ణయాలకు విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న చైర్మెన్ వైఖరిపై ఐదు సంఘాలు కూలంకషంగా చర్చించి చైర్మెన్ పదవి నుంచి తొలగించడం జరిగిందన్నారు. రాజిరెడ్డికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా జేఏసీ కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఆర్టీసీ వేతన సవరణ, డీఏలు మాకు రావలసిన బకాయిలు ఆర్టీసీ యావత్ సిబ్బంది సమస్యలు పరిష్కరిం చడంలో జేఏసీ చైర్మెన్ రాజిరెడ్డి విఫలమైన కారణంగా తొలగించామని తెలిపారు. త్వరలో నూతన కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎంయు రాష్ట్ర అధ్యక్షులు కమల్ రెడ్డి, ఎస్‌డబ్ల్యుయు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్రహం, కె.పి నాయకులు యాదగిరి, బిడబ్ల్యూయు జనరల్ సెక్రెటరీ సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

టీడీపీలోకి బీఆర్ఎస్, ఎంఐఎం, ఎంబీటీ నేతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా సమక్షంలో కార్యాలయం నందు పాతబస్తీలోని చార్మినార్, చాంద్రా యణగుట్ట, కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన ఎంఐఎం, ఎంబీటీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి పలువురి నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్టకార్యనిర్వాహణ కార్యదర్శి పెద్దోజు రవీంద్రాచారి, వగ్గు బాలరాజ్ ఆధ్వర్యంలో పాతబస్తి నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరుతున్న నాయకులకు రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచే బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ పెద్దపీట వేసిందని, వారి కోసం స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించిందన్నారు. పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా మాట్లాడుతూ కార్యకర్తలందరూ పార్టీ పటిష్టత కోసం కషిచేసి, రాబోయే ఎన్నికలలో సత్తా చాటుకుని పార్టీ పునఃర్వైభవం కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్‌గౌడ్, రాష్ట్ర బీసీ అధ్యక్షులు సతీష్, అన్నపూర్ణమ్మ కొర్రాదేవి, శాంతి, విజయ్ రాణీ, దీపక్, జోగిందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా టి.మహేందర్

నవతెలంగాణ-ఓయూ

కాకతీయ యూనివర్సిటీలో తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ 2వ రాష్ట్ర మహాసభలు జనవరి 6.7 తేదీలలో ఘనంగా నిర్వహించారు. ఆ మహాసభలో ఓయూ నుండి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా టి.మహేందర్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా సీతారాం, అనసూయను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.మహేందర్ మాట్లాడుతూ. మహాసభలో కనీస వేతనల చట్టం అమలు చెయ్యాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లుగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యూలరైజ్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దానిని నిలబెట్టుకోవడానికి అందరినీ రెగ్యూలరైజ్ చెయ్యాలని తీర్మానం చెయ్యడం జరిగింది అని అన్నారు. అనేక మంది కార్మికులకు ఈఎస్ఐ, పిఎస్ఎఫ్, కల్పించ కుండ యాజమాన్యాలు, కాంట్రాక్టర్లు తీవ్రమైన దోపిడీ చేస్తున్నారు. అందరికీ కనీస వేతనాలు పెంచి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యునివర్సిటీలకి బడ్జెట్ పెంచకుండ నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్ఈపి తీసుకొచ్చి విద్యా విధానాన్ని నాశనం చేసి పేద విద్యార్థులకు విద్య అందకుండా, ఉద్యోగులను రోడ్డున పడేసే విధంగా బీజేపీ ప్రభుత్వం చేస్తుందని, కార్మిక హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. కార్మికుల ఉద్యోగ భద్రత కోసం, కనీస వేతనాలు పెంచాలని, రెగ్యూలరైజ్ చెయ్యాలని, రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు.

సెక్యులర్ రాజ్య స్థాపన బీఆర్ఎస్‌తోనే

ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

సెక్యులర్ రాజ్య స్థాపన బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఆదివారం నియోజక వర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్‌లోని ఇందిరా నగర్‌లో ఏర్పాటుచేసిన సంక్రాంతి ముగ్గుల పోటీలను స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డిలతో కలిసి ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ఆయన అన్ని సంస్కృతులు, సాంప్రదాయాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. పారిశుధ్య కార్మికులు వేసిన ప్రత్యేక ముగ్గును అభినందించిన ఆయన, వారికి బహుమతులు అందజేశారు. మహిళలు ఈ పోటీల్లో ప్రత్యక్షంగా పాల్గొని మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మామిడి నరసింహారావు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీఎల్ఆర్ఎల్ వర్క్స్ కమిటీ ఎన్నికల్లో ఏఐడీఎఫ్ విజయం



నవతెలంగాణ-ధూల్‌పేట్

కాంచన్‌బాగ్ పరిధిలోని డీఎల్ఆర్ఎల్‌లో వర్క్స్ కమిటీ ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికలో బిఎంఎస్ పై ఏఐడీ ఎఫ్ అత్యధిక స్థానాలను సాధించింది. డీఎల్ఆర్ఎల్ కోఆర్డినేషన్ కమిటీ చెర్మెన్ కే.శ్రీకాంత్ ఎన్నికల వివరాలను విడుదల చేశారు. 9 మందితో కూడిన ప్యానల్‌లో ఏఐడీఎఫ్ నుండి 6 మంది, బిఎంఎస్ నుండి ముగ్గురు గెలిచారు. ఎన్నికైన వారిలో తిరుపతి, మారుతి కుమార్, లలిత్ కుమార్‌సింగ్, నితీష్ బిష్త్, రిషబ్ మిశ్రా, భరత్ కుమార్, ఏఐడీఎఫ్ నుండి, బిఎంఎస్ నుండి రఘువీర్, మెరాజ్ అహమద్, చైతన్య కుమార్‌లు విజయం సాధించారు. వర్క్స్ కమిటీ రెండు ఏండ్లపాటు కొనసాగుతుందని, వారికి సీఐటీయూ సౌత్ కమిటీ నుండి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉచిత హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ గాంధీ గిరిజన బస్తీ కమిటీ హాల్‌లో ఆదివారం ఫ్రీ హెల్త్ క్యాంప్ ప్రతిమ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, బిజెపి నాయకులు రంగ రవి, చింత కింది ప్రవీణ్, పర్తియా నాయక్, భరత్ జి.కనావత్ రాజు, మరియు కాలనీ వాసులు పాల్గొ న్నారు.

ఘనంగా స్పోర్ట్స్ డే



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ పరిధిలోని మిట్స్ మేధా ఇంటర్నేషనల్ స్కూల్‌లో చైర్మెన్ ఆధ్వర్యంలో 2022-23 స్పోర్ట్స్ డేను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారణాసి సందీప్ కుమార్, షూటింగ్ కోచ్ సుభాంగి తుమ్మల వార్, న్యూట్రిషనిస్టు రాజేష్, ఫిట్‌నెస్ కోచ్‌లు పాల్గొని విద్యార్థులకు పౌష్టికాహార విలువలను అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులకు టైక్వాండో, పిరమిడ్స్, యోగా వంటి వాటిని ప్రాపరీస్‌తో డ్రిల్‌ను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల సమస్యను పరిష్కరించాలి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్‌నగర్ 130 డివిజన్ పరిధిలోని గౌడ కులస్తులు ఆదివారం బీఆర్ఎస్ స్థానిక డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న కల్లు దుకాణ సమస్యలను ఎమ్మెల్యేకు వారు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇవ్వగా ఆయనను, డివిజన్ అధ్యక్షులను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ్, గిరి గౌడ్, ఐలయ్య గౌడ్, లలయ్య గౌడ్, బిక్షపతి గౌడ్, లత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థి రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు తెలుసుకోవాలి

- జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్
- డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ 20వ వార్షికోత్సవం 'అమేయ' వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

భారత రాజ్యాంగంలో పొందుపరిచిన పౌరుల ప్రాథమిక హక్కులు ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలని రాష్ట్ర హైకోర్టు జస్టిస్ జి.వి. వేణుగోపాల్ అన్నారు. శివార్లలోని గుండ్ల పోచంపల్లి పరిధి లోగల డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 20వ వార్షికోత్సవం "అమేయ" వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు జస్టిస్ జీ.వి వేణుగోపాల్, గౌరవ అతిథులుగా హాజరై ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మెన్ దయానంద్ అగర్వాల్, డైరెక్టర్‌లు అంజనీ కుమార్ అగర్వాల్, సంజయ్ కుమార్ అగర్వాల్, గార్వ్ అగర్వాల్, ప్రిన్సిపల్ షణ్ముగం పరమశివం, డీఆర్ఎస్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ అభిషేక్ అగర్వాల్‌లతో కలిసి మొదట జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, వివక్ష, దోపిడీకి వ్యతిరేకంగా, మత స్వేచ్ఛ, సాంస్కృతిక విద్యా, రాజ్యాంగ పరిష్కారాల వంటి హక్కులు భారత రాజ్యాంగం ప్రతీ భారతీయ పౌరునికి కల్పించిందని తెలిపారు. "అమేయ" పేరుతో తల్లులను స్మరిస్తూ పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. మన జీవితంలో తల్లిని కలిగి ఉండటం ఒక బహుమతి అని, బిడ్డకు జన్మనివ్వడం, పిల్లలను చూసుకోవడం మొదలుకొని సమాజానికి పరిచయం చేయడం వరకు తల్లులు తమ పిల్లల కోసం అనేక పాత్రలు పోషిస్తారని తెలిపారు. తల్లులు మొదటి ఉపాధ్యాయులు, ప్రభావితం చేసేవారని.. వారిని ఎల్లప్పుడు గౌరవించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవా స్ఫూర్తిని పెంపొందించుకోవాలన్నారు.

శశిర్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చడానికి ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవం పిల్లలలో దాగున్న సజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీస్తాయని తెలిపారు. అనంతరం ప్రసంగాలు, సంగీతం కచేరీలు, నాటికలు , నత్య ప్రదర్శన, అందరిని ఆకట్టుకున్నాయి. దయానంద్ అగర్వాల్ మాటాడుతూ వార్షిక దినోత్సవానికి హాజరైన విద్యార్థులందరికీ, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, కేంబ్రిడ్జ్ అసెస్‌మెంట్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్‌కు అనుబంధంగా ఉన్న స్కూల్‌గా స్థాపించబడిందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అకస్మాత్తుగ ఆగిన ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కూటీ.. ఒకరు మృతి



నవతెలంగాణ-శామీర్‌పేట

అకస్మాత్తుగా ఆపిన ట్రాక్టర్‌ను వెనకాలే వస్తున్న ద్విచక్ర వాహనం కంట్రోల్ కాక ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శామీర్‌పేట పోలిస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మేడ్చల్ జిల్లా జీడిమెట్ల మండలం, నెహ్రూనగర్‌కి చెందిన రాంసింగ్ మహరాజ్(62) హెూండా యాక్టీవా ద్విచక్ర వాహనంపై (టీఎస్07ఈబి0857) ఉదయం తన ఇంటిని నుంచి యాదగిరిగుట్టకు పూజకు వెళుతున్నాడు. మార్గ మధ్యలో మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ గ్రామం లోకి చేరుకోగానే (సమయం అందాజ 7:40గంటలకు) అతని ముందు వెళ్తున్న ఒక ట్రాక్టర్ (రిజిస్ట్రేషన్ నెంబరు లేని) ఇంజన్ ట్రాలిడబ్బా (ట్రాలీ నెం.టీఎస్08 యూడీ5687) వాహనం డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయ దంతో ఆగింది. వెనకాలే వస్తున్న రాంసింగ్ మహరాజ్ వాహనం కంట్రోల్‌కాక ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో కింద పడ్డాడు. దాంతో అతని తలకు బలమైన రక్తగాయమైందని తనకు సమాచారం అందిందని వెంటనే ఘటన స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడని ఫిర్యాదుదారుడు, మృతుని బం ధువు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

కష్టపడే యువతకు ఎన్నో అవకాశాలు

- ప్రపంచ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మనదేశంలో కష్టపడే యువతకు ఎన్నో అవకాశాలున్నాయని, నిజాయితీగా కష్టపడితే, ఏ రంగంలోనైనా మన యువత తప్పక విజయం సాధిస్తారని హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ఏవీకళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో 'నాయకత్వ లక్షణాలు-పోరాటపటిమ' అనే అంశంపై ఎన్వీఎస్ రెడ్డి ప్రసంగిస్తూ సమస్యలు వచ్చినపుడు బెదిరిపోవద్దు... ఎవరు ఎలా ఆక్షేపించినా, మొక్కవోని దీక్షతో విజయ పథంవైపు ముందుకు సాగాలన్నారు. కళాశాల యువత అధికంగా పాల్గొన్న ఈ సమావేశంలో హైదరాబాద్ మెట్రో నిర్మాణ సమయంలో తాను ఎదుర్కొన్న అనేక సమస్యలు, సవాళ్లను సంక్షిప్తంగా వివరించారు. మెట్రో నిర్మాణపు రోజుల్లో తనను నిందించని వారు లేరని, ఒక సందర్భంలో తన గురువు శ్రీధరన్ కూడా తనను తప్పు పట్టారని, ఆనాటి రోజుల్ని గుర్తు చేసుకున్నారు. ఇటీవల తాను రాసిన కవితా సంపుటి 'మేఘపథం'లోని కొన్ని కవితలను చదివి వినిపిస్తూ యువతను ఉత్తేజపరిచారు. సముద్రంలో ఓడ మునిగిపోతుంటే, ఎలుకలు కూడా పారిపోతాయన్న నానుడిని యువత గుర్తుంచుకోవాలన్నారు. దేనిగురించీ భయపడకుండా, ధైర్యంగా ముందుకు సాగాలని యువతను ప్రోత్సహించారు. ముందుగా ప్రపంచ తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల సంకీర్తనలు, పల్లెపాటలు వంటి పలు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. రంగోలీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగు పండితులు అద్దంకి శ్రీనివాస్ 'తెలుగు మాటలలో తెలివి మూటలు' అనే అంశంపై చమత్కారంగా ప్రసంగించారు. ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షురాలు వీఎల్.ఇందిరా దత్తు, ఎన్ విజయలక్ష్మి తెలుగు సమాఖ్య ఆశయాలు, సంక్రాంతి పండుగ గొప్పదనంపై ప్రసంగించారు.

మైనారిటీలు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం

- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
- అల్విన్ కాలనీ డివిజన్‌లో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కూకట్ పల్లి

మత సామరస్యాన్ని కాపాడుతూ ముస్లిం మైనారిటీలు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ జన్మభూమి కాలనీ బస్టాప్‌లో ఎల్లమ్మబండ మైనారిటి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఆల్విన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నేశ్రీనివాస్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ గంగాజమున తహెజీబ్‌కు నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. జన్మభూమి కాలనీలో సంక్రాంతి వాతావరణం ముందే వచ్చినట్టు కనిపిస్తుందన్నారు. స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, ఆల్విన్ డివిజన్‌లో అన్ని పండుగలు కుల మతాలకు అతీతంగా సోదరభావంతో అందరూ కలిసిమెలసి నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలసి పండుగలను జరుపుకుంటే ఐక్యమత్యం పెంపొందుతుందని చెప్పారు. ఈ సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించిన మైనారిటి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎంఏ. సమద్, ఎంఏ. కరీమ్, షౌకత్ అలీ, ఖాజా, షేక్ గౌస్, బడే ఖాజా, ఎండి. గౌస్, ఫేరోజ్, ఎండి. గౌసుద్దిన్‌లను ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్‌లను అభినందించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, గౌరవ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి గుడ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు శివరాజ్ గౌడ్, బోయాకిషన్, మౌలానా, ప్రదీప్ రెడ్డి, జగదీష్, శిరీషా సత్తూర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, గౌరవ అధ్యక్షురాలు మధులత తదితరులు పాల్గొన్నారు.



కూలిన నిర్మాణాన్ని పరిశీలించిన కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్

నవతెలంగాణ - కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలో శనివారం నిర్మాణంలో ఉన్న భవనం స్లాబ్‌లు కూలి ఇద్దరు కార్మికులు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆదివారం కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్‌తో కలిసి సంఘటన స్థలాన్ని స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతు, స్లాబ్ లకు ఉపయోగించిన ఆర్ఆర్ఎమ్‌సీ (రెడీమేడ్ సిమెంట్)లో నాణ్యత లేదన్నారు. అలాగే వారు వేసిన కాంక్రీట్‌ను క్వాలిటీ కంట్రోల్ టెస్ట్ చేయించాలని డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశించారు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి రెడీమేడ్ కాంక్రీట్ సంస్థలను జప్తు చేసి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా పార్కును ఏర్పాటు చేసుకున్నాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా పార్కును ఏర్పాటు చేసుకున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీలోని కార్పొరేటర్ మందడి శ్రీనివా సరావు క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేపీహెచ్‌బీ 9వ ఫేసులో ఉన్న రెండున్నర ఎకరాల భూమిని మంత్రి కేటీఆర్ జీహెచ్ఎంసీకి కేటాయించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి కెటీఆర్ వచ్చినప్పుడు ఈ స్థలం హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్నదని తెలుసుకున్నారన్నారు. ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 24 గంటల్లో జీవో తెప్పించి జీహెచ్ఎంసీకి కేటాయించడం హర్షిం చదగ్గ విషయమన్నారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలతో క్రీడలు , వ్యాయామం పార్కుకి కేటాయిస్తామని తెలిపారు. మలేషియన్ టౌన్ షిప్ పార్కును కేబీఆర్ పార్కు కన్నా బాగా అభివృద్ధి చేస్తామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం 1,2వ ఫేజులలో పార్కుల ఏర్పాటుకు ముందుకు రాలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో పార్కుల ఏర్పాటుకు ముందుకు వచ్చి నిధులు కేటాయించారన్నారు. ఇండోర్ స్టేడి యంలు, స్విమ్మింగ్ పూల్స్, షటిల్ కోర్టులు నిర్మించాం అని తెలిపారు. రమ్య గ్రౌండ్స్‌లో జిల్లా పరిషత్ పాఠశాలకు శంకుస్థాపన చేసి, ఆ స్కూలుకు నంద'మూరి తారక రామారావు పేరును పెట్టనున్నామని తెలిపారు. చెరువుల సర్వే చేయించి, కబ్జా నుండి కాపాడేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఐడియల్ చెరువు వద్ద బతుకమ్మ, వినాయక, దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేస్తామనీ, 18 నెలలో సుందరీకరణ పనులు పూర్తి చేస్తామన్నారు. రానున్న కాలంలో ఎస్.టి.పి.లు ఏర్పాటు చేసి, చెరువులలో డ్రయినేజీ నీరు కలవకుండా తగిన ప్రణాళికలు సిద్ధం చేశామని వెల్లడించారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించే విధంగా ఇప్పటికే వేల కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించామని, నూతనంగా నర్సాపూర్ చౌరస్తా నుంచి ఫతేనగర్ మీదుగా అండర్ పాస్ నిర్మాణం , కూకట్ పల్లి మెట్రో ట్రక్ పార్క్ నుంచి మరో అండర్ పాస్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు.. డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు అడుసు మిల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేలకోట్ల నిధులతో కేపిహెచ్‌బీ డివిజన్ ను అభివృద్ధి పరిచాం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బీఆర్ఎస్ ప్రభుత్వం వేలకోట్ల నిధులతో కేపిహెచ్‌బీ డివిజన్ ను అభివృద్ధి పరిచామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కేపిహెచ్‌బీ డివిజన్ 9వ ఫెస్‌లో బీఆర్ఎస్ కార్యాలయంలో కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయనతో పాటు కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయా లన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేటట్లు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ స్థాయి కమిటీలను వెంటనే నియమించాలని సూచిం చారు. బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి , సీనియర్ నాయకులు సాయి బాబా చౌదరి, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, రాజేష్ వెంకట్రెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఒక గంట వ్యాయామం చేయాలి : ఎమ్మెల్యే

నిత్యం ప్రతి ఒక్కరూ ఒక గంట వ్యాయామం చేస్తే వారికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ డివిజన్ గోపాల్‌నగర్‌లో నిర్వహించిన 5 కే రన్ కార్యక్రమానికి ఆయనతో పాటు స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులు అజయ్ సునీల్ కాలనీవాసులను అభినందించారు. డివిజన్‌లో అన్ని ప్రాంతాల్లో క్రీడలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. గోపాల్ నగర్‌లో కూడా అన్ని మౌలిక సదుపా యాలతో తీర్చిదిద్దామన్నారు. ఎక్కడికక్కడ ఓపెన్ జిమ్‌లు కీడామై దానాలు ఉన్నాయని, ప్రజలు వీటన్నింటిని ఉపయోగించుకోవాలని సూచించారు డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి.. సీనియర్ నాయకులు సాయిబాబా చౌదరి తదితరులు పాల్గొన్నారు.



టీ20 ఎరీనా ఏ గేమ్ జోన్ ప్రారంభం

- నటుడు శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే...

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని మిథిలా నగర్ (ప్రగతి నగర్) సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "టీ20 ఎరీనా ఎ గేమ్ జోన్"ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కేపి వివేకానంద ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, నిర్వాహకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని టిఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం వివిధ ప్రాంతాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో పెద్ద ఎత్తున సుమారు 150 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే ఈరాష్ట్రానికి, దేశానికి శరణ్యమన్నారు. కేసీఆర్ అభివద్ధి పితామహుడని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక వాళ్లకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందించేలా కషి చేయాలన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ పరిధిలోని గాజులరామారం గ్రామంలో ముత్యాలమ్మ జాతర ఉత్సవాలు ఆదివారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ రాజయ్య, సురేష్, నర్సింహా, బిక్షపతి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డయాబెటిక్ ఫుట్ అండ్ పాడియాట్రీ ఇనిస్టిట్యూట్ ప్రారంభం

నవతెలంగాణ - హైదరాబాద్

భారతదేశంలో ప్రీమియర్ డయాబెటిక్ ఫుట్ కేర్ ఫెసిలిటీలో ఒకటైన డాక్టర్ ఆర్‌కె డయాబెటిక్ ఫుట్ అండ్ పొడియాట్రి ఇనిస్టిట్యూట్ మరియు రాకేష్ ఝున్‌ఝున్‌వాలా అంపుటేషన్ ప్రివెన్షన్ సెంటర్ నేడు అధికారికంగా చెన్నైలోని కోలాథూర్ వద్ద భారతదేశపు మొట్టమొదటి డయాబెటిక్ ఫుట్ అండ్ పొడియాట్రీ ఫెసిలిటీ ప్రారంభించింది. ఈ అత్యాధునిక సదుపాయంలో ఉన్న గెయిట్ ఎనాలిసిస్ ల్యాబ్‌ను చారిటబల్ ఎండోమెంట్స్ శాఖామాత్యులు పీ కె శేఖర్ బాబు ప్రారంభించారు. ఈ వినూత్న కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటంటే ప్రపంచ శ్రేణి ఫుట్ కేర్ చికిత్సను భారతదేశంలో కేవలం డయాబెటిక్ రోగులకు మాత్రమే అందించడం కాకుండా ఈ డయాబెటిక్ ఫుట్ స్థితి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, ముందుగానే వ్యాధి తీవ్రతను గుర్తించడం ద్వారా వైకల్యం నిరోధించడం. అందువల్ల వారు తమ కలలు, గౌరవం, ఆత్మవిశ్వాసం అన్నీ కోల్పోవచ్చు. డాక్టర్ ఆర్కే ఇనిస్టిట్యూట్ వ్యాధిగ్రస్తుల గాయాలను శారీరకంగా మాత్రమే కాదు మానసికంగానూ నయం చేసేందుకు ప్రయత్నిస్తుంది, వారు కోల్పోయిన చిరునవ్వు, ప్రశాంతత, స్వతంత్ర్య జీవితాన్ని సైతం తిరిగి వారికి బహుమతిగా అందిస్తుంది.

ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ పార్క్‌లో రూ.11 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ కేర్ హెూమియోపతి ఆల్వాల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. సేవా కార్యక్రమానికి ముందుకొచ్చిన డాక్టర్ కేర్ హెూమియోపతి వారికి అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుమీర్ సింగ్, సంజీవరెడ్డి, సుభాష్, శ్రీదేవి, రాజు, బ్రిజేష్ ఝా, రామకృష్ణ శర్మ మరియు వార్డ్ సభ్యులు సుధాకర్ గౌడ్, ఇందిరా రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

యాదవుల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ - కూకట్ పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ జయనగర్‌లో ఆదివారం యాదవ, కురుమ సంఘం సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివేకానంద నగర్, కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్లకు చెందిన యాదవులు పాల్గొని కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా దాసరి నర్సింగ్ యాదవ్‌ను ఎన్నుకోగా, అధ్యక్షులుగా ఎక్కల్ దేవ్ శ్రీకాంత్ యాదవ్‌ను అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శులుగా కాశీనాథ్ యాదవ్, కుమార్ యాదవ్, కార్యదర్శులుగా నాగరాజు యాదవ్, శ్రీనివాస్ కురుమ, సలహాదారులుగా సత్యనారాయణ యాదవ్, పర్వతాలు యాదవ్, త్రినాథ్ యాదవ్, అంజన్ యాదవ్, వేణు యాదవ్‌లను, ఉపాధ్యక్షులుగా వేణు యాదవ్, నిరంజన్ యాదవ్, భాలు యాదవ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తమపై నమ్మకంతో ఈ పదవులను ఇచ్చి ఎన్నుకున్నందుకు యాదవ సోదరులకు, పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇక నుంచి యాదవుల హక్కుల కోసం, అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తామని, ఎటువంటి కార్యక్రమమైన ముందుండి నడిపిస్తామని పేర్కొన్నారు. యాదవుల అభివద్ధికి తమ వంతు తోడ్పాటును అందిస్తూ ఏ అవసరం వచ్చినా కమిటీకి తెలియపరిచి, చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీరప్ప యాదవ్, మల్లీ యాదవ్, రాజు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం యాదవ్, గంటి వేణు యాదవ్, అనిల్ యాదవ్, రాము యాదవ్, అనిల్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, కడియాల వేణు యాదవ్ తదతరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచే ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని అప్పుడే భవిష్యత్తులో తప్పక ఎదుగుతారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ విద్యార్థులకు సూచించారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ సూర్య నగర్ లోని యోధా షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో న్యూ రాజస్థానీ మాలి సమాజ్ ఫంక్షన్ హల్‌లో జరిగిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆదివారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, శాస్త్ర, సాంకేతిక రంగాలలో రాణించాలన్నారు. అప్పుడే ఉన్నత శిఖరాలధిరోహిస్తారని తెలిపారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జైసింగ్ భాటి, వికాస్ గెహ్లాట్, హనుమాన్ కచావా, హరక్ చంద్ సంక్ల, అనిల్ భాటి తదితరులు పాల్గొన్నారు.







కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు

కేరళ వంటి ప్రభుత్వం రావాలి

మహాసభల్లో వివిధ రాష్ట్రాల ప్రతినిధుల ఆశాభావంఅవనిలో సగం... ఆకాశంలో సగం... సమాజంలో సగం... ఉత్పత్తిలో సగభాగంగా ఉన్న మహిళాలోకానికి అవకాశాల్లోనూ, నిర్ణయాధికారంలోను సగభాగం కావాలంటూ... తమ హక్కుల సాధానకై నిరంతరం ఉద్యమిస్తున్న ఐద్వా 13వ అఖిల భారత మహాసభలు మూడవరోజు ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగాయి. సంఘం జాతీయ కార్యదర్శి మరియం ధావలే ప్రవేశపెట్టిన కార్యక్రమాలు, సంఘ నిర్మాణ నివేదికపై అన్ని రాష్ట్రాలు గ్రూపులుగా చర్చించారు. విమర్శనాత్మకంగా తమ లోపాలను, విజయాలను చర్చల్లో ప్రవేశపెట్టారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకోసం విభిన్న కార్యక్రమాలు చేపడుతుందని, అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా వున్నదనీ తమ రాష్ట్రంల్లో కూడా ఇలాంటి ప్రభుత్వం రావాలనీ, వచ్చేలా కృషి చేస్తామంటూ 13వ మహాసభ స్ఫూర్తితో ప్రతినిధులు ప్రతినబూనారు.

తిరువనంతపురం, ఎం.సి.జోసఫీన్ నగర్ నుంచి సలీమా

ఉద్యమాలు ఉధృతం చేస్తాం...

పశ్చిమ బెంగాల్ ప్రతినిధి మాట్లాడుతూ తమ రాష్ట్రంలో తృణమూల్ అత్యంత నిరంకుశత్వంగా వ్యవహరిస్తోందన్నారు. దాడులు చేస్తుందన్నారు. వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొంటూ ఐద్వా ముందుకు పోతుందన్నారు. కరోనా సమయంలో ప్రజలకు, రోగులకు, వలస కార్మికులకు అద్భుతమైన సేవలు అందించామన్నారు. 13వ మహాసభ స్ఫూర్తితో అభ్యుదయ వాదులతో కలిసి ఐద్వా భవిష్యత్ లో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. గుజరాత్ ప్రతినిధి హన్నా మరియా మాట్లాడుతూ గుజరాత్ ప్రజలు అత్యంత భయంకర పరిస్థితుల్లో వున్నారన్నారు. మోడీ బయట ప్రచారం చేస్తున్నట్టు రాష్ట్రం లోపల లేదన్నారు. సమస్యలపై పనిచేసేంత శక్తి అక్కడ ప్రస్తుతం తమకు లేదని భవిష్యత్ లో పెంచుకుంటామన్నారు. తమ రాష్ట్రంలో కూడా కేరళ మాదిరిగా మహిళా సమానత్వం కోరుకునే పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషిచేస్తామన్నారు.

లింగ సమానత్వంపై దృష్టి...

కేరళ ప్రతినిధి బిందు మాట్లాడుతూ తమ రాష్ట్రంలో పినరయ్ విజయన్ నాయకత్వంలో వామపక్ష ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం ఎంతో కృషిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రేషన్ కూడా తగ్గిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా 16 రకాల నిత్యావసర సరకులు ఇచ్చి తమ ఆకలి తీరుస్తుందన్నారు. అయితే రాష్ట్రంలో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా అంధవిశ్వాసాల వల్ల మహిళలు హింసకు, లైంగిక దాడులకు గురవుతున్నారన్నారు. ఒక జిల్లాలో మహిళను నరబలి ఇస్తే దీనిపై ఐద్వా పెద్ద ఎత్తున పోరాటం చేసిందన్నారు. ఐద్వా పిలుపునందుకొని ఇలాంటి ఘటనలకు వ్యతిరేకంగా ప్రతి ఇంటి



నుండి మహిళలు ప్లేకార్డ్స్ చేతబట్టి ఉద్యమంలో భాగస్వాములయ్యారన్నారు. లైంగిక దాడులకు, లింగ వివక్షకు వ్యతిరేకంగా విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి పని చేస్తామన్నారు. ఈ విధంగా అన్ని రాష్ట్రాల నుంచి 40 మంది ప్రతినిధులు తమ ఉద్యమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి మూడేండ్ల కాలపు సంఘ ఆదాయ వ్యయాలను ప్రవేశపెట్టారు.

సభ్యత్వాన్ని పెంచుకుంటాం...

మా కార్యకర్తలను అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నాం. మాస్ క్లాసులు కూడా నిర్వహించాం. రాష్ట్ర, జిల్లా కమిటీలు క్రమం తప్పకుండా జరుపుకుంటున్నాం. ఒంటరి మహిళలు, మైనారిటీ మహిళల కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశాం. కానీ అవి సక్రమంగా పని చేయించలేకపోయాం. మానవి పేరుతో సంఘం ఆధ్వర్యంలో ద్వైమాస పత్రిక తీసుకొస్తున్నాం. భవిష్యత్ లో కేరళ మాదిరిగా మా రాష్ట్రంలోనూ ఐద్వా సభ్యత్వాన్ని పెంచు కోవాలని నిర్ణయించుకున్నాం.

- సృజన, తెలంగాణ ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు



హింసకు వ్యతిరేకంగా...

2021లో మా రాష్ట్ర మహాసభలు జరుపుకున్నాము. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో 3000 మంది మహిళలు హాజరయ్యారు. కరోనా సమయంలో కొన్ని ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్ళి ప్రజలకు ఆహారం అందించాం. రోగుల కోసం ప్రత్యేకంగా ఐసొలేషన్ సెంటర్లు నడిపాం. శానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేశాం. గ్యాస్ ధరలు పెరిగినపుడు ఉద్యమం చేశాం. ఇండ్లులేని పేదలకు గుడిసెలు వేయించడంలో, పట్టాలు ఇప్పించడంలో ఐద్వా కీలకపాత్ర పోషించింది. ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తున్నాం. అనేక జిల్లాల్లో లీగల్ సెల్స్ ఏర్పాటు చేసి మహిళలకు ఉచిత న్యాయసలహాలు ఇస్తున్నాం. హింసకు, లైంగిక దాడులకు వ్యతిరేకంగా నిత్యం పోరాడుతున్నాం. ఇంకా మా శక్తి పెంచుకుని పోరాటాలు చేయాలని నిర్ణయించుకున్నాం.

- గీత, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు



370 ఆర్టికల్ వెనక్కు తీసుకోవాలి...

మొదటిసారి మేం ఐద్వా మహాసభలకు వచ్చాం. కొత్తగా రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసుకున్నాం. జమ్ము, కాశ్మీర్ లో పరిస్థితి గతంలో మాదిరిగా లేదు. మోడీ మా గురించి ఆలోచించకుండా అంబానీ, అదానీల కోసం 370 రద్దు చేశారు. కాశ్మీర్ లో అంబానీకి చెందిన పెద్ద మాల్ ప్రారంభమయింది. మా రాష్ట్రం ఓ ప్రత్యేక పరిస్థితిలో ఏర్పడింది. ఇప్పుడు మా భూమిపై మాకు హక్కు లేకుండా పోయింది. అందుకే మా ఆర్టికల్ 370 ని వెనక్కు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

- లతీఫా, కాశ్మీర్





దాడులకు భయపడం...

రాష్ట్రంలో బీజేపీ అధికారంలో వుంది. మాపై తీవ్రమైన దాడులు చేస్తున్నారు. సమావేశాలకు హాజరైతే చంపేస్తామని బెదిస్తున్నారు. వాళ్ళను కాదని వెళితే ఇండ్లు, ఆఫీసులు తగలబెడుతున్నారు. గిరిజన ప్రాంతాల నుంచి ప్రజలు బయటకు రావడానికే భయపడుతున్నారు. మహిళలపై లైంగిక దాడులు చేసి చంపేస్తున్నారు. వాళ్ళు ఎన్ని దాడులు చేసినా భయపడకుండా ఉద్యమాలు చేస్తున్నాం.

- రూపాగంగూలి, త్రిపుర

కర్నాటకను ముఖద్వారంగా చేసుకున్నారు...



దేశంలో మతోన్మాదం పెరిగిపోతోంది. బీజేపీ ప్రజల మెదడును మతోన్మాదంతో నింపుతుంది. దక్షిణ భారతదేశంలోకి ప్రవేశించడానికి కర్నాటకను ముఖద్వారంగా చేసుకుంది. మేం కర్నాటకలో ఐద్వాగా ఎన్నో కార్యక్రమాలు చేశాం. అయితే ఉపాధి హామీ పథకం పై మేం చేసిన కృషి ఎంతో గొప్పది. పేదలకు పని దొరికేలా, వేతనాలు దొరికేలా చేశాం. వారి కడుపులు నింపడానికి ఎంతో పోరాటం చేశాం. అయితే మనం పేదల పొట్ట పట్టుకుంటే మతోన్మాదులు వారి బుర్రలను పట్టుకున్నారు. హిందుత్వం అనే ఆయుధాన్ని వాడుకొని ప్రజలను వారివైపున కు తిప్పుకునేందుకు కషి చేస్తున్నారు. మనం వీటిని తిప్పికొట్టాలి. మనువాదానికి, సాంప్రదాయ వాదానికి వ్యతిరేకంగా పని చేయాలి.

- మీనాక్షి, కర్నాటక

మతోన్మాదాన్ని రెచ్చగొడుతుంది



మా మణిపూర్ రాష్ట్రంలో బీజేపీ అధికారంలో వుంది. సోషల్ మీడియాను ఉపయోగించుకొని మతోన్మాదాన్ని రెచ్చగొడుతుంది. ప్రజల ఆలోచనా విధానాన్నే మార్చేస్తుంది. మహిళలు ఇంటా బయటా ఎంతో శ్రమిస్తున్నారు. కానీ శ్రమకు తగ్గ ఫలితం లేదు. రోజుగడవక మైక్రోఫైనాన్స్ వారి వద్ద అప్పులు చేస్తున్నారు. వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. వాళ్ళు చేసే ఒత్తిడితో కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. బీజేపీ ప్రభుత్వం మా సమస్యల గురించి పట్టించుకోకుండి మతోన్మాదాన్ని పెంచుతుంది. సెంటిమెంట్ మాటలతో అధికారం నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుంది. దీనిపై ప్రజలకు అవగాన పెంచాలి.

ఆశా బాలా, మణిపూర్

సౌహార్ద సందేశం
వామపక్ష ప్రభుత్వాలు వస్తేనే...



కేరళ మహిళలు, పేదల కోసం విభిన్న కార్యక్రమాలు చేస్తుంది. ఇప్పుడే కాదు స్వాతంత్ర్యం రాకముందు నుండే ఇక్కడ మంచి చరిత్ర వుంది. 1956లో భూసంస్కరణలు అమలు చేశారు. అమ్మాయిల చదువుకు ప్రాధాన్యం ఇచ్చారు. కాబట్టే ఇప్పుడు కేరళ ఎడ్యుకేషన్ లో దేశంలోనే అగ్ర స్థానంలో వుంది. మహిళల అభివృద్ధికి చదువు చాలా ముఖ్యం. ఇది వామపక్ష ఉద్యమం ఎప్పుడో గుర్తించింది. విద్యాపరంగా చూస్తే.. అమ్మాయిల చదువు శాతం గుజరాత్ లో 34శాతం వుంటే కేరళలో 93.7శాతం వుంది. దీన్ని బట్టి మతోన్మాద పార్టీకి వామపక్ష పార్టీలకు తేడా మనకు స్పష్టంగా అర్థమవుతోంది. కాబట్టి వామపక్ష పార్టీలు అధికారంలోకి వస్తేనే మహిళా అభివృద్ధి. ఈ కృషిలో ఐద్వా కీలక పాత్ర కచ్చితంగా పోషిస్తుంది.

- రహీం, డివైఎఫ్ఐ కేరళ రాష్ట్ర కార్యదర్శి

పలు తీర్మానాల ఆమోదం

మహిళా శరణార్థుల పట్ల మానవత్వ విధానం...

అంతర్జాతీయ సంక్షోభాల కారణంగా శరణార్థులుగా దేశంలోకి వస్తున్న మహిళలపట్ల మానవత్వంతో వ్యవహరించాలని, ఆ మేరకు ఒక విధానాన్ని రూపొందించాలని ఐద్వా జాతీయ మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. వాటితో పాటు బిల్కిస్ బాను కేసులోని నిందితులను విడుదల చేయడాన్ని ఖండిస్తూ, ఆ దోషులను తిరిగి జైలుకు పంపాలని మరో తీర్మానం. అలాగే పశ్చిమబెంగాల్లో గంగానది వరద కట్టలు కొట్టుకుపోవడం వల్ల ప్రతి సంవత్సరం ముంపు బారిన పడుతున్న ప్రజానీకాన్ని ఆదుకోవాలని, హర్యానాలో అథ్లెట్ కు సంబంధించిన జూనియర్ కోచ్ పై లైంగిక వేధింపులకు పాల్పడిన క్రీడల మంత్రి సందీప్ సింగ్ ను పదవి నుంచి డిస్ మిస్ చేయాలని మరో తీర్మానం. ఉద్యమకారులపై, అభ్యుదయ వాదులపై, జర్నలిస్టులపై ఇటీవల కాలంలో పెరుగుతున్న దాడులను ఆపాలని, ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి, సాంప్రదాయ వాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్న మహిళలకు సంఘీభావం ప్రకటిస్తూ, ఉపాధిహామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని, చట్టం ప్రకారం పని దినాలు కల్పించాలని, పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ పథకాన్ని అమలు చేయాలనే తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ధమాకా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్

ప్రేక్షకులకు బిగ్ థాంక్స్



గ్రాండ్ గా జరిగిన ధమాకా 101 మాసివ్ ఫెస్టివల్ సెలబ్రేషన్స్ లో చిత్ర యూనిట్

మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ త్రినాథరావు నక్కిన మాస్ యాక్షన్ కమర్షియల్ ఎంటర్ టైనర్ 'ధమాకా'. రవితేజ సరసన టాలీవుడ్ ఫేవరేట్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా నటించింది. నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ గ్రాండ్ గా నిర్మించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందిన ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. డిసెంబర్ 23న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ధమాకా' అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ కలెక్ట్ చేసి మాసీవ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ధమాకా 101 %జక్మ% మాసివ్ సెలబ్రేషన్ ని గ్రాండ్ గా నిర్వహించారు. ఈ వేడుకలో మేకర్స్, మీడియా ప్రతినిధుల చేతుల మీదగా చిత్ర యూనిట్ కు మెమెంటోలను ప్రదానం కార్యక్రమం గ్రాండ్ గా జరిగింది.

అనంతరం మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ.. చాలా అనందంగా వుంది. దర్శకుడు త్రినాథరావు,రచయిత ప్రసన్నకి అభినందనలు. శ్రీలీలకి కంగ్రాట్స్. ఇలాంటి కంగ్రాట్స్ ఇంక వింటూనే వుండాలి. భీమ్స్ ఇలాగనే ఇరగదీసేయాలి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్ , వివేక్ కూచిభొట్లకి బిగ్ కంగ్రాట్స్. ఎక్కడా రాజీపడకుండా చేశారు. చాలా పాజిటివ్ గా వుంటారు. వారు నెక్స్ లెవల్ వెళ్తున్నారు. మీడియాతో మెమెంటోలు ఇవ్వడం చాలా బావుంది. మీడియాకి కృతజ్ఞతలు. వంశీ శేఖర్ కి థాంక్స్. అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు" తెలిపారు.

శ్రీలీల మాట్లాడుతూ.. రవితేజ నాకు బిగ్ బ్లాక్ బస్టర్ ఇచ్చారు. నా కెరీర్ బిగినింగ్ లో ఆయనతో పని చేసే అవకాశం రావడం, ఇంత పెద్ద సక్సెస్ రావడం చాలా ఆనందంగా వుంది. రవితేజ నాలో గొప్ప ఆత్మ విశ్వాసం నింపారు. రవితేజ గొప్ప స్ఫూర్తి. ధమాకాని మాస్ హిట్ చేసిన ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు" తెలిపారు

డైరెక్టర్ త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ..ధమాకా కథకు ఓంకారం చుట్టిన ప్రసన్న కి ముందుగా కృతజ్ఞతలు. ఆయనకి పక్కనే నిలబడిన మరో రచయిత సాయి కృష్ణకి కృతజ్ఞతలు. ఈ కథని మొదట విని ఓకే చేసిన వివేక్ గారికి కృతజ్ఞతలు. తర్వాత మాస్ మహారాజా రవితేజ దగ్గరికి వెళ్లాం. ఆయన ఈ సినిమాకి శ్రీకారం చుట్టారు. తర్వాత శ్రీలీల ప్రాజెక్ట్ లోకి వచ్చారు. చాలా అద్భుతంగా చేసింది. భీమ్స్ పాటలు తో ధమాకాకి ఒక వేవ్ తీసుకొచ్చారు. ఆల్బమ్ ఇరగదీశారు. కెమరామెన్ కార్తిక్ ఘట్టమనేని అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర కూడా అద్భుతమైన సెట్స్ వేశారు. రామ్ లక్ష్మణ్ మాస్టర్స్, వెంకట్ మాస్టర్ అద్భుతమైన యాక్షన్ డిజైన్ చేశారు. శేఖర్ మాస్టర్, యష్ మాస్టర్, జానీ మాస్టర్ మాస్ ని మెస్మరైజ్ చేసే కొరియోగ్రఫీ అందించారు. జయరాం గారు, రావు రమేష్ , ఆది, కుమరన్, ప్రవీణ్, సచిన్, తనికెళ్ళ భరణి అందరూ అద్భుతంగా చేశారు. రావు రామేష్ , ఆది ట్రాక్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రొడక్షన్ టీం అందరికీ కృతజ్ఞతలు. మేకప్, కాస్ట్యుమ్స్.. మిగతా టీమ్స్ అందరికీ కతజ్ఞతలు. కాసర్ల శ్యామ్, రామజోగయ్య శాస్త్రీగారు అద్భుతమైన లిరిక్స్ రాశారు. మంగ్లీ అద్భుతంగా పాడటంతో పాటు రవితేజ గారి ఎలివేషన్ మ్యూజిక్ లో ఆమె వాయిస్ మెస్మరైజ్ చేసింది. సింగర్స్ అందరూ అద్భుతంగా పాడారు. నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్ గట్స్ కి మెచ్చుకోవాలి. సినిమాని అద్భుతంగా నిర్మించడంతో పాటు భారీ ప్రమోషన్స్ చేశారు. ఎక్కడ చూసినా ధమాకానే. భారీగా రిలీజ్ చేశారు. విశ్వప్రసాద్, వివేక్ కృతజ్ఞతలు. పీపుల్ మీడియా స్టాప్ కి కృతజ్ఞతలు. మా పీఆర్వో లు వంశీ శేఖర్ అద్భుతంగా ప్రమోషన్స్ చేశారు. ధమాకా విజయానికి వాళ్ళు కూడా ఒక కారణం. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్ చాలా హార్డ్ వర్క్ చేశారు. అందరికీ పేరుపేరునా థాంక్స్. డిస్ట్రిబ్యుటర్స్ , ఎగ్జిబిటర్స్ చాలా సంతోషంగా వున్నారు. రవితేజ నాకు చాలా గొప్ప ప్లాట్ ఫామ్ ఇచ్చారు. అందరినీ హ్యాండిల్ చేస్తూ ఈ సినిమాని ఇక్కడి వరకూ తీసుకొచ్చా. ఈ సక్సెస్ వచ్చినందుకు చాలా ఆనందంగా వుంది. ఈ సక్సెస్ కి శ్రీకారం చుట్టిన మా బాస్ రవితేజకి ఒక అభిమానిగా తలవంచి నమస్కారం చేస్తున్నాను" అన్నారు.

నిర్మాత టిజి విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ.. ధమాకని బ్లాక్ బస్టర్ చేసిన ఆడియన్స్ కి కృతజ్ఞతలు. మాకు సపోర్ట్ చేసిన మీడియాకు కృతజ్ఞతలు. ఈ అవకాశం ఇచ్చిన రవితేజ గారికి కృతజ్ఞతలు. శ్రీలీలతో పాటు మిగతా నటీనటులందరికీ కృతజ్ఞతలు. అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చిన భీమ్స్ కి థాంక్స్. , డైరెక్టర్ త్రినాథరావు, రైటర్ ప్రసన్న, మిగతా సాంకేతిక నిపుణులకు, మా ప్రొడక్షన్ టీంకు కృతజ్ఞతలు" తెలిపారు.

నిర్మాత వివేక్ మాట్లాడుతూ., ధమాకా ఇంత పెద్ద విజయం సాధించినందుకు చాలా అనందంగా వుంది. దీనికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు.

ప్రసన్న మాట్లాడుతూ.. ఎప్పుడో మొదలైన ఒక ఆలోచన ఈ రోజు వందకోట్ల షీల్డ్ వరకూ వచ్చిందంటే ఒక రచయితగా చాలా ఆనందంగా వుంది. ఈ అనందం నాకు ఇచ్చిన విశ్వప్రసాద్‌కి, వివేక్ కి కృతజ్ఞతలు. రవితేజ గారు మమ్మల్ని మరో స్థాయిలోకి తీసుకెళ్ళారు. ఈ సినిమాతో సెటిల్ అయిపోయాననే ఫీలింగ్ వచ్చింది. కోవిడ్ తర్వాత క్రాక్ సినిమాతో థియేటర్ కి గేట్లు తెలిచారు. ఓటీటీ తర్వాత థియేటర్ కి రారు అనుకునే సమయంలో ధమాకాతో మరోసారి గేట్లు తెరిచారు. రవితేజ గారి అభిమానులు చూపిన ప్రేమని మర్చిపోలేను. శ్రీలీల రాకెట్ లా దూసుకెల్తుంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ కృతజ్ఞతలు.దర్శకుడు త్రినాథరావు గారి మాస్ పల్స్ ఈ సినిమాని ఇంతగొప్పగా తీయడానికి కారణం. ఈ సినిమాతో మరోసారి ఆయనతో పని చేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. మమ్మల్ని ఎంతగానో సపోర్ట్ చేసిన మీడియాకి ప్రత్యేక కృతజ్ఞతలు" తెలిపారు.

ఈ కార్యక్రమంలో భీమ్స్ సిసిరిలియో, ప్రవీణ్ పూడి, నాగేంద్ర, ప్రవీణ్ , కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

'అమిగోస్'.... సినిమాపై అంచనాలను పెంచేసిన టీజర్



నందమూరి కళ్యాణ్ రామ్ నటనలో మరో కొత్త కోణాన్ని ఎలివేట్ చేస్తోన్న 'అమిగోస్'.... సినిమాపై అంచనాలను పెంచేసిన టీజర్


నాతోనే క్యాట్ అండ్ మౌస్ గేమ్ ఆడతార్రా? అని సీరియస్‌గా అంటున్నారు నందమూరి కళ్యాణ్ రామ్. అసలు ఆయనతో ఇంతకీ క్యాట్ అండ్ మౌస్ గేమ్ ఆడింది ఎవరు? అని అనుకుంటే అది మరో ఇద్దరు నందమూరి కళ్యాణ్ రామ్‌లు. అయ్యో! ఇదేంటి కళ్యాణ్ రామ్‌తో అయనే మరో ఇద్దరు వ్యక్తులుగా మారి గేమ్ ఆడుతున్నారని తెగ ఆలోచిస్తున్నారా? ఇదొక ఫజిల్‌లాగా అనిపిస్తుందా? అయితే ఈ ఫజిల్‌కు సొల్యూషన్ దొరకాలంటే మాత్రం 'అమిగోస్' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.

వైవిధ్యమైన సినిమాలు, పాత్రలు చేయటానికి ఆసక్తి చూపించి హీరోస్‌లో ముందు వరుసలో ఉండే స్టార్ నందమూరి కళ్యాణ్ రామ్. అయన చేస్తున్న సినిమాలే అందుకు ఎగ్జాంపుల్స్‌గా చెప్పుకోవచ్చు. గత ఏడాది బింబిసార వంటి డిఫరెంట్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన కళ్యాణ్ రామ్ ఇప్పుడు అమిగోస్ అంటూ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. 'అమిగోస్'.... ఈ టైటిల్ ఏంటి కొత్తగా ఉందని అనిపిస్తుంది. టైటిలే కాదు.. కాన్సెప్ట్ కూడా టాలీవుడ్ ఆడియెన్స్‌కు ఓ సరికొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను ఇస్తుందని అంటున్నారు దర్శకుడు రాజేంద్ర రెడ్డి.

కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటానికి ఎప్పుడూ ముందుండే కళ్యాణ్ రామ్ మరోసారి రాజేంద్ర రెడ్డి అనే డెబ్యూ డైరెక్టర్‌తో కలిసి చేసిన చిత్రమే 'అమిగోస్'. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం ఫిబ్రవరి 10న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ లెవల్లో విడుదలవుతుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. మరోవైపు సినిమా ప్రమోషనల్ యాక్టివిటీస్ కూడా ఆడియెన్స్‌ను ఎట్రాక్ట్ చేస్తుంది. అందులో భాగంగా ఆదివారం (జనవరి 8) రోజున 'అమిగోస్' టీజర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్ట్స్ లెవల్‌కు చేరాయి.

ఇప్పటి వరకు తాను చేసిన పాత్రలకు భిన్నంగా 'అమిగోస్' చిత్రంలో కళ్యాణ్ రామ్ త్రిపాత్రాభినయం చేశారు. ఎంటర్‌ప్రెన్యూరర్‌గా, సాఫ్ట్ వేర్ ఇంజనీర్‌గా, క్లిలర్‌గా ... ఓ కళ్యాణ్ రామ్ పాత్రను మరో కళ్యాణ్ రామ్ చంపాలనుకోవటం.. దాని చుట్టూ జరిగే ఆసక్తికరమైన కథ.. మూడు పాత్రలు ఒక చోట కలుసుకోవటం.. అసలు ఒకేలా ఉన్న ఆ ముగ్గురు ఎవరు? అన్నదమ్ములా.. స్నేహితులా .. అసలు ఒకరినొకరు ఎందుకు చంపుకోవాలనుకుంటున్నారు? ఇలాంటి ఎగ్జయిటింగ్ ప్రశ్నలెన్నో టీజర్ చూస్తుంటే మనసులో క్రియేట్ అయ్యాయి. ఈ ఎగ్జయిట్‌మెంట్‌ను పెంచేలా మేకర్స్ త్వరలోనే ట్రైలర్‌ను విడుదల చేస్తున్నారు. అయితే సమాధానం దొరకాలంటే మాత్రం ఫిబ్రవరి 10 వరకు ఆగాల్సిందే.

కళ్యాణ్ సరసన ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తుంది. జిబ్రాన్ సంగీతం అందిస్తోన్న ఈ చిత్రానికి ఎస్.సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్‌గా.. తమ్మిరాజు ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.



సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తున్న జీ5 ఏటీఎం

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్, స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు ఓటీటీలోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఉస్తాద్ భగత్‌సింగ్ డైరక్టర్ హరీష్ శంకర్ రాసిన కథతో తెరకెక్కింది ఏటీఎం వెబ్‌సిరీస్. బిగ్‌బాస్ తెలుగు 5 టైటిల్ విన్నర్ వీజే సన్నీ కూడా ఈ సిరీస్‌తో ఓటీటీలోకి ప్రవేశిస్తున్నారు. ఏటీఎం ట్రైలర్‌ని ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ ఇవాళ ఆవిష్కరించారు.

సి చంద్రమోహన్ దర్శకత్వం వహిస్తున్న వెబ్‌సిరీస్ ఇది. డీజే, గబ్బర్‌సింగ్ చిత్రాల ఫేమ్ హరీష్‌శంకర్ స్టార్ షో రన్నర్. జీ5 ఈ వెబ్‌సిరీస్‌ని తీసుకుంది. దోపిడీ నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ ఇది. జనవరి 20 నుంచి జీ5లో ప్రసారమవుతుంది.

గద్దలకొండ గణేష్ డైరక్టర్ హరీష్ శంకర్ మాట్లాడుతూ దోపిడీ జోనర్‌లో రాసే కథల్లో చాలా పొటెన్షియల్ ఉంటుంది. సెట్టింగ్ రియలిస్టిక్‌గా ఉంటుంది. ఈ సిరీస్‌లో దొంగలు రొటీన్‌గా ఉండరు. వాళ్లల్లో ఓ ప్రత్యేకత ఉంటుంది. వీజే సన్నీ కీ రోల్ చేశారు. స్లమ్ లైఫ్ మీద అతనికున్న ఫ్రస్ట్రేషన్ కనిపిస్తుంది. నవాబ్ తరహా జీవితాన్ని కోరుకున్న అతను ఏం చేశాడనేది ఆసక్తికరం.

సిరీస్ గురించి ఇంతకు మించి ఎక్కువ చెప్పదలచుకోలేదు. పిల్లీ ఎలుకా గేమ్‌లాగా ఉంటుంది. ఓ వైపు నవ్విస్తూనే ఉంటుంది. చాలా కొత్త ప్రయత్నం చేశాం అని అన్నారు.

పవర్ ఫుల్ ఫోర్సుల వల్ల కార్నర్ అయిన నలుగురు చిన్న దొంగల రోలర్ కోస్టర్ ఈ సిరీస్. ప్రాణాలతో బతికి ఉండాలంటే కొన్ని కోట్ల రూపాయలను దోపిడీ చేయాల్సిన పరిస్థితుల్లోకి నెట్టబడిన వాళ్ల కథే ఇది. సుబ్బరాజు చాలా స్ట్రాంగ్ రోల్ ప్లే చేశారు అని నిర్మాత హర్షిత్ రెడ్డి అన్నారు.

వీజే సన్నీ, కృష్ణ, రవిరాజ్, రాయల్ శ్రీ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. సి.చంద్రమోహన్ దర్శకత్వం వహించారు. ప్రశాంత్ ఆర్. విహారి సంగీతం సమకూర్చారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

పనిని అడ్డుకుంటాం

- మూడవ రోజుకు చేరిన ఔట్ సోర్సింగ్ వర్కర్స్ నిరవధిక సమ్మె



నవతెలంగాణ-ఖమ్మం

మూడేండ్లుగా తమకు రావాల్సిన జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న హాస్టల్ డైలీవేజ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె ఆదివారం మూడవరోజుకు చేరుకుంది. ఖమ్మం పట్టణంలోని ఎన్ఎస్టీ రోడ్ గిరిజన హాస్టల్ వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు నర్రా రమేష్, కాంపాటి వెంకన్న మాట్లాడుతూ.. జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. చివరికి ఇంట్లో ఉన్న కొద్దిపాటి బంగారాన్ని తాకట్టు పెట్టి కుటుంబాలను నడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ జీతాలు ఇవ్వకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని, సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తే కార్మికులను ఐక్యం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రత్యామ్నాయం పేరుతో జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తే సోమవారం వారిని అడ్డుకుంటామని తెలిపారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు వీళ్ళ ఆర్థిక ఇబ్బందులను గుర్తించి సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బోడపట్ల సుదర్శన్, బాదావత్ లక్ష్మ సంతోష్, లక్ష్మి దేవి, వీరమ్మ, మోహన్, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఒకే పని ...జీతాలు వేర్వేరు

- మెడికల్ కాలేజీల ఏర్పాటుతో పారామెడికల్ సిబ్బంది పట్ల వివక్ష
- వైద్యవిధాన పరిషత్ ఉద్యోగుల ఇబ్బందులు తీరేనా?
- ట్రెజరీ జీతాలుండవు...హెల్త్ కార్డులకు దిక్కుండదు
- అయినా జీవో నెంబర్ 317 అమలు కాదు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఒక శాఖలో పని చేస్తూ ఒకే రకమైన పని చేస్తున్న వారికి ఒకే రీతిగా జీతాలొస్తాయి. సౌకర్యాలు కూడా సమానంగా ఉంటాయి. ఇబ్బందులున్నా అందరికీ ఒకేలాగా ఉంటాయి. ఇది సాధారణంగా అందరికి ఉండే భావన. కాని అది వైద్యారోగ్యశాఖకు వర్తించదు. ఆ శాఖలో మిగిలిన విభాగాల్లో పని చేస్తున్న సిబ్బందితో పోలిస్తే వైద్య విధాన పరిషత్‌లో పని చేసే వారికి అదనపు సమస్యలున్నాయి. అవి ఇప్పటివీ కావు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం ముందు నుంచి ఉన్న సమస్యలు. తెలంగాణ వస్తే తమ సమస్యలన్ని పరిష్కారమవుతాయని భావించారు. అప్పటికీ పరిష్కారం కాకపోగా తెలంగాణ వైద్య విధాన పరిషత్‌కు పూర్తి స్థాయిలో పని చేసే కమిషనర్ వస్తే తీరుతాయనుకున్నారు. అయినప్పటికీ అవే సమస్యలు వెంటాడుతుండటంతో పదే పదే ఉన్నతాధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ వినతిపత్రాలు సమర్పించుకుంటూ ఆశతో ఎదురు చూస్తున్నారు.

జోన్ల వారి విభజన ఎప్పుడు?

వైద్యారోగ్యశాఖలోని ఇతర విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు జోన్ల వారీగా విభజన జరుగుతుంటే వైద్యవిధాన పరిషత్‌లో మాత్రం ఇప్పటికీ బదిలీలకు అవకాశం కల్పించలేదు. 010 పద్దు ద్వారా జీతాలు చెల్లింపు లేకపోవడం, ఆరోగ్యశాఖలో పని చేస్తున్న వారికి హెల్త్ కార్డులు కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఈ విభాగంలో పని చేస్తున్న నర్సుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. గత 20 ఏండ్లుగా పదోన్నతులు రాకపోవడంతో పాటు తమతో పాటు ఉద్యోగాల్లో చేరిన వారు ఉన్నత పొజిషన్‌లోకి వెళ్తున్నా ఏమి చేయలేని నిస్సహాయులుగా మిగిలిపోతున్నారు. నాలుగో తరగతి ఉద్యోగులకు గత కొన్నేండ్లుగా ఇన్‌సర్వీస్ ట్రైనింగ్ లేకపోవడంతో వారి విద్యార్హతల ఆధారంగా పోస్టులను పొందలేకపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటుతో ఈ ఉద్యోగులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్నది. అలా కాకుండా అప్‌గ్రేడ్ అయిన వైద్యశాలలోనే తమ విధులను కొనసాగించేలా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నారు.

మొర ఆలకించరా?

ఉద్యోగులు పదే పదే కమిషనర్ కార్యాలయానికి వెళ్లినప్పటికీ ఫలితం దక్కడం లేదు. ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామనే సమాధానమే వస్తుండటంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఆ ప్రతిపాదనలకు రాష్ట్ర సర్కారు నుంచి ఎప్పటికీ గ్రీన్ సిగ్నల్ వస్తుందని ఎదురు చూస్తున్నారు. అసెంబ్లీలో ప్రత్యేక చట్టం ద్వారా వైద్యవిధాన పరిషత్‌ను ఏర్పాటు చేశారు. అటానమస్‌గా ఏర్పడిన ఈ విభాగంలో పని చేసే రెగ్యులర్ ఉద్యోగులు హెల్త్ కార్డులకు నోచుకోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇతర సౌకర్యాలు కల్పించాలని టీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ వచ్చింది. తెలంగాణ వస్తే హెల్త్ కార్డులిస్తామని హామీని ఇచ్చింది. ఇప్పటికీ హెల్త్ కార్డులు లేకపోవడంతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైన సందర్భంలో వైద్య ఖర్చులు భరించలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఈ విభాగం పరిధిలోకి వస్తాయి. వీటిలో డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది తదితరులు దాదాపు 12 వేల మంది డాక్టర్లు, నర్సులు, పారామెడికల్, నాలుగో తరగతి తదితరులు రోగులకు సేవలందిస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలి ...బైరపాక శ్రీనివాస్



వైద్య విధాన పరిషత్‌లో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయు) కార్యదర్శి బైరపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బదిలీలు, మెడికల్ కాలేజీల్లోకి సిబ్బందిని అనుసంధానించడం, ట్రెజరీ ద్వారా జీతాలివ్వడం, హెల్త్ కార్డులు జారీ చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్ రావును కోరారు.

మరో ఆరు నెలల సమయం కావాలి

- సీఏఏ నిబంధనల రూపకల్పనకు కేంద్రం
- ఈ విధంగా పొడగింపును కోరటం ఇది ఏడోసారి

న్యూఢిల్లీ : వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) కింద నిబంధనల రూపకల్పనకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మరో ఆరు నెలల గడవు పొడిగింపును కోరింది. ఈ విధంగా పొడిగింపును కోరడం ఇది ఏడోసారి కావడం గమనార్హం. 2019 ఏడాది ముగింపు నాటికి పార్లమెంటు ఉభయ సభల్లో సీఏఏ ఆమోదం పొందిన విషయం విదితమే. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఆ సమయంలో దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు, ఆందోళనలు వెల్లువెత్తిన విషయం తెలిసింది. పౌరులు, రాజకీయ నాయకులు, ముఖ్యంగా బిల్లు నుంచి తమను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమంటూ ముస్లిం ప్రజలు తీవ్ర ఆందోళనలు సైతం చేశారు. అయినప్పటికీ కేంద్రం మాత్రం ఈ విషయంలో ఏకపక్షంగా ముందుకు వెళ్లి బిల్లును ఆమోదించుకున్నదని సామాజికవేత్తలు, నిపుణులు ఆరోపించారు. అయితే, చట్టం విషయంలో మొండిగా ముందుకెళ్లిన మోడీ సర్కారు.. నిబంధనల రూపకల్పనలో ఆలస్యం చేయడం వలన పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో ఉన్నటువంటి అక్కడి మైనారిటీలు ఆ దేశంలో పౌరసత్వం పొందలేక.. ఇక్కడి పౌరసత్వం రాక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రాజ్యాంగ నిపుణులు తెలిపారు. నిబంధనలు రూపొందించకుండా చట్టల అమలు చేయలేమన్నారు. చట్టం ఆమోదం పొంది మూడేండ్లయిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుకు చేశారు. ప్రభుత్వ వైఫల్యం వలన పాకిస్థాన్‌లో పౌరసత్వం పొందలేని 800 మంది తమ సొంత దేశానికి పంపబడ్డారని వివరించారు.

ఫలించిన గురుకుల పాఠశాల విద్యార్థినుల పోరాటం



సిరిసిల్ల - కామారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న విద్యార్థులు

- ప్రిన్సిపాల్, వాచ్‌మెన్ తొలగింపు
- ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల విద్యార్థుల హర్షం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్న ప్రిన్సిపాల్, వార్డెన్, అటెండర్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థినులు చేస్తున్న పోరాటం ఫలించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా దుమాల గ్రామంలో ఏకలవ్య గురుకుల పాఠశాల (బాలికలు) ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి, వాచ్‌మెన్ రామస్వామిని తాత్కాలికంగా విధుల నుంచి తొలగించినట్టు కరీంనగర్ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ రీజినల్ కో ఆర్డినేటర్ డీఎస్ వెంకన్న ప్రకటించారు. కాగా, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రామారావుకు ప్రిన్సిపాల్‌గా పూర్తి అదనపు బాధ్యతలు తీసుకోనున్నారు.

వివరాల్లోకి వెళితే.. గ్రామంలోని ఏకలవ్య గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, వార్డెన్, వాచ్‌మెన్ తమను వేధిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు కామారెడ్డి - సిరిసిల్ల ప్రధాన రహదారిపై బైటాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ.. ఆహారంలో పురుగులు, వానపాములు రావడంతో అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వార్డెన్, ప్రిన్సిపాల్‌ను అడిగితే తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ప్రిన్సిపాల్ అవినీతికి పాల్పడుతుందని ఆరోపించారు. వాచ్‌మెన్ రామస్వామి మద్యం సేవించి తమపట్ల అసభ్యకరంగా, దురుసుగా ప్రవరిస్తున్నాడని అన్నారు. వార్డెన్ రమ్య ఇబ్బందులకు గురిచేస్తుందని చెప్పారు. దీనిపై పూర్తి విచారణ చేసి ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి, వార్డెన్ రమ్య, వాచ్‌మెన్ రామస్వామిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వీరి ఆందోళనకు వారికి వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ఎస్ఐ శేఖర్ విద్యార్థులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

రాజ్యాంగంపై సంపూర్ణ
అవగాహన అవసరం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాజ్యాంగం పట్ల దేశంలోని ప్రతి ఒక్కరికీ సంపూర్ణ అవగాహన అవసరమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో జరిగిన ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడారిటీ ఆర్గనైజేషన్ రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు దేశాన్ని అభ్యుదయ మార్గం వైపు నడిపిస్తాయనీ, వాటిపై అవగాహన పెంచుకోవాలని కోరారు. సామాజిక స్పృహ పెంపొంది అది వ్యక్తిగత జీవితానికి, సమాజంలో శాంతియుత వాతావరణానికి దిక్సూచిగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ, దేశ శాంతి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. కులాలు, మతాల పేరిట విద్వేషాలను పెంచి పోషిస్తున్న పార్టీలు, కుహనా జాతీయవాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆర్గనైజేషన్ ప్రతినిధులు కేవీ.ఎల్, బొమ్మగాని ప్రభాకర్, డాక్టర్ సుధాకర్, తిప్పర్తి యాదయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రగ్యా ఠాకూర్ ఎంపీగా ఉండే అర్హత లేదు..

లోక్‌సభ స్పీకర్‌కు 100మందికిపైగా మాజీ బ్యూరోక్రాట్స్ లేఖ

- మైనార్టీలు లక్ష్యంగా పదే పదే విద్వేష ప్రసంగాలు చేస్తున్నారని ఆరోపణ

న్యూఢిల్లీ : మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని బీజేపీ ఎంపీ ప్రగ్యాఠాకూర్ విద్వేష ప్రసంగాలు చేస్తున్నారని మాజీ బ్యూరోక్రాట్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రగ్యాఠాకూర్‌కు పార్లమెంట్ సభ్యురాలిగా ఉండే అర్హత లేదని, ఆమె పదే పదే విద్వేష ప్రసంగాలు చేస్తూ పోతున్నారని లోక్‌సభ స్పీకర్‌కు రాసిన లేఖలో మాజీ బ్యూరోక్రాట్స్ తెలిపారు. ఈ అంశంపై లోక్‌సభ నైతిక విలువల కమిటీ దృష్టిసారించాలని, ఆమెపై అనర్హత వేటు వేయాలని కోరారు. ఈ లేఖపై 100మందికిపైగా మాజీ బ్యూరోక్రాట్స్ సంతకం చేశారు. "ఈ దేశంలో అమలయ్యే చట్టాలు పార్లమెంట్‌లో రూపొందుతాయి. రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా ఎంపీలెవ్వరూ వ్యవహరించరాదు. కానీ భోపాల్ బీజేపీ ఎంపీ ప్రగ్యా ఠాకూర్ హిందూయేతరులను లక్ష్యంగా చేసుకొని విద్వేష వ్యాఖ్యలు చేస్తున్నారు. డిసెంబర్ 25న శివమొగ్గలో సదరు ఎంపీ విద్వేష ప్రసంగాలు చేశారు. ఒక వర్గం వారిపై దాడికి తెగబడాలని, వారికి తగిన బుద్ధి చెప్పాలని హిందువుల్ని రెచ్చగొట్టారు. ఈ తరహా ప్రసంగాలు చేయటం అతడికి పరిపాటిగా మారింది" అని లేఖలో పేర్కొన్నారు. క్రిమినల్ కేసులు నమోదవుతాయనే ఆలోచనతో ఎంపీ ప్రగ్యాఠాకూర్ తెలివిగా వ్యవహరిస్తున్నారని లేఖలో వారు ఆరోపించారు. ఇలాంటి వ్యక్తి పార్లమెంట్‌లో ఉండి..చట్టాలు తయారుచేయటం ఏంటని ప్రశ్నించారు. ఆమె చేబుతున్న మాటలు, వాడుతున్న భాష నేరపూరితం. అంతేకాదు భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటానని ప్రమాణం చేసి..ఇలా వ్యవహరించటం..రాజ్యాంగ నిబంధనల్ని ఉల్లంఘించటమేనని స్పీకర్‌కు తెలిపారు. ప్రాథమిక హక్కులు, లౌకికవాదం, సమానత్వం, శాంతిభద్రతలు..భారత రాజ్యాంగంలో అత్యంత కీలకమైనవి. భారత రాజ్యాంగంలో మౌలిక స్వభావానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రగ్యా ఠాకూర్‌పై చర్యలు చేపట్టాలని లోక్‌సభ స్పీకర్‌ను వారు కోరారు. ఈ అంశాన్ని లోక్‌సభ ఎథిక్స్ కమిటీకి పంపాలని విన్నవించారు.

త్వరలో 3 జిల్లా కలెక్టరేట్లు ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ నెలలో మరో మూడు సమీకృత జిల్లా కలెక్టరేట్లు ప్రారంభం కానున్నాయి. జనవరి 12న ఉదయం మహబూబాబాద్ జిల్లా నూతన కలెక్టరేట్‌ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రారంభించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయాన్నీ ప్రారంభిస్తారు. ఖమ్మం జిల్లా నూతన సమీకృత జిల్లా కలెక్టరు కార్యాలయాన్ని జనవరి 18న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారు.

ఉగ్రవాద జాబితాలో
2 సంస్థలు, నలుగురు వ్యక్తులు

న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపించేందుకు కార్యకలాపాలు నిర్వహిస్తున్న రెండు సంస్థలను, నలుగురు వ్యక్తులను ఉగ్రవాద జాబితాలో చేరుస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఆ సంస్థల, వ్యక్తుల పేర్లను గత నాలుగు రోజులుగా వేర్వేరు ప్రకటనల్లో ఎంహెచ్ఏ పేర్కొంది. లష్కరే తోయిబాకు అనుబంధంగా పాకిస్థాన్ నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్), పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహ్మద్ అనుబంధ సంస్థ పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్ (పిఎఎఫ్ఎఫ్)లు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పేర్కొంది. ఉగ్రవాదులుగా పేర్కొన్న వారిలో టిఆర్ఎఫ్‌కు చెందిన షేక్ సజ్జాద్ గుల్, లష్కరే తోయిబా కమాండర్ మహ్మద్ అమిన్ కుబాబ్, అదే సంస్థకు చెందిన అర్బాజ్ అహ్మద్ మిర్, కాశ్మీరీ యువతను రెచ్చగొడుతున్న అసిఫ్ మక్బూల్ దర్ ఉన్నారు. వీరిలో అర్బాజ్ అహ్మద్ మిర్ కొందరిని లక్ష్యంగా చేసుకుని హత్య చేస్తున్నట్లు ఎంహెచ్ఏ పేర్కొంది. కొన్ని నెలల క్రితం కుల్గాంలో టీచర్ రజిని బాల హత్య కేసులో కుట్రదారుగా తెలిపింది.

ఏడాదిలోనే కేరళలో లక్ష ఎంఎస్‌ఎంఈలు

- దేశంలోనే అత్యుత్తమ విధానంగా కేంద్రం గుర్తింపు
- కొత్తగా 2,56,140 ఉద్యోగాలు



న్యూఢిల్లీ : కేరళ పరిశ్రమల శాఖ ఒక్క ఏడాదిలోనే ఒక లక్ష సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ)లను స్థాపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు పొందింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శుల జాతీయ సదస్సులో కేంద్ర ప్రభుత్వం కేరళలోని పరిశ్రమల శాఖ వ్యవస్థాపక సంవత్సర పథకాన్ని దేశంలోనే అత్యుత్తమ విధానంగా పేర్కొంది. కేరళతో పాటు ఉత్తరప్రదేశ్ ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి ప్రాజెక్టును కూడా ప్రశంసించింది. మార్చి 30న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇయర్‌ను ప్రారంభించారు. లక్ష ఎంఎస్ఎంఇలను ఏడాదిలో ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, నవంబర్ నాటికే అంటే ఎనిమిది నెలల్లోనే ఆ లక్ష్యాన్ని పూర్తి చేశారు.

ఏప్రిల్‌లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు నవంబర్‌లోనే పూర్తయింది. ఈ సందర్భంగా కేరళ పరిశ్రమల శాఖ మంత్రి పి.రాజీవ్ మాట్లాడుతూ మనదేశంలో ఇదో కొత్త చరిత్రని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, కొత్తగా మహిళలను భాగస్వామ్యం చేయడం ద్వారా ఏడాది పూర్తికాకుండానే 1,01,353 సంస్థలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రాజెక్టు ద్వారా కేరళలో రూ.6,282 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, 2,20,500 మందికి ఉపాధి లభించిందని తెలిపారు. ప్రాజెక్ట్ ప్రారంభించిన 235 రోజుల తర్వాత ఈ ఘనత సాధించినట్లు కేంద్రం గుర్తించి, నివేదికలో ప్రత్యేకంగా పేర్కొంది. లక్ష్యం పూర్తయిన రోజు నాటికి ఉన్న సమాచారం ప్రకారం వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అత్యధికంగా 40,622 మంది ఉపాధి పొందారు. 16129 ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభించడం ద్వారా రూ.963.68 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆ తరువాత గార్మెంట్స్, టెక్స్‌టైల్స్ రంగంలో 22,312 ఉద్యోగాలు వచ్చాయి. ఈ రంగంలో 10,743 ఎంటర్‌ప్రైజెస్, రూ.474 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ రంగంలో 7,454 ఉద్యోగాలు, 4014 ఎంటర్‌ప్రైజెస్, రూ. 241 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సేవా రంగంలో 7,048 ఎంటర్‌ప్రైజెస్ రిజిస్టర్ అయ్యాయి. ఈ రంగంలో రూ.428 కోట్ల పెట్టుబడులు, 16156 ఉద్యోగాలు లభించాయి. వ్యాపార రంగంలో అత్యధిక ఉద్యోగాలు వచ్చాయి. 54,108 ఉద్యోగాలు కల్పించడానికి 29428 ఎంటర్‌ప్రైజెస్, రూ.1652 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మొత్తంగా ఆదివారం నాటికి కొత్తగా రూపొందించిన అంచనా ప్రకారం ఇప్పటివరకు 7261.54 కోట్ల డిపాజిట్లు ఉన్నాయి. 118509 సంస్థల ఏర్పాటు ద్వారా 2,56,140 ఉద్యోగాలు కొత్తగా వచ్చాయి. స్థానిక ప్రభుత్వ స్థాయిలో లక్ష ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభించడానికి సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించడానికి అన్ని స్థానిక సంస్థలలో 1153 మంది వృత్తిపరంగా అర్హత కలిగిన వారిని నియమించారు.

ఢిల్లీని వణికిస్తున్న చలి

- 1.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత

న్యూఢిల్లీ : ఉత్తర భారతదేశంలో చలి తీవ్రత రోజురోజుకూ ఉధృతమవుతోంది. దేశ రాజధాని ఢిల్లీ, ఈశాన్య రాష్ట్రాలు శీతల గాలులతో వణికిపోతున్నాయి. ఢిల్లీలో దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రత 1.9 డిగ్రీలకు పడిపోయినట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) ఆదివారం తెలిపింది. మరో మూడు నాలుగు రోజులు ఇదే పరిస్థితి కొనసాగనుందని పేర్కొంది. ఢిల్లీలోని ఆయా నగర్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 2.6 డిగ్రీలుగా నమోదు కాగా, లోధి రోడ్‌లో 2.8 డిగ్రీల సెల్సియస్, పాలంలో 5.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు ఐఎండి వెల్లడించింది. వెలుతురు తగ్గడంతో, విమానాలు, రైళ్ల షెడ్యూల్ ఆలస్యమైనట్లు అధికారులు తెలిపారు.

20 విమానాలు, 42 రైళ్ల రాకపోకలు ఆలస్యం

20 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని ఢిల్లీ ఇందిరాగాంధీ విమానాశ్రయ అధికారులు తెలిపారు. పొగమంచు కారణంగా 42 రైళ్లు గంట నుండి ఐదు గంటల ఆలస్యంగా నడుస్తున్నాయని ఉత్తర రైల్వే ప్రతినిధి తెలిపారు. మరోవైపు గాలినాణ్యత సైతం ప్రమాదకర స్థాయిలో ఉంది. గాలి నాణ్యత సూచీ 359గా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్న నేపథ్యంలో నిరాశ్రయుల కోసం ఢిల్లీ ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసింది. పంజాబ్‌లోని అమృత్‌సర్, పాటియాలా, అంబాలా, చండీగఢ్, రాజస్థాన్‌లోని గంగా నగర్‌లో చలితీవ్రత అధికంగా ఉంది. భారత్ -గంగా మైదా నాల మీదుగా తేలికపాటి గాలులు, అధిక తేమ కారణంగా ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కురుస్తోందని ఐఎండి పేర్కొంది. ఉత్తరాఖండ్, రాజస్థాన్, బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, అస్సాం, త్రిపురలలో చాలా దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

'మునుగోడు' పాదయాత్రలో పాల్గొన్న ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఉప ఎన్నిక సందర్భంగా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మునుగోడు ఆర్టీసీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో మునుగోడు నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన మౌన పాదయాత్రకు టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) మద్దతు ప్రకటించింది. శనివారం ప్రారంభమైన ఈ పాదయాత్రలో తొలిరోజు సమాఖ్య నాయకులతో కలిసి ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి, రాష్ట్ర కార్యదర్శి బత్తుల సుధాకర్, ఖమ్మం, నల్గొండ రీజియన్ల నాయకులు గుండు మాధవరావు, సిరిపురపు సీతారామయ్య, గుగ్గిళ్ల రోశయ్య, కేవీ రామారావు, డీ శంకర్, బీ నాగేశ్వరరావు, పడిగ సీతారాములు, కందుల నర్సింహా, పగిళ్ల కృష్ణ, నందీశ్వర్, కరుణాకర్‌రెడ్డి, శ్యామ్, గుండు రమేష్, రాములు, కేవీ రెడ్డి, పరశురాములు, నల్గొండ జిల్లా ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాషా తదితరులు పాల్గొన్నారు. రెండవ రోజు(ఆదివారం) కొత్తగూడెంలో ప్రారంభమైన పాదయాత్రలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పీ రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కే గీత, ప్రకాశ్, హైదరాబాద్, నల్గొండ రీజియన్ల నాయకులు చారి, శ్రీనివాస్, పాపయ్య, వెంకటేశ్, ఎస్ఎన్ రావు, ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు నర్సిరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. రెండోరోజు పాదయాత్ర హయత్‌నగర్ డిపో వరకు జరిగింది. సోమవారం అక్కడి నుంచి ప్రారంభమై హైదరాబాద్‌కు చేరుకుంటుంది. ఈ సందర్భంగా హయత్‌నగర్ వద్ద జరిగిన బహిరంగ సభలో ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ పాల్గొని, సంఘీభావం తెలిపారు. సమాఖ్య చైర్మెన్ కే రాజిరెడ్డి, సలహాదారులు కత్తుల యాదయ్య, సర్కంటి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

అభ్యర్థుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఛలో ప్రగతి భవన్

- ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఛలో ప్రగతి భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఏఐవైఎఫ్ కార్యాలయంలో యువజన, విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు వలీ ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర, నిర్లకంటి శ్రీకాంత్ (ఏఐవైఎఫ్)..కోట రమేష్, అనగంటి వెంకటేష్ (డీవైఎఫ్ఐ)..సలీం పాషా (వైజేఎస్)..లక్ష్మణ్, రెహ్మాన్, ఉదయ్(ఏఐఎస్ఎఫ్)...అరుణ్ కుమార్(విజేఎస్) మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) నిర్వహించిన దేహదారుఢ్య అర్హత విభాగాల్లో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు అర్హత పొందారని తెలిపారు. అయితే బోర్డు చైర్మెన్ తప్పుడు నివేదిక విడుదల చేశారని విమర్శించారు.గతంలో ఈవెంట్స్ విభాగాలలో 87 శాతం మంది అభ్యర్థులు ఉతీర్ణత సాధించారని చెప్పిన అధికారి, ఇప్పుడేమో 53.7 శాతం మంది మాత్రమే అర్హత పొందారని చెప్పడం హేయమైన చర్య అని విమర్శించారు. చైర్మెన్ ఏకపక్ష నిర్ణయాలతో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నో ఆకాంక్షలతో పోలీసు ఉద్యోగాన్ని పొందాలనే అభ్యర్థులకు ఆయన చేసిన ప్రకటన నష్టాన్ని కలిగిస్తున్నదన్నారు.రన్నింగ్ విభాగంలో అర్హత సాధించిన అభ్యర్థులకు సివిల్, కమ్యూనికేషన్, ఫైర్, జైల్, ఎక్సైజ్ విభాగాల్లో మెయిన్స్ పరీక్షకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రిలిమ్స్ పరీక్షలలో తప్పుగా వచ్చిన ప్రశ్నలకు మార్కులను కలపాలంటూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయని చైర్మెన్ పై చర్యలు తీసుకోవాలనీ, కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. ఇప్పటికే అనేక రోజులుగా అభ్యర్థులు వివిధ రూపాల్లో న్యాయం కోసం పోరాటం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం లో చలనం రాలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ స్పందించాలని డిమాండ్ చేశారు.

మహిళా సాధికారత కోసం గీతాముఖర్జీ కృషి

- ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా సాధికారత, ఉపాధి, నిరక్షరాస్యత నిర్మూలన, మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప పోరాటయోధురాలు గీతాముఖర్జి అని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ కొనియాడారు. ఆదివారం హైదరాబాద్‌లోని రాజ్‌బహదూర్‌గౌర్ హాల్‌లో గీతాముఖర్జీ శతజయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్‌జిత్ కౌర్ మాట్లాడుతూ..నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఏడుసార్లు ఎంపీగా పనిచేశారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టం చేయాలని తన మంత్రి పదవిని పరిత్యజించారని గుర్తుచేశారు. మహిళలు కుటుంబ, సాంఘిక, రాజకీయ హక్కులను కలిగినప్పుడు మహిళల మనుగడ అభివృద్ధి సాధ్యమని ఆనాడే ఆమె కొట్లాడిన విషయాన్ని గుర్తుచేశారు. బాల్య వివాహాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసి సాంఘిక, ఆర్థిక రంగాలలో మార్పు కోసం విస్తృతమైన పోరాటాలను ఆమె చేశారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పార్లమెంట్లో ఆమె చేసిన వాదనలు, పోరాటం దేశవ్యాప్తంగా మహిళలకు ఉత్తేజాన్ని నింపిందన్నారు. నేడు మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులకు వ్యతిరేకంగా, మహిళా సమస్యల పరిష్కారం కోసం ఆమె స్ఫూర్తితో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు సృజన, ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి. వర్కింగ్ ప్రెసిడెంట్. సదాలక్ష్మి. ఏఐవైఎఫ్ జాతీయ. కార్యదర్శి ఎం.అనిల్, రాష్ట్ర అధ్యక్షులు వలి, నాయకులు గోవింద్, దశరథ్, శ్రామిక మహిళా ఫోరం కన్వీనర్ కరుణ కుమారి, నాయకులు ఎమ్‌డీ ఫైమిదా, జ్యోతిశ్రీమాన్, రొయ్యల గిరిజ, ఉజ్జిని హైమావతి, కమల, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.